




# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

శుక్రవారం | 5 జనవరి 2024 | విజయవాడ

సంపుటి 17 | సంచిక 74

| పేజీలు 8+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...



- APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
- నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
- కరెంట్ అఫైర్స్
- నమూనా ప్రశ్నాపత్రాలు
- విద్యా ఉద్యోగ సమాచారం

'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.


అనుగ్రహం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం - హేమంత ఋతువు, మార్గశిర మాసం బహుళ నవమి రా.11.46, చిత్త రా.7.50 వర్జ్యం రా.తె 1.47 నుండి 3.30 వరకు
రాహుకాలం ఉ.10.30 నుంచి 12.00 వరకు, దుర్ముహూర్తం ఉ.9.01 నుంచి 9.46 వరకు తిరిగి మ.12.44 నుంచి 1.28 వరకు

# లక్షదీవుల్లో మోడీ స్నార్కెలింగ్ సాహసం



3లో

- సముద్రం లోపలికి వెళ్లి అక్కడి జీవరాశులను వీక్షించిన ప్రధాని
- తన ఎక్స్ ఖాతాలో ఫొటోలను పంచుకున్న మోడీ
- నెట్టింట వైరల్ అవుతున్న ప్రధాని ఫొటోలు
- ఈ దీవులు మనల్ని మంత్రముగ్ధులను చేస్తున్నాయంటూ ప్రశంసలు
- ఇది ఎంతో అద్భుతమైన అనుభవం అని హర్షాతిరేకాలు

లక్షద్వీప్ లో ప్రధాని నరేంద్ర మోదీ బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా అక్కడి ప్రకృతి అందాలను ఆయన ఆస్వాదించారు. సముద్రం ఒడ్డున కూర్చుని కొంతసేపు సేద తీరారు. అంతేకాదు.. సముద్రంలో స్నార్కెలింగ్ (సాహసంతో కూడిన స్విమ్మింగ్) కూడా చేశారు. సముద్ర గర్భంలోని పగడపు దిబ్బలు, జీవరాశులను ప్రత్యక్షంగా వీక్షించారు.



2లో

## వైఎస్ కల కోసం
# శ్రమిస్తా

### కాంగ్రెస్ పార్టీలో చేరిన వైఎస్సార్టీపీ అధ్యక్షురాలు షర్మిల

- పార్టీ కండువా కప్పిన మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ
- నా తండ్రి కొనసాగిన పార్టీలోకి వచ్చానంటూ షర్మిల భావోద్వేగం
- రాహుల్‌ను ప్రధాని చేయాలన్న వైఎస్ కల కోసం శ్రమిస్తానని వెల్లడి

## కేసీఆర్‌ను పరామర్శించిన
# ఏపీ సీఎం జగన్



2లో

- కేసీఆర్ ఆరోగ్య పరిస్థితిపై ఆరా
- ఏపీ సీఎంకు సాదర స్వాగతం పలికిన మాజీ మంత్రి కేటీఆర్
- అనంతరం లోటస్ పాండ్‌కు బయలుదేరిన సిఎం జగన్

## పాలమూరు-రంగారెడ్డికి
# జాతీయ హోదా

- కేంద్రాన్ని కోరిన ప్రభుత్వం
- స్వయంగా వినతి పత్రం అందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- జల వనరుల శాఖ మంత్రి గజేంద్ర సింగ్ శెకావత్‌తో పలు అంశాలపై చర్చ
- పాజిటివ్‌గా స్పందించిన కేంద్రం
- హోం మంత్రి అమిత్ షాతో రేవంత్ రెడ్డి భేటీ

పాలమూరు రంగారెడ్డి ప్రాజెకు జాతీయ హోదా ఇవ్వాలని కేంద్ర జలవనరుల శాఖ మంత్రిని సిఎం రేవంత్ రెడ్డి, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి లు కోరారు. అత్యంత ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టుగా భావిస్తున్న పాలమూరు- రంగారెడ్డి ని ప్రాధాన్యత ప్రాతిపదికన గుర్తించాలని కోరారు.



3లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

# మోగిన నగారా

## తెలంగాణలో ఎమ్మెల్సీ ఉప ఎన్నికల షెడ్యూల్ విడుదల




6లో

- బిఆర్ఎస్ సభ్యుల రాజీనామాల నేపథ్యం
- ఎమ్మెల్యే కోటా కింద ఖాళీ అయిన స్థానాలు
- జనవరి 18 దాకా నామినేషన్ల స్వీకరణ
- జనవరి 29న పోలింగ్
- ఉపసంహరణకు చివరి తేదీ జనవరి 22
- పాలక పక్షంలో గట్టి పోటీ
- రేసులో హేమాహేమీలు

## జగన్ పాలనలో
# బీసీల ఊచకోత

2లో




## అడుగడుగునా బీసీలకు నమ్మకద్రోహమే

బీసీ నాయకత్వాన్ని తయారు చేసిన ఫ్యాక్టరీ, యూనివర్సిటీ టీడీపీ. ఎమ్మెల్యేలు, ఎంపీలుగా దీర్ఘకాలిక నాయకత్వాన్ని టీడీపీ తయారు చేసింది. వెనకబడిన వర్గాలను పైకి తీసుకురావడమే నా లక్ష్యం. ఉన్నత స్థాయిలో ఉండే ప్రతి వందమందిలో యాభైమంది బీసీలే ఉండేలా చేసే బాధ్యత నాది అని టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. పన్నుల రూపంలో జగన్ బలహీన వర్గాల రక్తం తాగుతున్నాడు. జీఎస్డీపీని మించి అప్పులు చేస్తున్నాడు. రూ.13 లక్షల కోట్ల అప్పులు చేశాడు. ఈ అప్పులు జగన్ తీరుస్తాడా.? ఈ అప్పులన్నీ మనమే కట్టాలి.

- పన్నుల రూపంలో రక్తం తాగుతున్న సీఎం జగన్
- బీసీ నాయకత్వాన్ని తయారు చేసే ఫ్యాక్టరీ టీడీపీ
- జగన్ పాలనలో బాగుపడింది ఆ నలుగురు రెడ్లే
- జీఎస్డీపీని మించి రాష్ట్రంలో అప్పులు
- వైసీపీ ప్రభుత్వంలో లబ్ధిపొందింది జగన్ కంపెనీలే
- జయహో బీసీ వర్క్‌షాప్‌లో చంద్రబాబు
- బీసీ ప్రచార రథాలు ప్రారంభించిన చంద్రబాబు

## అంతా ఇంతే!




ఓటమి నుంచి మీరు నేర్చుకున్న పాఠాలేంటో చెప్పండి సార్

# హామీల అమలులో నిబద్ధత



3లో

- చిత్తశుద్ధితో అమలు చేస్తున్నాం
- మాట నిలబెట్టుకుంటున్నాం
- అసెంబ్లీ సాక్షిగా ఇప్పటికే చెప్పాం
- బిఆర్ఎస్ ఏమి ఒరగ బెట్టిందని అడ్డగోలు వ్యాఖ్యలు
- ప్రజలు గమనిస్తున్నారు
- మంత్రి శ్రీధర్ బాబు
- అసలు సిసలైన 420 బిఆర్ఎస్
- మంత్రి సీతక్క



6లో

# నిలబడతారా? తడబడతారా?

- ఖర్గే క్యాలిబర్‌కి లోక్‌సభ ఎన్నికల పరీక్ష
- నేతలకు హితోపదేశం ఏమిటో?
- మైక్రో మేనేజ్‌మెంట్‌పై ఫోకస్
- ఇండియా కూటమి సంగతేంటి?
- గెలుపుకోసం ఖర్గే వ్యూహాలేంటి?



## తెలంగాణలో కానిస్టేబుల్ ఉద్యోగాల భర్తీకి హైకోర్టు గ్రీన్ సిగ్నల్

- సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును కొట్టివేసిన డివిజన్ బెంచ్
- 15,640 పోలీస్ కానిస్టేబుళ్ల నియామకాలకు మార్గం సుగమం
- నాలుగు వారాల్లో నియామక ప్రక్రియ పూర్తి చేయాలంటూ నిర్దేశం

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణ రాష్ట్రంలో పోలీస్ కానిస్టేబుళ్ల నియామకాలకు మార్గం సుగమమైంది. కానిస్టేబుళ్ల నియామకాలకు సంబంధించి గతంలో తెలంగాణ హైకోర్టు సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును డివిజన్ బెంచ్ కొట్టివేసింది. దరిమిలా తెలంగాణలో 15,640 పోలీస్ కానిస్టేబుళ్ల నియామకాలకు మార్గం సుగమమైంది. కానిస్టేబుల్ నియామకాలకు సంబంధించి నిర్వహించిన పరీక్షల్లో నాలుగుప్రశ్నలకు మార్కులు కలపాలని సింగిల్ బెంచ్ ఇచ్చిన ఆర్డర్ పై డివిజన్ బెంచ్ స్టే ఇచ్చింది.ఉస్మానియా యూనివర్సిటీ ఆధ్వర్యంలో స్వతంత్ర కమిటీని ఏర్పాటు చేయాలని హైకోర్టు సూచించింది. కొత్త కమిటీ ముందు నాలుగు ప్రశ్నలు ఉంచాలని హైకోర్టు ఆదేశించింది.నాలుగు వారాల్లో కానిస్టేబుల్ నియామకాలు పూర్తి చేయాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.కానిస్టేబుల్ రిక్రూట్ మెంట్ కు సంబంధించి నిర్వహించిన రాత పరీక్షలో 122, 130, 144 ప్రశ్నలకు తెలుగులోకి అనువదించలేదు. 57వ ప్రశ్నతప్పుగా ఉన్నందున ప్రశ్నాపత్రం నుండి తొలగించాలని తెలంగాణ హైకోర్టు 2023 అక్టోబర్ 10న ఆదేశాలు జారీ చేసింది. తెలంగాణ కానిస్టేబుల్ రిక్రూట్ మెంట్ కు సంబంధించి నిర్వహించిన పరీక్షలకు సంబంధించిన ప్రశ్నపత్రంలో 23 అభ్యంతరాలు తెలిపారు.ఈ విషయమై 2022 ఆగస్టు 30న హైకోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. తెలంగాణలో పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాల నియామకాలకు సంబంధించి తెలంగాణ పోలీస్ నియామక మండలి పరీక్షలు నిర్వహించింది. రాష్ట్రంలోని 16,604 కానిస్టేబుళ్ల పోస్టులను భర్తీ చేసేందుకు పోలీస్ రిక్రూట్ మెంట్ బోర్డు పరీక్షలను నిర్వహించింది. 2022 లో 16,604 పోలీస్ కానిస్టేబుల్స్, 587 సబ్ ఇన్స్పెక్టర్ల పోస్టుల భర్తీకి సంబంధించి పోలీస్ రిక్రూట్ మెంట్ బోర్డు నోటిఫికేషన్ విడుదల చేసింది.

# జగన్ పాలనలో బీసీల ఊచకోత



- అడుగడుగునా బీసీలకు నమ్మకద్రోహమే
- పన్నుల రూపంలో రక్తం తాగుతున్న సీఎం జగన్
- బీసీ నాయకత్వాన్ని తయారు చేసే ఫ్యాక్టరీ టీడీపీ
- జగన్ పాలనలో బాగుపడింది ఆ నలుగురు రెడ్లే
- జీఎస్డీపీని మించి రాష్ట్రంలో అప్పులు
- వైసీపీ ప్రభుత్వంలో లబ్ధిపొందింది జగన్ కంపెనీలే
- జయహో బీసీ వర్క్ షాప్‌లో చంద్రబాబు
- జయహో బీసీ ప్రచార రథాలు ప్రారంభించిన చంద్రబాబు

అమరావతి, సూర్య ప్రత్యేక ప్రతినిధి : బీసీ నాయకత్వాన్ని తయారు చేసిన ఫ్యాక్టరీ, యూనివర్సిటీ టీడీపీ. ఎమ్మెల్యేలు, ఎంపీలుగా దీర్ఘకాలిక నాయకత్వాన్ని టీడీపీ తయారు చేసింది. వెనకబడిన వర్గాలను పైకి తీసుకురావడమే నా లక్ష్యం. ఉన్నత స్థాయిలో ఉండే ప్రతి వందమందిలో యాభైమంది బీసీలే ఉండేలా చేసే బాధ్యత నాది అని టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన జయహో బీసీ కార్యక్రమంలో చంద్రబాబు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ...పన్నుల రూపంలో జగన్ బలహీన వర్గాల రక్తం తాగుతున్నాడు. జీఎస్డీపీని మించి అప్పులు చేస్తున్నాడు. రూ.13 లక్షల కోట్ల అప్పులు చేశాడు. ఈ అప్పులు జగన్ తీరుస్తాడా.? ఈ అప్పులన్నీ మనమే కట్టాలి. జనాభాలో 50 శాతం బలహీన వర్గాలే ఉన్నాయి కాబట్టి రూ.6.5 లక్షల కోట్లు బీసీలే కట్టాలి. బీసీలకు న్యాయం చేయకపోవడమే కాకుండా చేసిన అప్పులో 50 శాతం బీసీల నెత్తిన పెట్టాడు. నాకు గుర్తింపు వచ్చింది వెనకబడిన వర్గాలతోనే. నన్ను నమ్మి, కష్టాల్లో అండగా నిలిచి స్ఫూర్తినిచ్చిన బీసీలను జీవితంలో మర్చిపోలేను. జగన్ పాలనలో రెడ్లు కూడా బాగుపడలేదు. నలుగురు రెడ్లే బాగుపడ్డారు. పెద్దిరెడ్డి, విజయసాయిరెడ్డి, సజ్జల రెడ్డి, వైవీ సుబ్బారెడ్డి మాత్రమే బాగుపడ్డారు. వీరు బాగుపడితే రాష్ట్రంలోని రెడ్లంతా బాగుపడినట్లేనా. రైతులుగా ఉన్న రెడ్లు తీవ్రంగా నష్టపోయారు. రెడ్డి సామాజికవర్గంలోనూ వ్యాపారులు, కాంట్రాక్టులు నష్టపోయారు.

వైసీపీ ప్రభుత్వంలో లబ్ధిపొందింది జగన్ కంపెనీలే : అబద్ధాలు చెప్పడంలో జగన్ దిట్ట. తాను చెప్పింది ఎదుటివాళ్లు నమ్మాలనే ఉద్దేశంతోనే జగన్ కళ్లు ఆర్పుతూ అబద్ధాలు చెప్తుంటాడు. వైసీపీ ప్రభుత్వంలో లబ్ధిపొందింది జగన్ కంపెనీలు మాత్రమే. సాక్షి పత్రిక, టీవీ మాత్రమే బాగుపడ్డాయి తప్ప..ఎవరూ బాగుపడలేదు. ఈ ప్రభుత్వంలో బీసీలు బాగు పడిన దాఖలాలు లేవు. పేదలను ఆర్థికంగా చిదిమేశాడు. ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. బుద్ధి, జ్ఞానం లేకుండా విద్యుత్ ఛార్జీలు పెంచాడు. చెత్తపైన చెత్తపన్ను వేసిన చెత్త సీఎం జగన్ మాత్రమే. జగన్ పనైపోయింది..మళ్లీ గెలిచే అవకాశం లేదు. రాష్ట్ర పునర్నిర్మాణం జరగాలి..తెలుగుజాతికి పూర్వ వైభవం రావాలి. నేను అవకాశం ఇస్తాను..నాయకులుగా తయారు కావాల్సిన బాధ్యత మీది. జనాభాలో 50 శాతం బీసీలు ఉన్నారు. బీసీలకు రాజకీయ ప్రాధాన్యత, ఆర్థిక వెసులు బాటు లేదని గుర్తించి న్యాయం చేసిన వ్యక్తి ఎన్టీఆర్, టీడీపీ మాత్రమే. బీసీలను ఎన్టీఆర్ వెన్నుతట్టి లేపారు. మీ కష్టాలు అర్థం చేసుకుని ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టిన మహానాయకుడు ఎన్టీఆర్. బీసీలను రాజకీయ చైతన్యం పరచడంతో పాటు ప్రాధాన్యత కూడా ఇచ్చారు. ఈ వేదికపై నా పక్కన బీసీలు కూర్చున్నట్లుగా వైసీపీలో బీసీలు కనబడతారా.?

జయహో బీసీ చారిత్రాత్మకం : జయహో బీసీ ద్వారా ఒక చారిత్రాత్మక కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. చరిత్ర తిరిగి రాయడానికే మనమంతా ఇక్కడ సమావేశమయ్యాం. 40 రోజుల్లో ప్రజల్లో ఉండి ఏయే కార్యక్రమాలు చేయాలో నిర్ణయించి చైతన్యం తీసుకురావాలి. బీసీలకు లేని నైపుణ్యం ఏంటి..లేని నాయకత్వం ఏంటి.? ఏ పనైనా చేయగలిగేది మా బీసీలే. ఒక మనిషి అందంగా ఉండాలంటే బట్టలు శుభ్రంగా ఉతికేది, హెయిర్ కటింగ్ చేసేది కూడా బీసీలే. దేవుడు ఎలా ఉన్నాడో చూడాలన్నా చేసి చూపించేది బీసీ శిల్పులే. ఉండటానికి ఇళ్లు కట్టేది కూడా బీసీలే. పెళ్లి జరగాలంటే ముందు గుర్తువచ్చేది స్వర్ణ కారుడు. మంగళసూత్రానికి ఆర్డర్ పెట్టిన తర్వాతే పెళ్లి పనులు ప్రారంభమవుతాయి. వైసీపీలో నాయకుని ఎదగనివ్వరు..చెడుపని చేయించి నాయకున్ని చెడగొట్టి బానిసత్వం చేయిస్తున్నారు.

రిజర్వేషన్ల కోతతో బీసీలకు అన్యాయం : స్థానిక సంస్థల్లో బీసీలకు 20 శాతం రిజర్వేషన్లు ఎన్టీఆర్ ప్రవేశపెడితే దాన్ని 34 శాతానికి నేను పెంచాను..లక్షల మందిని నాయకులుగా తయారు చేశాం. నాయకుడిగా ఒక అవకాశం కల్పిస్తేనే తన ప్రతిభను చూపించుకునే అవకాశం వస్తుంది. అవకాశం రాకపోతే ఏ వ్యక్తి కూడా నాయకుడిగా చెలామని అవ్వలేడు. వైసీపీ ప్రభుత్వం వచ్చాక 34 శాతం ఉన్న రిజర్వేషన్లు 24 శాతానికి తగ్గించింది..దీంతో 16,500 మంది మంది పదవులు కోల్పోయారు. వెనకబడిన వర్గాలను దేశంలో పైకి తీసుకురావడానికి ఆలోచించింది వూలే అయితే..దాన్ని ఆచరించిన వ్యక్తి ఎన్టీఆర్. నేనొచ్చాక బీసీలను ఆర్థికంగా ఏ విధంగా పైకి తీసుకురావాలో ఆలోచించాను. వడ్డెరలకు ఎన్టీఆర్ క్వారీలను కేటాయించారు. రజకుల కోసం ప్రత్యేకంగా దోబీఘాట్లు కట్టించి ఆధునీకరణకు నాంది పలికాం.

ఆదరణ పథకంతో బీసీలకు చేయూత : బీసీలకు చేయూత నిచ్చేందుకుసమైక్యాంధ్రలోనే ఆదరణ పథకం ప్రవేశపెట్టాం. ఆధునిక పనిముట్లు అందించాం..వెయ్యి కోట్లు ఖర్చు పెట్టి లక్షల మందికి 90 శాతం సబ్సిడీతో పరికరాలు అందించాం. 5 లక్షల మందికి బీసీ కార్పొరేషన్ ద్వారా రుణాలు అందించాం. కానీ నాలుగున్నరేళ్లలో బీసీలకు ఒక్క రూపాయి అయినా ఈ ప్రభుత్వం మీకు ఇచ్చిందా.? వైఎస్ రాజశేఖర్ రెడ్డికి కూడా నేను సవాల్ చేసేవాన్ని..కార్పొరేషన్ చైర్మన్ కు కుర్చీ కూడా లేకుండా చేసి ఏం చేశారని ప్రశ్నించేవాన్ని. రాష్ట్రంలోని 125 కులాలకు ఆర్థిక సాయం చేసింది టీడీపీనే. బీసీలకు వృత్తుల వారీగా ఇవ్వాలనుకుని తెచ్చిన పరికరాలను ఈ ప్రభుత్వం గోడౌన్లలో తుప్పపట్టిస్తోంది. ఆదరణ పనిముట్లు మీకు ఇవ్వడానికి ఈ ముఖ్య మంత్రికి మనసు రావడం లేదు. తుప్పు పట్టించడానికైనా సిద్ధపడ్డారు తప్ప మీకు ఇవ్వడానికి మాత్రం చేతులు రావడం లేదు. కూర్చోవడానికి కుర్చీలు కూడా లేని కార్పొరేషన్లు ఏర్పాటు చేశారు..అవి నాలుక గీసుకోవడానికి కూడా పనికి రావు. ఏం ఉద్ధరించారని ఇప్పుడు సాధికార యాత్ర చేస్తున్నారు.? టీడీపీ హయాంలో వెయ్యి ఖర్చు చేసి కోట్లు ఆదరణ ద్వారా పనిముట్లు అందించాం..ఆ పథకాన్ని పూర్తిగా రద్దు చేశారు.

ఏ మొహంతో సాధికార యాత్ర చేస్తారు.? : బీసీ సబ్ ప్లాన్ ద్వారా ఐదేళ్లలో రూ.37 వేల కోట్లు ఖర్చు చేశాం. తాను అధికారంలోకి వస్తే యేడాదికి రూ.15 వేల కోట్లు ఖర్చు చేస్తామన్నారు. రూపాయి అయినా బీసీలకు ఖర్చు చేశాడా.? యేడాదికి రూ.15 వేల కోట్లు ఇస్తానని చెప్పి, ఇవ్వకుండా సాధికార యాత్ర చేసే హక్కు ఎవరిచ్చారు.? రూ.75 వేల కోట్లు బీసీలకు జగన్ అప్పు ఉన్నాడు. అవి ఖర్చు చేసిన తర్వాత ఓట్లు అడగాలి. తాను మాట తప్పననే సీఎం బీసీలకు ఎక్కడ న్యాయం చేశాడు.? మన ప్రభుత్వం పెళ్లి కానుక రూ.35 వేలు ఇస్తే నేనొచ్చి రూ.50వేలు ఇస్తా అన్నాడు..దాన్ని వదిలేశాడు. బెస్ట్ అవెయిలబుల్ స్కూళ్లు, స్టడీ సర్కిల్స్, విదేశీ విద్య రద్దు చేశాడు. మనం కట్టిన బీసీ భవనాలు పూర్తి చేయలేనోడు మూడు రాజధానులు కడతాడా.? మూడు రాజధానుల ముచ్చట కూడా తీరిపోయింది. ఎన్ఎఫ్డీబీ ద్వారా సబ్సిడీలు రద్దు చేశాడు. చంద్రన్న బీమా రద్దు చేశాడు. మత్స్యకారుల పాలిట శాపంగా 217 జీవో తెచ్చి ఇష్టం వచ్చిన వాళ్లకు సొసైటీలు అంటూ చెరువులు అప్పగించారు. మత్స్యకారులకు చేప పిల్లల పెంపకానికి అందించే సాయాన్ని విస్మరించాడు.

అడుగడుగునా బీసీలకు నమ్మకద్రోహమే : రజకులకు వాషింగ్ మెషీన్లు, మత్స్యకారుల బోట్ల ఆధునీకరణ కూడా రద్దు చేశాడు. మహిళలకు ఇచ్చే పారిశ్రామిక రాయితీలు రద్దు చేశాడు. నేత కార్మికులకు ట్రైనింగ్, నూలు కొనుగోలుకు రాయితీలు కూడా రద్దు చేశాడు. చేనేతలకు మగ్గాలు ఇచ్చే కార్యక్రమాన్ని రద్దు చేశాడు. ఆప్కో ద్వారా చేనేత వస్త్రాలు కొనుగోలు చేసే కార్యక్రమాన్ని రద్దు చేశాడు. ఈత, తాటి చెట్ల పంపకాల ప్రోత్సాహకాన్ని నిలిపేశారు. కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం ప్రారంభిస్తే వాటిని పాడుబెడుతున్నారు. బీసీలకు అన్ని కాంట్రాక్టు పనుల్లో 50 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తానని చేయలేదు. బీసీ కార్పొరేషన్ కు నిధులిచ్చి ఆర్థిక పరిపుష్టి కృషి చేస్తామని చెప్పి నిర్వీర్యం చేశాడు. చేపల వేట సమయంలో చనిపోతే బీమా ద్వారా రూ.10లక్షలు ఇస్తానన్నాడు..ఇచ్చాడా.? సాధారణ మరణం వారికి వైఎస్ఆర్ బీమా ద్వారా రూ.5 లక్షలిస్తానన్నాడు..అది కూడా ఇవ్వలేదు. చేనేతలకు రూ.24 వేలు యేడాదికి ఇస్తానన్నాడు.

## కాంగ్రెస్‌లో చేరిన వైఎస్ షర్మిల



విజయవాడ, సూర్య ప్రత్యేక ప్రతినిధి : వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, మాజీ చీఫ్ రాహుల్ గాంధీ ఆమెకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కోసం వైఎస్సార్ తన జీవితకాలం కష్టపడ్డారని చెప్పారు. ఆయన చివరిక్షణం వరకూ పార్టీకి సేవ చేశారని గుర్తుచేశారు. ఆయన కూతురుగా ఈ రోజు తాను కాంగ్రెస్ పార్టీలో చేరడం చాలా సంతోషంగా ఉందని చెప్పారు. ఈరోజు దేశంలోనే అతిపెద్ద సెక్యూలర్ పార్టీ కాంగ్రెస్ పార్టీ అని వ్యాఖ్యానించారు. ఇటీవల మణిపూర్ లో జరిగిన అల్లర్లు, ప్రాణనష్టం తనను ఎంతగానో బాధించాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితుల్లో దేశాన్ని ఐక్యంగా ఉంచాల్సిన అవసరం ఉందని, ఆ ఘనత కేవలం కాంగ్రెస్ పార్టీకి మాత్రమే ఉందని చెప్పారు. భారత్ జోడో యాత్రతో రాహుల్ గాంధీ తనతో పాటు దేశ ప్రజలలో ఆత్మవిశ్వాసం నింపారని చెప్పారు. అందుకే తను కాంగ్రెస్ లో చేరానని, తన పార్టీ వైఎస్సార్ టీపీని విలీనం చేశానని వివరించారు. ఇటీవల జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ విజయం సాధించిన విషయాన్ని గుర్తుచేసిన షర్మిల కాంగ్రెస్ పార్టీ విజయం సాధించాలనే ఉద్దేశంతోనే వైఎస్సార్ టీపీ ఎన్నికలకు దూరంగా ఉందని చెప్పారు. రాహుల్ గాంధీని ప్రధానిని చేయడం తన తండ్రి వైఎస్సార్ కల అని, ఆ కలను నెరవేర్చడానికి కృషి చేస్తానని షర్మిల వివరించారు.

# సామాజిక న్యాయంలో జగన్ దేశానికే ఆదర్శం

- వైయస్ జగన్‌కే బలహీన వర్గాల మద్దతు
- జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య
- ఆంధ్రప్రదేశ్ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఎన్ మారేష్ అధ్యక్షతన 139 బీసీ కులాల సమావేశం



విజయవాడ, సూర్య ప్రధాన ప్రతినిధి : సామాజిక న్యాయంలో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి దేశానికే ఆదర్శమని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య అన్నారు. ముఖ్యమంత్రి విశాల దృక్పథం వల్ల రాష్ట్రంలో రాజ్యాధికార బదిలీ జరిగిందని, సంక్షేమ రంగంతో పాటు సామాజిక న్యాయం కోసం ఈ మూడేళ్లలో వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు, చేసిన పనులు దేశంలోని అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. ఆంధ్రప్రదేశ్ బీసీ సంఘం, 81 పైగా కుల సంఘాలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్దతు ప్రకటించాయి. ఆంధ్రప్రదేశ్ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఎన్ మారేష్ అధ్యక్షతన గురువారం 139 బీసీ కులాల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ బీసీ సంఘం, 81 పైగా కుల సంఘాలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్దతు తెలిపాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ బలహీనవర్గాలు పాలితులుగానే కాకుండా పాలకులుగా ఉండాలన్నదే సీఎం జగన్ లక్ష్యమన్నారు. దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలోనూ జరగనంత సామాజిక న్యాయం జగన్ వల్ల జరిగింది. బిసి, ఎస్సీ, ఎస్టీలు ముఖ్యమంత్రులున్న రాష్ట్రాలలో పేద కులాలు ఇంత పెద్ద ఎత్తున ధైర్యంగా సామాజిక న్యాయం చేసే సాహసం చేయలేదని, అధికారంలో, సంపదలో, సామాజిక గౌరవంలో, విద్యలో ఎవరి జనాభా ప్రకారం వారి వాటా వారికి ఇచ్చిన దేశంలోని మొదటి ముఖ్యమంత్రి జగన్ అన్నారు. ఆర్థికంగా, రాజకీయ సాధికారత, సామాజిక హోదా, విద్యా పరంగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలకు ప్రభుత్వం ఎంతో మేలు చేస్తోందన్నారు. కేబినెట్ మంత్రి పదవుల నుంచి కార్పొరేషన్, నామినేటెడ్ పదవులు, రాజ్యసభ సభ్యత్వాలు పదవులు ఏవైనా అన్నింటా ఒకటే సూత్రం. అదే సోషల్ జస్టిస్. తన కేబినెట్ లో దాదాపు 70 శాతం పదవులు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు ఇచ్చిన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి. శాసనసభ స్పీకర్ పదవి బీసీ వర్గానికి, శాసన మండలి ఛైర్మన్ ఎస్సీ వర్గానికి ఇచ్చిన నాయకుడు కూడా జగన్ మోహన్ రెడ్డి. ఇటీవల 18 ఎం ఎల్ సి పదవులు ఇస్తే అందులో 11 సీట్లు బీసీలకు కేటాయిస్తే దేశంలోని బీసీలంతా ఆశ్చర్య పోయారన్నారు.

పార్లమెంటు చరిత్రను తిరగరాశారు : రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు మాట్లాడుతూ పార్లమెంటులో బి.సి బిల్లు పెట్టి చట్టసభలలో బి.సిలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని పార్లమెంటు చరిత్రను తిరగరాశారు. వైసీపీ రెండు సంవత్సరాల క్రితం రాజ్యసభలో బీసీలకు చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని బి.సి బిల్లు పెట్టింది. దీనికి మద్దతుగా 14 రాజకీయ పార్టీల మద్దతు కూడగట్టిది. అధికార బీజేపీ పార్టీ వ్యతిరేకించడంతో బిల్లు పెండింగ్ లో పడిపోయింది. 75 సంవత్సరాల భారత దేశ చరిత్రలో ఏ రాజకీయ పార్టీ కూడా పార్లమెంటులో బిల్లు పెట్టలేదు. చివరకు పార్లమెంటులో బీసీ పార్టీలు గా చలామణి అవుతున్న డీఎంకే, అన్నాడీఎంకే, పిఎంకే, ఆర్ జేడీ, సమాజ్ వాది పార్టీ, బి.ఎస్.పి, అప్నా దళ్, జనతాదళ్ లాంటి పార్టీలు కూడా బి.సి బిల్లు పెట్ట లేదు. బీసీ బిల్లు పెట్టడంతో ఈ పార్టీలు సిగ్గుతో తలదించుకున్నాయి. జగన్ కు బిసిల చరిత్రలో శాశ్వత స్థానం ఉంటుంది.

రాజకీయ పార్టీలకు దిమ్మతిరిగింది : నామినేటెడ్ పోస్టులలో 50 శాతం స్థానాలు వెనుకబడిన వర్గాలకు కల్పిస్తూ అలాగే కాంట్రాక్టు పనులలో 50 శాతం కోటా ఇస్తూ అసెంబ్లీలో చట్టం చేసి దేశంలోని ఎస్సీ/ఎస్టీ/బిసి ముఖ్యమంత్రులకు సవాల్ విసిరారని ఆంధ్రప్రదేశ్ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఎన్ మారేష్ అన్నారు. 56 బీసీ కులాల కోసం ఏర్పాటుచేసిన కార్పొరేషన్లకు 56 చైర్మన్లు, 672 డైరెక్టర్ లలో పోస్టులు మొత్తం 100 శాతం బీసీల కేటాయించారు. 193 కార్పొరేషన్లకు బి.సిలకు 109 కార్పొరేషన్ చైర్మన్ పదవులు దక్కడం చూసి ప్రతిపక్ష రాజకీయ పార్టీలకు దిమ్మతిరిగింది. మొత్తం 58 శాతం చైర్మన్ పదవులు బీసీలకు దక్కడం చూసి రాజకీయ పార్టీల నేతలే ఆశ్చర్యపోతున్నారు. దీని మూలంగా ఆయా కులాల నాయకత్వం పెరిగిందన్నారు. నామినేటెడ్ పదవులలో 50 శాతం కు చట్టం చేయడమే కాదు. అమలులో 70 శాతం పదవులు ఎస్సీ/ఎస్టీ/బిసి మైనారిటీ లకు ఇచ్చి ఈ వర్గాలలో అచంచల విశ్వాసం చూరగొన్నారు. మొత్తం 193 కార్పొరేషన్లకు బి.సిలకు 109 కార్పొరేషన్ చైర్మన్ పదవులు దక్కడం చూసి ప్రతిపక్ష రాజకీయ పార్టీలకు దిమ్మతిరిగింది. మొత్తం 58 శాతం చైర్మన్ పదవులు బీసీలకు దక్కడం చూసి రాజకీయ పార్టీల నేతలే ఆశ్చర్యపోతున్నారు. గత ఏప్రిల్ 11న చేపట్టిన మంత్రివర్గ పునర్ వ్యవస్థీకరణలో 25 మందితో కూడిన మంత్రి వర్గంలో ఏకంగా 17 పదవులను (70%) ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకే అవకాశం కల్పించడం ద్వారా సరికొత్త సామాజిక మహావిప్లవాన్ని సీఎం జగన్ ఆవిష్కరించారు. అందులో బీసీ, మైనార్టీలకు 11 పదవులు ఇచ్చారు. ఐదుగురికి డిప్యూటీ సీఎం పదవులు ఇస్తే నాలుగు (80%) ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకే అవకాశం కల్పించారు. దేశ చరిత్రలో రాష్ట్ర హోంమంత్రిగా ఎస్సీ మహిళను నియమించడం ఇదే ప్రథమం. రాజ్యసభలో మొత్తం 9 మంది వైఎస్ఆర్సీపీ సభ్యులు ఉంటే అందులో మెజార్టీ సభ్యులు 5గురు బీసీలే. ఇటీవల 4 ఖాళీలు ఏర్పడితే అందులో రెండు బీసీలకే. శాసనసభ స్పీకర్ గా బీసీ వర్గానికి చెందిన తమ్మినేని సీతారాం. ఎన్నికయ్యేలా చొరవ తీసుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో విజయవాడ అర్బన్ అధ్యక్షులు బెజవాడ గణేష్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వేముల బేబీ రాణి, కురుబ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జబ్బల శ్రీనివాస్, అఖిల భారత యాదవ సంఘం నాయకులు జక్కా శ్రీనివాసరావు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మహీధర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు జగదీష్, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు రాజులపాటి కళ్యాణి, విజయనగరం జిల్లా అధ్యక్షులు ఫకీర్ నాయుడు, పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షులు వెంకటాచారి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగమల్లేశ్వరరావు పాల్గొన్నారు

## కేసీఆర్‌ను పరామర్శించిన ఏపీ సీఎం జగన్



అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్రావును ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గురువారం పరామర్శించారు. ఉదయం తాడేపల్లి నుంచి హైదరాబాద్ బయలుదేరిన సీఎం జగన్ 11:30 గంటలకు బేగంపేట విమానాశ్రయానికి చేరుకున్నారు. అక్కడ ఆయనకు బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్రెడ్డి, మాజీ మంత్రి ప్రశాంత్ రెడ్డి స్వాగతం పలికారు. అనంతరం బంజారాహిల్స్ నందినగర్లోని కేసీఆర్ నివాసానికి వెళ్లారు. ఏపీ సీఎం రాక నేపథ్యంలో ఆ ప్రాంతంలో కోలాహలం నెలకొంది. కేసీఆర్ తనయుడు, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఏపీ సీఎం జగన్కు సాదర స్వాగతం పలికారు. అనంతరం ఏపీ సీఎం జగన్ కేసీఆర్ను పరామర్శించారు. కేసీఆర్ నివాసానికి వెళ్లిన ఏపీ సీఎం జగన్ ఆయన ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. సీఎం జగన్ తో పాటు వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి, ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కూడా కేసీఆర్ ను పరామర్శించారు. ఈ సందర్భంగా అక్కడ కేటీఆర్, బీఆర్ఎస్ ఎంపీ సంతోష్ కుమార్ కూడా ఉన్నారు. కేసీఆర్ పరామర్శ అనంతరం లోటస్ పాండ్కు వెళ్లారు ఏపీ సీఎం జగన్. అరగంట అక్కడ గడిపి ఆ తర్వాత బేగంపేట ఎయిర్పోర్టుకు వెళ్లారు. బేగంపేట నుంచి గన్నవరం ఎయిర్పోర్టు, అక్కడి నుంచి తాడేపల్లి నివాసానికి చేరుకున్నారు. గత నెలలో కేసీఆర్ ప్రమాదవశాత్తు జారిపడడంతో ఎడమ తుంటికి వైద్యులు శస్త్రచికిత్స చేశారు. ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయిన అనంతరం తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నారు.

## సేవా భావం శ్రేయస్సుకు మూలం

- జనహిత కార్యక్రమాలకు సర్కారు ప్రోత్సాహం
- తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళిసై



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: సేవా భావం శ్రేయస్సు మూలం అనే నానుడితో ముందుకు సాగాలని రాష్ట్ర గవర్నర్ తమిళి సై పేర్కొన్నారు. సేవా కార్యక్రమాలకు ప్రభుత్వం ఎల్లప్పుడు ప్రోత్సహిస్తుందని చెప్పారు. గురు వారం రాజ్ భవన్ లో రెహమాన్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ షేక్ అబ్దుల్ రెహమాన్ ఆధ్వర్యంలోని బృందం గవర్నర్ ను కలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ రెహమాన్ ఫౌండేషన్ చేస్తున్న కార్యక్రమాలను ప్రశంసించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ షేక్ అబ్దుల్ రెహమాన్ గవర్నర్ కు బొకే అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## పటిష్ఠమైన ఏర్పాట్లు చేయాలి

- అధికారులకు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగు నాగార్జున ఆదేశం
- అంబేద్కర్ స్మృతివనంకు అంచనాలకు మించి జనం
- 19న జరిగే ప్రారంభోత్సవానికి భారీగా తరలివచ్చే అవకాశం
- సచివాలయంలో కార్యక్రమ ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమీక్ష



అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : దేశంలోనే మరెక్కడా లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్మించిన అంబేద్కర్ స్మృతివనం, 125 అడుగుల అంబేద్కర్ విగ్రహావిష్కరణకు అన్ని ప్రాంతాల నుంచి అంబేద్కర్ అభిమానులు భారీ ఎత్తున తరలివచ్చే అవకాశం ఉందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగు నాగార్జున తెలిపారు. ఈ నెల 19న జరిగే ఈ కార్యక్రమంలో ప్రజలకు ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. విజయవాడ లోని స్వరాజ్ మైదాన్ లో ప్రభుత్వం నిర్మించిన అంబేద్కర్ స్మృతివనం, 125 అడుగుల విగ్రహాలను ఈనెల 19న ప్రారంభించనున్న నేపథ్యంలో గురువారం సచివాలయంలో ఈ కార్యక్రమ ఏర్పాట్లను సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ కార్యక్రమం కోసమే జనభాగీధారి పేరిట అన్ని ప్రాంతాల నుంచి జనసమీకరణ కోసం జరుగుతున్న ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు. దేశంలో మరెక్కడా లేనంత ఎత్తులో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడంతో పాటుగా స్మృతివనంలో అంబేద్కర్ జీవిత విశేషాలను తెలిపే విగ్రహాలు, చిత్రాలు, ప్రదర్శనలు కూడా ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. స్వరాజ్ మైదానంలో రెండు దశలుగా చేపట్టిన అంబేద్కర్ స్మృతివనం పనులను తొలి దశలో రూ.268.46 కోట్లతోనూ, మలి దశలో రూ.106.64 కోట్లతోనూ చేపట్టారన్నారు. సుమారుగా రూ.400 కోట్ల తో స్మృతివనాన్ని తీర్చిదిద్దడం జరిగిందని వివరించారు. విగ్రహ నిర్మాణం ఇదివరకే పూర్తి కాగా దీనికి సంబంధించిన లైటింగ్, పెయింటింగ్ పనులు కొనసాగుతున్నాయని, మినీ థియేటర్, మ్యూజియం, స్కై లైటింగ్, ఫౌంటెన్లు, విగ్రహం ముందు, వెనుక భాగాల్లో ఉద్యానవనాలతో సుందరీకరణ, భవనాలు, ప్రహరీ గోడల నిర్మాణం, లిఫ్టులు, వెహికల్ పార్కింగ్, ఫుడ్ కోర్ట్ తదితర ప్రధానమైన పనులన్నీ దాదాపుగా పూర్తయిపోయాయని తెలిపారు. సందర్శకులకు అంబేద్కర్ చరిత్ర పూర్తిగా అవగతం కావడంతో పాటుగా ఒక అనిర్వచనీయమైన అనుభూతిని కలిగించేలా అంబేద్కర్ స్మృతివనాన్ని తీర్చిదిద్దడం జరుగుతోందని తెలిపారు. ఈనెల 19 న జరిగే అంబేద్కర్ స్మృతివనం ప్రారంభోత్సవ కార్యక్రమానికి దళితులు, దళిత సంఘాల నేతలతో పాటుగా అంబేద్కర్ భావ జాలాన్ని అభిమానించే వారందరూ హాజరు కావాలని నాగార్జున పిలుపునిచ్చారు. ప్రస్తుతం అంబేద్కర్ స్మృతివనం ప్రారంభోత్సవానికి అంచనాలకు మించి ఎక్కువ సంఖ్యలో ప్రజలు తరలివచ్చే అవకాశం ఉందని నాగార్జున అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చే అవకాశం ఉన్నందున ఎక్కడ కూడా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పటిష్టమైన రీతిలో ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు చేయాలని అధికారులను ఈ సందర్భంగా ఆదేశించారు. పురపాలక పట్టణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ వై.శ్రీలక్ష్మి ప్రస్తుతం చేస్తున్న ఏర్పాట్లను గురించి మంత్రికి వివరించారు. ప్రస్తుత నిర్ణీత కార్యక్రమాల్లో కొన్ని మార్పులను మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు, సాంఘిక సంక్షేమశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ జి.జయలక్ష్మి, ఎన్టీఆర్ జిల్లా జేసీ సంపత్, విజయవాడ మున్సిపల్ కమిషనర్ స్వప్నిల్, సాంఘిక సంక్షేమ శాఖ అడిషనల్ డైరెక్టర్ రఘురామ్ తదితరులు పాల్గొన్నారు.

## 9న వెంకటగిరిలో చంద్రబాబు పర్యటన

నెల్లూరు, సూర్య బ్యూరో ప్రతినిధి : టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ఈనెల 9న నెల్లూరు జిల్లాలోని వెంకటగిరిలో పర్యటించనున్నారు. అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో చంద్రబాబు ప్రసంగించనున్నారు. ఈ సందర్భంగా వెంకటగిరి – ఏర్పేడు జాతీయ పక్కన హ్యాండ్లూం టెక్నాలజీ ఎదురుగా మైదానంలో మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ ఆధ్వర్యంలో బహిరంగ సభకు భారీ ఎత్తున ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఏడు నియోజకవర్గాల జిల్లా స్థాయిలో జరుగుతున్న తెలుగుదేశం పిలుస్తుంది రా కదిలి.. రా కార్యక్రమానికి లక్షకు పైగా జనాలు వస్తారని ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల వెల్లడించారు. చంద్రబాబు బహిరంగ సభను విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల పిలుపునిచ్చారు.

## టీడీపీ కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన నారా భువనేశ్వరి



శ్రీకాకుళం, సూర్య బ్యూరో ప్రతినిధి : టీడీపీ అధినేత చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి చేపట్టిన నిజం గెలవాలి యాత్ర కొనసాగుతోంది. చంద్రబాబు అరెస్టో మనస్తాపానికి గురై మృతిచెందిన వారి కుటుంబాలను ఆమె పరామర్శిస్తున్నారు. శ్రీకాకుళం జిల్లా జి.సిగడాం మండలం దవళపేటకు చెందిన తెదేపా కార్యకర్త కంచరాన అసిరి నాయుడు గుండెపోటుతో మృతిచెందడంతో ఆయన కుటుంబాన్ని భువనేశ్వరి ఓదార్చారు. మృతుడి భార్య అరుణకుమారికి రూ.3 లక్షల చెక్కును అందజేశారు. పార్టీ తరఫున కుటుంబానికి అండగా ఉంటామని ఆమె భరోసా ఇచ్చారు. భువనేశ్వరి వెంట మాజీ మంత్రి కిమిడి కళా వెంకట్రావు, మాజీ ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి, ఎమ్మెల్సీ అనురాధ, నేతలు కిమిడి నాగార్జున, రామమల్లిక్నాయుడు తదితరులు ఉన్నారు.

# లక్షదీవుల్లో మోడీ స్నార్కెలింగ్ సాహసం

**● సముద్రం లోపలికి వెళ్లి అక్కడి జీవరాశులను వీక్షించిన ప్రధాని ● తన ఎక్స్ ఖాతాలో ఫొటోలను పంచుకున్న మోడీ ● నెట్టింట వైరల్ అవుతున్న ప్రధాని ఫొటోలు ● ఈ దీవులు మనల్ని మంత్రముగ్ధులను చేస్తున్నాయంటూ ప్రశంసలు ● ఇది ఎంతో అద్భుతమైన అనుభవం అని హర్షాతిరేకాలు**



డిల్లీ: లక్షద్వీప్ లో ప్రధాని నరేంద్ర మోదీ బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా అక్కడి ప్రకృతి అందాలను ఆయన ఆస్వాదించారు. సముద్రం ఒడ్డున కూర్చుని కొంతసేపు సేద తీరారు. అంతేకాదు.. సముద్రంలో స్నార్కెలింగ్ (సాహసంతో కూడిన స్విమ్మింగ్) కూడా చేశారు. సముద్ర గర్భంలోని పగడపు దిబ్బలు, జీవరాశులను ప్రత్యక్షంగా వీక్షించారు.

ఇందుకు సంబంధించిన ఫొటోలను ప్రధాని తన ఎక్స్ ఖాతాలో పంచుకున్నారు. లక్షదీవుల సౌందర్యం, అక్కడి ప్రజల మమకారం చూసి నేనింకా సంభ్రమాశ్చర్యంలోనే ఉన్నా. ప్రకృతి అందాలు, ప్రశాంతమైన వాతావరణంతో ఈ దీవులు మనల్ని మంత్రముగ్ధులను చేస్తున్నాయి. 140కోట్ల మంది భారతీయుల సంక్షేమం కోసం నేను మరింత కష్టపడి ఎలా పనిచేయాలో ఈ వాతావరణం నాకు నేర్పింది. సాహసాలు చేయాలనుకునేవారు.. మీ లిస్టో లక్షద్వీప్ను కూడా చేర్చుకోండి అని మోదీ రాసుకొచ్చారు. లక్షద్వీప్లో తాను స్నార్కెలింగ్ కూడా ప్రయత్నించినట్లు మోదీ తెలుపుతూ ఆ చిత్రాలను కూడా షేర్ చేశారు. పగడపు దీవులు, చేపల ఫొటోలను పంచుకున్నారు. ఇది ఎంతో అద్భుతమైన అనుభవం అని పేర్కొన్నారు. స్నార్కెలింగ్ అనేది సముద్రంలో చేసే ఓ తరహా డైవింగ్ లాంటిది. స్నార్కెల్ అనే ట్యూబ్, డైవింగ్ మాస్క్ను ముఖానికి ధరించి సముద్రం లోపల ఈత కొడతారు. ఈ స్నార్కెలింగ్తో సముద్ర గర్భంలో పర్యావరణాన్ని, జీవరాశులను అన్వేషించొచ్చు.

## ఉప ముఖ్యమంత్రి భట్టిని కలిసిన చిరంజీవి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కని కాశ్మీర్ నుంచి తెప్పించిన శాలువాతో చిరంజీవి సత్కరించారు. ప్రజాభవన్లో.. ప్రముఖ సినీ నటుడు మెగాస్టార్ చిరంజీవి ఆయన సతీమణి సురేఖ దంపతులు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చిరంజీవి దంపతులకు పుష్ప గుచ్ఛం అందించి శాలు వా కప్పి భట్టి విక్రమార్క సత్కారం చేశారు.


తెలంగాణ ప్రభుత్వం
రహదారులు మరియు భవనముల శాఖ
టెండరు ప్రకటన
నిట్ నెం. 57/EE/R&B/ABD/04/2023-24/974, తేది: 04-01-2024
రిపబ్లిక్ డే వేడుకలకు సంబంధించి వాటర్ ప్రూఫ్ పాండల్ పైప్ పాండల్ స్టేజీల సీటింగ్ మరియు బారికేడింగ్ ఏర్పాట్లను అందించడం 3 పనుల మొత్తం ఖర్చు రూ.37,58,973/- బిడ్ ప్రారంభ తేదీ.04.01.2024 మధ్యాహ్నం 3:30 గంటలకు మరియు బిడ్ ముగింపు తేదీ.12.01.2024 మధ్యాహ్నం 12:00 గంటలకు, మరిన్ని వివరాలకు https://www.tender.telangana.gov.in/ ఫోన్ నెం. 94408 18113.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, (ఆర్&బి)
అసెంబ్లీ బిల్డింగ్స్ డివిజన్, హైదరాబాద్
DIPR.RO.No.2397-DP/CL/Advt/1/2023-24, Dt : 04-01-2024



గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ GHMC
డివిజన్ – 14, GHMC
నిట్ నెం.45/E.E.14/GHMC/2023-24, తేది: 04-01-2024
**పని పేరు:** గోషామహల్, KZ, GHMC డివిజన్ 14 క్రింద IRT పనులు. **అంచనా వ్యయం రూ. లక్షలలో : 47.50 లక్షలు. బిడ్స్ స్వీకరణకు ప్రారంభ తేది మరియు సమయం :** 05-01-2024 ఉ॥ 11.00 గం॥లకు. **బిడ్స్ స్వీకరణకు చివరి తేది మరియు సమయం:** 09-01-2024 ఉ॥ 1.00 గం॥లకు. **అధికారి పేరు మరియు చిరునామా:** ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ - 14, GHMC, 5వ అంతస్తు, అబిడ్స్ పార్కింగ్ కాంప్లెక్స్, అబిడ్స్, హైదరాబాద్ సెల్: 9989930428. తదుపరి వివరములను ఇ-ప్రొక్యూర్మెంట్ వెబ్సైట్ www.tender.telangana.gov.in వద్ద చూడవచ్చును
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డివిజన్ 14, GHMC
DIPR.RO.No.9175-PP/CL/Advt/1/2023-24 , Dt : 04-01-2024


# పాలమూరు- రంగారెడ్డికి జాతీయ హోదా

**● కేంద్రాన్ని కోరిన ప్రభుత్వం ● స్వయంగా వినతి పత్రం అందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ● జల వనరుల శాఖ మంత్రి గజేంద్ర సింగ్ శెకావత్తో పలు అంశాలపై చర్చ ● పాజిటివ్ గా స్పందించిన కేంద్రం ● హెూం మంత్రి అమిత్ షాతో రేవంత్ రెడ్డి భేటీ**

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: పాలమూరు రంగారెడ్డి ప్రాజెకు జాతీయ హోదా ఇవ్వాలని కేంద్ర జలవనరుల శాఖ మంత్రిని సిఎం రేవంత్ రెడ్డి, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి లు కోరారు. రెండు రోజుల ఢిల్లీ పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి బృందం బిజీ బిజీగా గడుపుతోంది. ఈ సందర్భంగా అత్యంత ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టుగా భావిస్తున్న పాలమూరు- రంగారెడ్డి ని ప్రాధాన్యత ప్రాతిపదికన గుర్తించాలని కోరారు. ఈ ప్రాజెక్టు వల్ల ఒనగూరే లాభాలను కూడా వివరించారు .ఈ **ప్రాజెక్టు వల్ల :** వెనుకబడిన జిల్లాలు సస్యశ్యామలం అవుతాయని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి ఇప్పటికే జాతీయ హోదా కల్పించే డిమాండ్ పెండింగ్ లో ఉన్నదని, తక్షణమే దీనికి సంబంధించి ఆమోదం తెలపాలని కోరారు. తెలంగాణ రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలకు కేంద్ర ప్రభుత్వం అండగా నిలవాలని కోరారు. ఇందులో అత్యంత కీలకమైనది ఇరిగేషన్ రంగం అని గుర్తు చేశారు. తమ ప్రభుత్వం కూడా పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు ప్రాధాన్యతను ఇవ్వాలని సంకల్పించింది అని స్పష్టం చేశారు. గురువారం డిల్లిలో కేంద్ర జల వనరుల శాఖ మంత్రి గజేంద్ర షేకవత్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి లు నీటి పారుదల శాఖ ఉన్నతాధికారులు కలుసుకున్న సందర్భంలో వివిధ అంశాలపై కూడా విపులంగా చర్చించడం జరిగింది. పాలమూరు రంగారెడ్డి సాగునీటి ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వాలని కోరుతూ వినతిపత్రాన్ని ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమర్పించారు. ఈ విషయమై కేంద్ర జలవనరరుల శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ సానుకూలంగా స్పందించారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున ముఖ్య మంత్రి తదితరులు ప్రతిపాదించిన అంశాలను పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. **అమిత్ షా తో భేటీ :** ఇదిలా ఉండగా కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా తో గురువారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలో భేటీ అయ్యారు. నూతన



సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని కోరారు. అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ సహకారం ఎప్పటిలాగే ఉంటుందని ఈ సందర్భంగా అమిత్ షా హామీ ఇచ్చారు.


**Expression of Interest ("EoI"): For Sale of Energy on Long Term basis (10 Years)**

Vish Wind Infrastrukture LLP **("VWILLP")**, an IPP with a 7.2 MW project at Kurnool district, Andhra Pradesh, invites EoI for the sale of renewable energy to traders having an interstate trading licence issued by the Central Electricity Regulatory Commission **("CERC")** for interstate trading of energy for a 10-year period.

The key details of the EoI are as follows:

| Period | Duration | Quantum |
|---|---|---|
| 01.04.2024 - 31.03.2034 | 0000-2400 Hrs | 7.2MW |

| | |
|---|---|
| 01. EOI Submission Address | **Mr. Mahendra Jangid,** Shri Krishna Complex 904, opposite Fun Republic, New Link Road, Andheri (west) 400053, Mumbai. Mobile No. 9987557112 |
| 02. EOI Submission E-Mail ID | Vishwindinfrastrukturellp76@gmail.com |
| 03. Last Date for Bid Submission | 12.01.2024 |
| 04. Date of opening of Price Bid | 22.01.2024 |

1. The delivery point shall be 132/33 kV Ankireddypalli sub-station.
2. The minimum quantum offered by any bidder shall be 7.2 MW; otherwise, their offer shall be rejected.
3. The bidder shall quote a fixed price offer (in Rs./kWh) at which it is prepared to purchase the energy at the delivery point (Ex-Bus Power Plant) and should be limited to 3 (three) decimal points. All taxes, duties, cess, etc. imposed by the central government, state government, or local bodies as applicable on the date of the opening of the tender inquiry would be on account of the trader. The price or rate quoted should be on a fixed basis only, and there shall be no change during the contractual period of ten years, starting from 01st April 2024.
4. A successful bidder shall be applying for the short- or medium-open access booking as per the latest open access regulations and guidelines in vogue. The successful bidder(s) shall be responsible for off-taking the entire energy produced from the wind farm from the delivery point. VWILLP shall in no way be liable for any other charges beyond the delivery point.
5. The DSM implication would be on the successful bidder.
6. Bidder(s) shall off take the entire generation produced from the wind farm.
7. The transmission charges (POC Injection & Withdrawal charges), transmission losses (POC Injection & Withdrawal losses), State STU Charges & Losses, RLDC/SLDC charges, application/concurrence charges or any other charges covered under Open Access Regulations notified by Central/State Electricity Regulatory Commission (CERC/RERC) and the procedure for Open Access stipulated by the Central/State Transmission Utility (CTU/STU) (as amended up to date) for off-take of energy from the delivery point if applicable shall be borne by the Purchaser/bidder.
8. The bidder must submit an Earnest Money Deposit (EMD) of Rs 1 lac with the bid in the form of demand draft (DD) in favour of Vish Wind Infrastrukture LLP and payable at Mumbai; once the bid is opened, the EMD of the unsuccessful bidder will be returned.
9. VWILLP reserves the right to increase or decrease the quantum mentioned in the above table as per its requirements before placing the LOA or LOU with the successful bidders.
10. VWILLP retains the right to reject any or all bid or to accept any bid in whole or in part, as VWILLP deems necessary, without assigning any reason.




# హామీల అమలులో నిబద్ధత

**● చిత్తశుద్ధితో అమలు చేస్తున్నాం ● మాట నిలబెట్టుకుంటున్నాం ● అసెంబ్లీ సాక్షిగా ఇప్పటికే చెప్పాం ● బిఆర్ఎస్ ఏమి ఒరగ బెట్టిందని అడ్డగోలు వ్యాఖ్యలు ● ప్రజలు గమనిస్తున్నారు ● మంత్రి శ్రీధర్ బాబు ● అసలు సిసలైన 420 బిఆర్ఎస్-మంత్రి సీతక్క**

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్ : భారత రాష్ట్ర సమితి నాయకులు వ్యవహరిస్తున్న తీరు విడ్డూరంగా ఉన్నదని రాష్ట్ర పరిశ్రమల, ఐటీ శాఖల మంత్రి శ్రీధర్ బాబు విమర్శించారు.ఆయన గురువారం గాంధీభవన్ లో మంత్రి సీతక్కతో కలిసి మీడియా ప్రతినిధుల సమావేశం లో మాట్లాడుతూ అసంబద్ధ విధానాలకు పాల్పడిన చరిత్ర కేసీఆర్ ప్రభుత్వానిదే అని ఆరోపించారు.మూడో తేదీ న ఎన్నికల ఫలితాలు వెలువడ్డాయని ,మార్పు కావాలని ప్రజలు తీర్పు ఇచ్చారన్నారు.ఏడో తేదీన ప్రభుత్వం ఏర్పడింది,సీఎం డెప్యూటీ సీఎం, మంత్రులు ఎమ్మెల్యేలు ప్రమాణ స్వీకారం చేశామన్నారు.మీరు 2018 లో ప్రభుత్వం ఏర్పడిన ముప్పై ఆరు రోజుల తర్వాత రాష్ట్ర శాసనసభ సమావేశాలు పెట్టారు.ప్రజలు తీర్పు ఇచ్చిన తర్వాత ,నెల గడిచిన తర్వాత .. వారి ప్రభుత్వం నడపడని అది కేవలం ముఖ్యమంత్రి మాత్రమే పదవిలో ఉన్న విషయం గుర్తుంచుకోవాలి.సుమారు రెండు నెలల తర్వాత మంత్రి వర్గం ఏర్పాటు చేశారు . ఇది బాధ్యత రాహిత్యం కాదా . ప్రజలు ఇచ్చిన తీర్పును అపహస్యం చేశారు కాబట్టే మొన్నటి ఎన్నికల్లో మిమ్మల్ని ఇంటికి పంపారు.ప్రభుత్వం ఏర్పాటు చేసిన 48 గంటల్లో ఇచ్చిన హామీలు అమలు మొదలు పెట్టాము.హామీల్లో రెండు ప్రధాన మైన .. మహిళ సోదరీమణుల కోసం ఫ్రీ బస్ సర్వీస్ సేవలు ప్రారంభించాము.. ఇప్పటి వరకు 6 కోట్ల మంది మహిళలు సేవలు వినియోగించుకున్నారు. రాష్ట్రంలో ను ప్రతి మహిళ స్వేచ్ఛగా తన సొంత బస్ లాగా భావిస్తూ సేవలు వినియోగించు కుంటున్నారు. పదేళ్ల నుంచి ప్రజారోగ్యం గాలికి వదిలేసిన పార్టీ, ప్రభుత్వం బి ఆర్ ఎస్ కాదా,కాంగ్రెస్ వచ్చిన వెంటనే రాజీవ్ ఆరోగ్యశ్రీ పది లక్షలకు పెంచి అమలు చేస్తున్నాము .ఇది ప్రతి పేద కుటుంబానికి ధైర్యాన్ని ఇచ్చింది.ప్రజలు ఓటమి రుచి చూపించినా ఇంకా అదే అహంకార రీతిలో ఆ పార్టీ నేతలు మాట్లాడుతున్నారు. విడుదల చేసిన ఒక బుక్ లేట్ వ్యవహారాన్ని కాంగ్రెస్ ఖండిస్తోంది.3500 రోజులు పాలించిన వాళ్ళే. కాంగ్రెస్ వచ్చి 35 రోజులు కూడా కాలేదు. అప్పుడే అక్కసు వెళ్లగాక్కడ ఏంటీ . ఓర్వలేక నియంతృత్వ దోరణి. మానిఫెస్టో పట్ల కుట్ర పూరితంగా, కక్ష పూరితంగా వ్యవరిస్తున్నారు.ఎందుకు ఇంత గగ్గోలు. ఎందుకింత తొందరపాటు .ప్రజలకి ఇచ్చిన వాగ్దానాలను ఒకటి తర్వాత ఒకటి పూర్తి చేస్తూ వస్తున్నాము.మీ దగ్గర మంచి సూచనలు ఉంటే మాకు ఇవ్వండి మేము స్వీకరించడానికి సిద్దంగా ఉన్నాము.మా ముఖ్యమంత్రి అసెంబ్లీ సాక్షిగా చెప్పారు.




# సీఎం రేవంత్‌కు కిషన్ రెడ్డి సవాల్



తెలంగాణ బ్యూరోప్రతినిధి: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. సీఎం హోదాలో రేవంత్ రెడ్డి కాళేశ్వరంపై సీబీఐ విచారణ ఎందుకు కోరటం లేదని ప్రశ్నించారు. నిర్మాణాత్మకమైన సూచనలు చేస్తే.. కాంగ్రెస్ నేతలు అహంకారంతో తనపై వ్యక్తిగత దూషణలకు దిగుతున్నారన్నారు. రేవంత్ రెడ్డి ఏ విధంగా ఆదాయం సంపాదించారో ప్రతీ తెలంగాణ బిడ్డకు తెలుసన్నారు. ముఖ్యమంత్రి ప్రస్థానం ఎలా మెదలైందో.. తన ప్రస్థానం ఎలా మెదలైందో తెలంగాణ ప్రజలకు తెలుసన్నారు. సీఎం ఆదాయం ఎంతో.. తన ఆదాయం ఎంతో విచారణకు సిద్ధమని సవాల్ విసిరారు. కాళేశ్వరంలో బీజేపీకి వాటా ఉందని.. కాంగ్రెస్‌కు దమ్ముంటే నిరూపించాల న్నారు. లంకె బిందెలు కోసమే రేవంత్ రెడ్డి ముఖ్య మంత్రి అయ్యారా? అని ప్రశ్నించారు. కాళేశ్వం అవినీతి విషయంలో కేసీఆర్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం రక్షిస్తోందని ఆరోపించారు. కేసీఆర్‌కు తాను కాదు.. కాంగ్రెస్ పార్టీనే బినామీ అని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ బిచాణా ఎత్తివేస్తదని.. బీఆర్ఎస్‌కు ఓటు వేస్తే చెత్తబుట్టలో వేసినట్లే అని అన్నారు. కాళేశ్వరంపై పూర్తి వివరాలు ఎంపీ హోదాలో సీబీఐకు ఇస్తానన్న రేవంత్.. సీఎంగా ఇప్పుడెందుకు మౌనంగా ఉన్నారని నిలదీశారు. తెలంగాణకు సీబీఐ రాకుండా కేసీఆర్ చట్టం చేశారని... లేకుంటే కేంద్రమే సీబీఐ విచారణ జరిపేదని చెప్పుకొచ్చారు. 15 రోజుల్లోనే ఫార్మా సిటీపై యూ టర్న్ ఎందుకు తీసుకున్నారో సీఎం రేవంత్ రెడ్డి చెప్పాలని డిమాండ్ చేశారు. ఫార్మా కంపెనీల లాబీయంకు ముఖ్యమంత్రి లొంగిపోయారన్నారు. రాహుల్ గాంధీ ఉన్నంత వరకు ప్రధానమంత్రిగా మోదీనే ఉంటారన్నారు.

**అభయహస్తం పేరుతో మోసం... :** అభయ హస్తం పేరుతో తెలంగాణ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోందని విమర్శలు గుప్పించారు. దరఖాస్తు అవసరం లేకుండా ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు. పార్లమెంట్ ఎన్నికల వరకు కాలయాపన కోసమే ఆరు గ్యారంటీల కోసం దరఖాస్తులు అని అన్నారు. పార్లమెంట్ ఎన్నివల వరకు కాంగ్రెస్ నేతల ఇంటి చుట్టూ ప్రజలను తిప్పుకోవాలని భావిస్తోందన్నారు. రేషన్ కార్డు ఇవ్వకుండా .. రేషన్ కార్డుల వివరాలు ఎలా అడుగుతారని ప్రశ్నించారు. కాంగ్రెస్ అభయ హస్తంతో ప్రజలకు ఎలాంటి లబ్ధి చేకూరదన్నారు.

**అన్ని దేవాలయాల్లో ఎల్ఈడీ స్క్రీన్స్.. :** ప్రధాని మోదీ మెడిసిన్ ప్రపంచానికి సంజీవని అని అన్నారు. 22న అయోధ్య రాముడి ప్రాణ ప్రతిష్ఠ క్యార్యక్రమం కోసం ప్రతి దేవాలయంలో ఎల్ఈడీ స్క్రీన్ ఏర్పాటు చేస్తామన్నారు. సంక్రాంతి నుంచి 22వ వరకు ప్రత్యేక కార్యక్రమాలు ఉంటాయన్నారు.


Muthoot Finance
వేలం ప్రకటన ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్
GSTN - 37AABCT0343B1ZX
Registered Office: 2nd Floor, Muthoot Chambers, Banerji Road, Kochi-682 018, Kerala, India. CIN:L65910KL1997PLC011300, Ph:+91 484 2396478.2394712, Fax:+91 484 2396506.mails@muthootgroup.com, www.muthootfinance.com

కంపెనీ యొక్క క్రింద తెలుపబడిన బ్రాంచిలనుండి మీరు పొందిన గోల్డ్ లోను యొక్క గడువు మించినప్పటికీ మీరు ఎటువంటి బకాయి చెల్లింపులు జరుపలేదు. అలానే పలుమార్లు నోటీసులు పంపించినప్పటికీ మీరు స్పందించలేదు మరియు చెల్లింపులు జరుపలేదు. అందు కారణంగా మీ యొక్క బంగారు ఆభరణాలను ఆయా బ్రాంచీలలో **16.01.2024,10 AM** అను తేదీన వేలం వేయుటకు కంపెనీ వారు అను తేదీన వేలం వేయుటకు కంపెనీ వారు నిర్ణయించినారు. ఏదైనా కారణంచేత తెలుపబడిన తేదీలో వేలం జరగని పక్షాన, వేలందారుడు మీకు ఎటువంటి తదుపరి నోటీసు జారీచేయకుండా వేలమును వాయిదా వేసి తిరిగి వేలమును క్రింద తెలిపిన 2 వ వేలం తేదీలో లేదా తదుపరి ఏదైనా తేదీలలో క్రింద తెలిపిన చిరునామా వద్ద వేలం నిర్వహించడానికి అర్హత కలిగి ఉంటారు. వేలం తేదీలలో ఏమైనా మార్పులు ఉంటే జరపబడు స్థలంలో ఆ విషయం ప్రచురించబడును.

**2వ వేలం తేదీ : 19.01.2024, 10:00AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, ప్రాంతీయ కార్యాలయం, డి. నెం: 7-30, పద్మావతిపురం, టెలిఫోన్ ఎక్స్ఛేంజ్ ఆఫీస్ పక్కన, తిరుచానూర్ రోడ్, తిరుపతి-517501, చిత్తూరు (జిల్లా)-ఆంధ్ర ప్రదేశ్, ఫోన్: 0877-2240014 (చిత్తూరు జిల్లా) (1646)**

B .కొత్తకోట (AP)(2144)- MHL- 2536, 2670, 2694, 2736, 2768, 2932, MLM- 367, MSL- 36063, 36106, 36245, 36530, 37215, B.కొత్తకోట - రంగసముద్రం రోడ్ (5075)- MAL- 2316, MLM-255, MSL- 4702, బంగారుపాలెం - (AP)(3301)- MSL- 22008, 22411, చంద్రగిరి - (AP)(3557)- MHL- 959, చిత్తూరు -గ్రీమ్స్ పేట(1840)- MSL- 40530,చిత్తూరు(0543)- MSL- 71550, 71708, చిత్తూరు-చర్చి స్ట్రీట్(4034)- MHL- 1222, కలికిరి - (AP)(3755)- MSL- 25386, 25940, కుప్పం(AP)(1578)- MAL- 18157, MLM- 218, మదనపల్లె - RTC బస్ స్టాండ్(5246)- MSL- 405, నందలూరు - (AP)(5262)- MHL- 121, పలమనేరు(1116)- MSL- 50698, 52731, శ్రీ ఖలస్తి(AP)(1848)- MHL- 630, 631, 652, 653, MLM- 127, శ్రీకాళహస్తి - పనగల్(3420)- MSL- 8731, తిరుపతి -ఎయిర్ బైపాస్ రోడ్డు(2070)- MSL- 15726, తిరుపతి1(0717)- MHL- 1258, MLM- 138, తిరుపతి - బైరాగిపట్టెడ(4387)- MHL- 2377, MSL- 17222, తిరుపతి - కొర్లగుంట(3192)- MHL- 855, 1585, MSL-16827, 16981, తిరుపతి - కర్కంబాడి రోడ్(4695)- MSL- 5713, V. కోట-( AP)(1995)- MHL- 2305, వరదయ్యపాలెం - (AP)(4843)- MSL- 2508,

**2వ వేలం తేదీ : 20.01.2024, 10:00AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, నెం. 4/487, నాగరాజు పేట, కోటిరెడ్డి వీధి, పాత బస్ స్టాండ్, కడప - కోటిరెడ్డి వీధి, కడప, -516001 (కడప జిల్లా) (3568)**

గాలివీడు - (AP)(4846)- MAL- 3264, MSL- 4905, 5155, 5286, 5404, కడప - కోటిరెడ్డి వీధి(3568)- MHL- 1126, MLM- 167, కడప-కృష్ణా సర్కిల్(2507)- MHL- 1906, మైదుకూరు-(AP)(2322)- MSL- 15385, ఓటులవారిపల్లె - (AP)(5069)- MSL- 2320, పోరుమామిళ్ల - (AP)(3188)- MSL- 11814, రైల్వే కోడూరు (AP)(1832)- MSL- 20312, 20459, రాజంపేట (AP)(1663)- MHL- 1815, MSL- 14601, రాయచోటి 2(4222)- MML- 6935, MSL- 19071, T. సుండుపల్లి - (AP)(3532)- MSL- 22410, వేంపల్లి - (AP)(5007)- MSL- 2842, 2863, 2925,

గమనిక:- వేలం వేసే తేదీ (16.01.2024) కి ముందు కస్టమర్ గోల్డ్ ఆభరణాలను విడుదల చేయవచ్చు.
గమనిక:- గుర్తింపు కార్డ్/పాన్ (PAN) కార్డ్ నం./జీఎస్టీ సర్టిఫికెట్ ను సమర్పించ వలసిందిగా బిడ్డర్స్ కు అభ్యర్థన చేయబడింది.
(రిజిస్టర్డ్ డీలర్స్ అయిన సందర్భం లో) విజయవంతులైన బిడ్డర్స్ పూర్తి వేలం మొత్తాన్ని RTGS ద్వారా బదిలీ చేయాలి

Place : తిరుపతి
Date : 05.01.2024

For Muthoot Finance,
M/s. SSR & Co., Law Associates, 1-19-72/1/2,
Rukminipuri Colony, Behind Spencers, ECIL Post, Hyderabad - 62

సూర్య
విజయవాడ
శుక్రవారం
5 జనవరి 2024



# సంపాదకీయం

editpage@suryaa.com

యుద్ధాలు ఏ స్థాయిలో జరిగిన అది మిగిల్చే విషాదాలు మాత్రం దీర్ఘకాలం పాటు మానవాళి వెంటాడుతూ పీడిస్తూనే ఉంటాయని నేడు జరుగుతున్న ఇజ్రాయిల్-పాలస్తీనా, ఉక్రెయిన్-రష్యా యుద్ధాలు రుజువు చేస్తున్నాయి. గెలుపోటములు ఎలా ఉన్నా యుద్ధం ఇరు పక్షాలకు ఆర్థిక నష్టాలను కాకుండా జవాన్లు/సామాన్య జనాలు, పిల్లల మరణాలు, దీర్ఘకాల జబ్బులు, తీవ్ర గాయాలను తలుచుకొని భావోద్వేగ దెబ్బలతో దుఃఖించాల్సిందే. యుద్ధంలో ప్రాణాలు కోల్పోయిన వీరుల కుటుంబాలు అనాధాశ్రమాలుగా మారిపోతున్నాయి. అమరవీరుల కుటుంబాలు పెద్ద దిక్కును కోల్పోయి ఒడువని దుఃఖంతో కన్నీటి సాగరంలో జీవచ్ఛవాల్లా బతుకులు ఈడుస్తుంటారు. కరోనా లాంటి మహావిపత్తుల సమయంలో యుద్ధ అనాధల బతుకులు పుండుపై కారం చల్లినట్లు అవడం చూసాం. యుద్ధాలు, జాతి వివక్ష పోరాటాలు, అంతర్గత సంఘర్షనల్లో ప్రాణాలు కోల్పోయిన వ్యక్తుల కుటుంబాల పిల్లలు అనాధలుగా మిగిలి పోతున్నారు. యుద్ధాలు మిగిల్చిన అనాధలకు చేయూతను ఇవ్వడానికి వేదికగా ప్రతి ఏట 06 జనవరి రోజున 'ప్రపంచ యుద్ధ అనాధల దినం (వరల్డ్ డే ఫర్ వార్ ఆర్ఫన్స్)' నిర్వహిస్తున్నారు. యూనిసెఫ్ వివరణ ప్రకారం 18 ఏండ్ల లోపు వయస్సు కలిగిన పిల్లలు తల్లితండ్రులను లేదా ఎవరో ఒక్కరిని కోల్పోయినపుడు వారు అనాధలుగా పరిగణించబడతున్నారు.

ఫ్రెంచ్ సంస్థ ఆలోచనలతో ప్రారంభమైన ప్రపంచ యుద్ధ అనాధల దినం

## అమర జవాన్ల కుటుంబాలకు ఆపన్న హస్తం అందేనా?

వేదికగా అనాథ కుటుంబాలకు మేమున్నామనే ధైర్యాన్ని నూరి పోయడం, ఆర్థిక చేయూతను అందించడం, ఉద్యోగ ఉపాధుల్లో ప్రాధాన్యత ఇవ్వడం లాంటి సేవలను అందించాలి. రెండు ప్రపంచం మిగిల్చిన విషాదాలు అనంతమైనవి. చరిత్ర చవి చూసిన రెండు ప్రపంచ యుద్ధాల్లో మిలియన్ల పిల్లలు అనాధలు అయ్యారు. ప్రతి ఏట యుద్ధ అనాధల సంఖ్య క్రమంగా తగ్గుతూ నేడు ఏడాదికి 0.7 శాతానికి చేరింది. ప్రపంచవ్యాప్తంగా 1990లో 146 మిలియన్ల అనాధలు ఉండగా, 2000లో 155 మిలియన్లు, 2015లో 140 మిలియన్ల యుద్ధ అనాధలు (ఆసియాలో 61 మిలియన్లు, ఆఫ్రికాలో 52 మిలియన్లు, లాటిన్ అమెరికాలో 10 మిలియన్లు, యూరెప్‌లో 7.3 మిలియన్ల అనాధలు) ఉన్నారని తేలింది. యుద్ధ అనాధలను సమాజం చిన్న చూపు చూడడం, శ్రమ దోపిడీ చేయడం, సామాజిక భావోద్వేగ వివక్షలకు గురిచేయడం, మానసికంగా కృంగిపోయేలా ప్రవర్తించడం, లైంగిక హింసలకు గురి చేయడం, బడులకు దూరంగా వెట్టి చాకిరీలో ముంచడం లాంటి అమానవీయ చర్యల్లో చిక్కుకొని దుర్భర బతుకులు అనుభవిస్తున్నారు. 'వార్ జోన్ల'లోని అసంఖ్యాక యుద్ధ అనాధల కష్టాలు మరింత వర్ణణాతీతంగా ఉంటాయి.

నేడు పాలస్తీనా జనావాసాలపై ఇజ్రాయిల్ దాడుల్లో 20,000లకు పైగా పిల్లలు, పౌరులు ప్రాణాలు కోల్పోయారు. యుద్ధ అనాథల్ని అక్కున చేర్చుకోవడం, ఉచిత విద్య వైద్య సదుపాయాలు కల్పించడం, అర్హత కలిగిన అనాధలకు ఉద్యోగాల్లో ప్రాధాన్యత ఇవ్వడం, మానవీయ కోణంతో వారి కుటుంబాలకు రక్షణ కల్పించడం ప్రభుత్వ, ప్రభుత్వేతర, పౌర సమాజ కనీస బాధ్యతగా భావించాలి. అనాధల వ్యథలున్న సమాజం నరక సమానమని భావిస్తూ అనాధలకు అమ్మ నాన్న లుగా, ఆర్థిక వనరులుగా పౌరసమాజం గొడుగు పట్టడానికి వెనకడుగు వేయరాదు. కుటుంబ పెద్దను జాతి హితం కోసం కోల్పోయిన కుటుంబాల అనాథలే అసలైన దేశభక్తులుగా పూజించబడాలి. అనాథల్ని అలక్ష్యం చేసిన సమాజంలో అశాంతి నెలకొనవచ్చని మరువరాదు. అనాథ బాలల బంగారు భవిష్యత్తును ఆదిలోనే తుంచరాదు. పిల్లలు దేవుళ్లతో సమానమని నమ్మిన సమాజంలో అనాధల వెతలకు తావుండ కూడదు. అనాధల ఆక్రందనలు జాతికి శాపాలు, అమానవీయతకు సాక్ష్యాలని గుర్తుంచుకోవాలి. దేశాభివృద్ధిలో యుద్ధ అనాధల్ని భాగస్వాములు చేస్తూ, మానవీయతను వికసింప చేద్దాం.

## నేలలసంరక్షణతో మానవ మనుగడ

నేల మానవునికి ప్రకృతి సిద్దంగా లభించిన సహజ సంపద. సహజవనరులలో నేల అతి ప్రధానమైంది. సమస్త జీవరాశుల' మానవాళి మనుగడ నేలపై ఆధారపడి ఉంది .వ్యవసాయ ప్రధాన దేశాలకు నేల తల్లి వంటిది. అందుకే భారతీయులు నేలను "భూమాత"అని పిలుస్తారు. పంటలు పండించడానికి అవసరమయ్యే తేమ' పోషకాలు 'సూక్ష్మ జీవులు తమలో ఇముడ్చుకుని మొక్కలకు అవసరమైన మేరకు అందిస్తుంది. నేల ఆహారం కొరకే కాకుండా "జాతి సౌభాగ్యానికి "దేశ ఆర్థికాభివృద్ధికి" దోహదపడుతుంది. నేలలను(మట్టి) పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిమీద వుంది. ఆధునిక రోజుల్లో నేలల ( మట్టి) (భూమి) కోతను తగ్గించే దిశగా కృషి జరుగుతోంది. నేలల సారవంతాన్ని రక్షించడం వల్ల ఆహార భద్రత కల్పించ వచ్చు .నేలలు వివిధ అనుపాతాల్లో ఖనిజ లవణాలుసేంద్రీయ పదార్థాలు మరియు గాలిలొ నిర్మితమై ఉంటాయి .మొక్క ఎదుగుదలకు ఎంతో ధొహదపడుతాయి.నేలలోలో ఉన్న బంక మన్ను' ఒండ్రు ' ఇసుక రేణువులతో పాటు సేంద్రియ పదార్థం అలాగే' గాలి' నీరు' సూక్ష్మ జీవులు 'ఇతరక్రిమి కీటకాలు 'వాన పాము లు ఇతరత్రా పురుగులు ఉంటాయి. రసాయనికంగా ఉండే లవణాల పరిమాణం ఉదజని సూచిక పోషకాల లభ్యత 'సూక్ష్మజీవుల చర్య ఇవన్నీమొక్కల పెరుగుదల దిగిబడులు పెంచి తద్వారా ఉత్పాదక శక్తిపై ప్రభావం చూపిస్తాయి. ఈ లక్షణాలన్ని భూసారాన్ని తెలిపే సూచికలు .ఇవి భూమిలో ఎంత శాతం ఉన్నాయి? పంటకి ఎంత అవసరం? ఏ విధంగా అందిస్తే మంచి ఫలితాలు ఉంటాయి? మొదలైన విషయాలు భూసార పరీక్షలు ద్వారా తెలుసుకోవాలి.నేలలు అనేక కీటకాలకు జీవులకు ఆవాసంగా ఉంటాయి. ఆహారం ,'దుస్తులు' ఆశ్రయం మరియు 'వైద్యంతో సహా నాలుగు ముఖ్యమైన సజీవ కారకాలకు నేలలే మూలం.కాల క్రమేణ నేలల సంరక్షణ ప్రాముఖ్యత సంతరించుకుంది.,,,"ప్రపంచ సాయిల్ డే"2002 లో ప్రారంభమైంది ."అంతర్జాతీయ సాయిల్ సైన్స్ అసోసియేషన్" దీనిని జరుపుకోవడానికి డిసెంబర్ 5 వ తేదీ ప్రపంచ నేలల దినోత్సవంగా ప్రకటించింది.నాటి నుండి ప్రపంచ వ్యాప్తంగా జరుపుకుంటారు. 2013 డిసెంబర్ లో68 వ సెషన్ లో ఐక్యరాజ్య సమితి సాధారణ సభ "డిసెంబర్5 ను మొదటి మట్టి(నేల) దినోత్సవంగా" ప్రకటించింది. ప్రపంచ వ్యాప్తంగా మట్టి నేలల మీద అవగాహన చైతన్యం కలిగించి ఆరోగ్య వంతమైన పర్యావరణ వ్యవస్థ మరియు మానవసంక్షేమం పెంపొందించే దిశగా పలు కార్యక్రమాలు నిర్వహిస్తారు. నేలలు సారవంతంగాఉన్నప్పుడే పంటలు పుష్కలంగా పండుతాయి.పంటల తీరును నిర్ణయించడంలో నీలలతీరు' నేలల స్వభావం 'నీటి లభ్యత ప్రధాన పాత్ర వహిస్థాయి.వ్యవసాయం లాభసాటిగా మారుతుంది .అన్నదాతల ఆత్మహత్యలు తగ్గుతాయి.వ్యవసాయ రంగం ప్రగతి సాధిస్తే వ్యవసాయ అనుబంధ రంగాలలో పురోగతి సాధ్యమౌతుంది. "రైతే రాజు" అనే నినాదానికి సార్థకత చేకూరుతుంది. ఆర్థిక్యవస్థ లో మిగతా రంగాలు పురోగమిస్థాయి. ఇది జగమెరిగిన సత్యం. అయితే అవగాహన లోపంతో నేల' నీరు 'కలుషితం అవుతుంది. నేలను' నీటిని సంరక్షించే చర్యల పట్ల ప్రజలు' ప్రభుత్వం అంతగా శ్రద్ధ చూపడం లేదు. నేల స్వభావాన్ని సంరక్షించాలనే ఉద్దేశంతో 2013 నుండి డిసెంబర్ ప్రపంచవ్యాప్తంగా "నేలల(మట్టి) దినోత్సవం" "నిర్వహిస్తారు. ఈ క్రమంలో నేలలు ( మట్టి) రక్షణ నీటి సంరక్షణ అందుకు అవసరమైన పద్ధతులపై చర్చలు' సమావేశాలు సదస్సులు 'వర్క్ షాపులను నిర్వహిస్తూ ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చేందుకు ఈరోజు ప్రపంచ వ్యాప్తంగా అన్ని దేశాలు నిర్వహిస్తాయి.

**– నేదునూరి కనకయ్య, 9440245771**



## ఎవరి ప్రయోజనాల కోసం పనిచేస్తారు ?

■ బడుగు బలహీన వర్గాలను విస్మరిస్తున్న ప్రభుత్వం ■ వై నాట్ 175 అని వైసీపీ పార్టీ ■ ఈ నెల 5 నుంచి రా కదలి రా నినాదంతో టిడిపి ■ వై నాట్ కాంగ్రెస్ అంటూ కొత్త చేరికలతో ఉత్సాహం చూపుతున్న కాంగ్రెస్ ■ రాజ్యసభ ప్రాతినిధ్యం వహిస్తున్న పరిమళ్ రాష్ట్రం కోసం ఎప్పుడైనా మాట్లాడారా? ■ ఆర్ కృష్ణయ్య ఆంధ్రప్రదేశ్ తాగు సాగునీటి గురించి ఎప్పుడైనా మాట్లాడారా?

**డా. యం. సురేష్ బాబు**
**9989988912**

ఆంధ్రప్రదేశ్ లో ఎన్నికల వాతావరణం వచ్చేసింది. 60 మందికి పైగా అసమ్మతి ఎమ్మెల్యేలను పెట్టుకొని వై నాట్ 175 అని వైసీపీ పార్టీ, ఈ నెల 5 నుంచి రా కదలి రా నినాదంతో టిడిపి, వై నాట్ కాంగ్రెస్‌అంటూ కొత్త చేరికలతో ఉత్సాహం చూపుతున్న కాంగ్రెస్. ఇప్పటికే రెండు జాబితాలు విడుదల చేసి దాదాపు 60 మంది ఎమ్మెల్యే లకు టికెట్టు దక్కదని తేల్చిచెప్పిన జగన్ వారి స్థానంలో అంతకంటే దిగజారుడు రకాన్ని తీసుకువస్తున్నారు. నియోజకవర్గాల ఇంచార్జి మార్పులు ఇష్టానుసారంగా చేస్తున్నాడు. తన తండ్రి చావుకు రిలయన్స్ కంపెనీ భాగస్వామ్యం ఉందని దాదా పు రిలయన్స్ ఔట్లెట్, పెట్రోల్ పంపులు 2010లో తగులబెట్టారు. 2020 రాజ్యసభ ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ నుంచి రాజ్యసభ సభ్యుడిగా అదే రిలయన్స్ కంపెనీ ప్రతినిధి పరిమల్ ధీరజ్‌లాల్ నత్వానీ ఎన్నుకున్నారు. హిందూపురం ఎంపీ గోరంట్ల మాధవ్ పలు వివాదాలలో చిక్కు కొని పార్టీకి తలవంపులు తెచ్చాడని ఇప్పుడు కర్ణాటక నుంచి నిన్ననే పార్టీలో చేరిన శాంతమ్మను హిందూపురంలో నిలబె డు తున్నారు జిల్లాలు మార్చి శంకరనారాయణను అనంత పురం పార్లమెంట్ నియోజకవర్గం, మంత్రి ఉష చరణ్‌కు పెనుకొండ. స్థానిక ప్రజలతో సంబంధం లేని నాయకులను ప్రజలు ఎలా ఆదరిస్తారో అర్థం కావడం లేదు.

ఒకవేళ గెలిచిన వీళ్ళు ఎవరి ప్రయోజనం కోసం పనిచేస్తారు. ఇప్పుడు రాజ్యసభ నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న పరిమళ్ రాష్ట్రం కోసం ఎప్పుడైనా మాట్లాడారా? పక్క రాష్ట్రానికి చెందిన ఆర్ కృష్ణయ్య ఆంధ్రప్రదేశ్ తాగు సాగునీటి గురించి ఎప్పుడైనా మాట్లాడారా? దీనికి వీళ్లు చెబు తు న్నది బీసీలకు సీట్లిచ్చాము అని ప్రగాల్బలు పలుకు తున్నారు. బీసీలంటే కేవలం కురుబ, వాల్మీకి సామాజిక వర్గాలేనా? అనంత పురం ఎంపీ, జెడ్పి, ఎడిసిసి బ్యాంక్ చైర్మన్, ప్రక్క జిల్లా కర్నూల్ మంత్రి పదవి బోయ సామజిక వర్గానికి ఇచ్చారు, హిందూపురం ఎంపి, మంత్రి పదవి, రెండు ఎమ్మెల్యే లు కురుబ సామజిక వర్గానికి ఇచ్చారు.

బిసిల్లో 117 కులాలు ఇంతవరకు మండల స్థాయి పోస్టులకు కూడా ప్రాతినిధ్యం లేదు. చాకలి, మంగలి, కుమ్మరి, కమ్మరి, ఉప్ప ర, గాండ్ల, పెరిక, అగ్నికుల క్షత్రియ, మేదర, మోచి, రెల్లి, బెస్త, కంసాలి, బట్రాజులు, దొమ్మర, భావసారా క్షత్రియ, చాత్తాద శ్రీవైష్ణవ, శిష్ట కరణాలు, బొందిలి, నీలి, జక్కిలి, గవర మున్నూరు కాపు తదితర కులాలు గ్రామీణ స్థాయి ప్రాతినిధ్యం లేదు.

ఇప్పుడు డామినెన్ట్ కులాలు అయిన యాదవ, గౌడ, వడ్డెర, పద్మశాలి, నేసే, తొగటవీర క్షత్రియ, దూదేకుల పింజరి కులస్తులకు స్థానం లేకుండా చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బీసీ కులాల అభివృద్ధికి విద్య, ఉద్యోగ రంగాలలో రిజర్వేషన్లు, ఆర్థిక, రాజకీయ రంగాలలో అభివృద్ధికై అనేక స్కీములు అమలు చేస్తున్నామని మభ్యపెడుతున్నారు. బీసీ జనాభాకు చెందిన లెక్కల వివరాలు లేకపోవడంతో రిజర్వేషన్ల శాతం నిర్ణయించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇబ్బందులు పడుతున్నాయి.

బీసీ జనాభా లెక్కలు లేని కారణంగానే సుప్రీంకోర్టు, హైకోర్టులు రిజర్వేషన్ల శాతాన్ని నిర్ణయించడాన్ని కొట్టి వేస్తున్నాయి. జనాభా లెక్కలు సమగ్రంగా లేనందువలన రిజర్వేషన్లను ఎంత శాతం నిర్ణయించాలనే అంశంపై మొదటి నుండి బీసీ కమిషన్లు ఇబ్బందులు పడుతున్నాయి. కాబట్టి ప్రభుత్వం వెంటనే స్పందించి జనాభా గణనలో బీసీ కులాల వారీగా లెక్కలు తీసే విధం గా తగు ఆదేశాలు జారీ చేయవలసిన అవసరం ఉంది. ఆర్థికంగా వెనుబడిన వర్గాలకు విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్ల అంశంపై సర్వోన్నత న్యాయస్థానం కీలక తీర్పును వెలువరించింది. ఈడబ్ల్యూఎస్ కోటాను సమర్థించిన విస్తృత ధర్మాసనం ఇది వివక్ష కాదని, రాజ్యాంగం ప్రాథమిక నిర్మాణాన్ని మార్చదని స్పష్టం చేసింది. ఈ డబ్ల్యూఎస్ కోటా రిజర్వేషన్లపై 50 శాతం సీలింగ్ పరిమితిని ఉల్లం ఘించదని పేర్కొంది. కోటాను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లు ఈ మేరకు ధర్మాసనం కొట్టివేసింది. ఆర్థికంగా వెనుకబడిన వర్గాలను విద్య, ప్రభుత్వ ఉద్యోగాల్లో 10 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ 2019 సాధారణ ఎన్నికలకు ముందు కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే.

సాంప్రదాయకంగా భారతీయ సమాజంలో అట్ట డుగున ఉన్న వర్గాలకు ప్రయోజనం చేకూర్చుతుందని కేంద్రం పేర్కొంది. కేవలం ఎనిమిది శాతం ఉన్న అగ్రవర్ణ పేదలకు పది శాతం రిజర్వేషన్ ఇవ్వడంలో ఆఘమేఘాల మీద చట్టం చేసిన కేంద్ర ప్రభుత్వం, అధికారంలోకి వచ్చి తొమ్మిది సంవత్సరాలు కావస్తున్నా బిసి జనగణన ఇంతవరకు చేపట్టలేదు.

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల అభ్యున్నతికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యతిరేకమని వీరి చర్యలవల్ల తెలుస్తున్నది. ఎంతో ఆర్భాటంగా బీసీల అభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన 56 కార్పొరేషన్ల పాలక మండళ్లను ఆధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించి మూడు సంవత్సరాలవుతుంది. మొత్తం 139 బీసీ కులాల కు గానూ ప్రస్తుతం 56 కార్పొరేషన్లు సృష్టించి 728 చైర్మన్, డైరెక్టర్ల పదవులను ఎవరి కులపరిధిలో వారికి ఇవ్వడం జరిగింది

. మహి ళలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించగా, ఛైర్మన్, డైరెక్టర్ పదవుల్లో అన్ని జిల్లాలకు ప్రాతినిధ్యం కల్పించామని చెబుతున్న వాస్తవానికి చాలా జిల్లాలకు ప్రాతినిధ్యం లేదు. కులాల పుట్టుక, జీవన శైలి, సామా జిక స్థితిగతుల గురించి ఏమాత్రం తెలియని వారు కార్పొ రేషన్ల క్రియాశీలక సభ్యులను ఏర్పాటు చేస్తే ఇలా అఘోరిస్తాయి.

రెడ్డి కులానికి మాత్రం రాష్ట్రంలో ఉన్న కీలకమైన పదవులను, రాష్ట్ర సంపద లభించే పదవులను ఇచ్చుకోవడంతోపాటు విశ్వవిద్యాలయాల వీసీలు, హైకోర్టు జిల్లా కోర్టుల జీపీలను, స్కిల్ డెవలప్మెంట్, ఇండస్ట్రియల్ ఇన్ఫ్రా స్ట్రక్చర్ , సమాచార కమిషనర్ల, సలహాదారులు అంతా రెడ్లే. ఇది అంతా చూస్తే రాష్ట్రంలో వైసీపీ రెడ్డి కులం కోసమే అధికారంలోకి వచ్చిందా?అనే భావన కలుగుతుంది. ఆర్థికంగా పటిష్టంగా ఉన్న శాఖలు, ఆదాయ వనరులున్న శాఖల నామినేటెడ్ పదవులు రెడ్డి సామజిక వర్గానికి 720 పైగా ఇచ్చి వాటిని సమాజానికి తక్కువ చేసి చూపించే ప్రయత్నంలో భాగమే.

విద్య, ఆరోగ్యం, ప్రాజెక్టులు, స్కిల్ డెవెలప్మెంట్, మీడియా, టెంపుల్ కమిటీలు, మార్కెట్ కమిటీలు, విశ్వవిద్యాలయాల పాలకమండలి సభ్యులు, రాయలసీమ, కోస్తా , ఉత్తరాంధ్ర ఇంచార్జులు, స్థానికంగా ఉన్న రేషన్ షాపులు, ఆహార పంపిణీ , వంట ఏజెన్సీ, డిష్, కేబుల్ నెట్, రవాణా ఏజెన్సీ, కస్టమర్ హైరింగ్ సెంటర్లు, డిసిసిబి, డిసిఎంఎస్ చైర్మన్లు అది ఇది అని కాదు లాభం వచ్చే అన్ని రంగాల్లో ఒకే సామాజిక వర్గం ఇచ్చారు. బీసీ కులాల అభివృద్ధికి పాటు పడుతున్నామని ప్రకటనలు గుప్పిస్తున్న ప్రభుత్వాలు, ఆచరణలో ఈ కులాల అభివృద్ధికి కనీస చర్యలు తీసుకోవడం లేదు.

అత్యంత వెనుకబడిన కులాలు, సంచార జాతులను ఆర్థిక, విద్య, ఉద్యోగ, ఉపాధి, సామాజిక రంగాల్లో అభివృద్ధి చేయవలసిన రాజ్యాంగ బాధ్యతను ఈ ప్రభుత్వం విస్మరిస్తోంది. సమాజం ఎప్పటికప్పుడు మారుతుంది. ప్రజల్లో కూడా దానికి అనుగుణంగా మార్పులు వస్తున్నాయి. సైన్స్ అండ్ టెక్నాలజీ రోజురోజుకూ అభివృద్ధి చెందుతోంది. అన్ని రంగాల్లో మెకనైజేషన్ పెరుగుతోంది. ఆర్థిక, సామాజిక, పారిశ్రామిక, వ్యవసాయ, సాంస్కృతిక రంగాల్లో వేగంగా మార్పులు జరుగుతున్నాయి.

ఆధునిక టెక్నాలజీ అన్ని రంగాలకూ విస్తరిస్తోంది. ఈ పరిణామ క్రమంలో కులవృత్తులు–చేతివృత్తులు తమ అస్థిత్వాన్ని కోల్పోతున్నాయి. ఇంతవరకు ఈ వృత్తులపైనే ఆధారపడిన కులాలు, వర్గాలకు యాంత్రీకరణ–కార్పొరే టీకరణ దక్కాలి. కానీ ప్రస్తుతం వ్యవస్థలో అలా జరగడం లేదు. స్టీల్–, ఐరన్ పరిశ్రమలతో కమ్మరి, కుమ్మరి, వడ్రంగి కులాలు తమ వృత్తులను కోల్పోయాయి. ప్లాస్టిక్ పరిశ్రమ కారణంగా మేదరి, కుమ్మరి వృత్తులు మరుగున పడ్డాయి. జేసీబీలు, హిటాచీ మెషిన్లతో వడ్డెర్ల బతుకులు ఆగమై కూలీలుగా మారారు. ట్రాక్టర్లు– సా మిల్లులు రావడంతో వడ్రంగి, కమ్మరి పని దెబ్బతింది. డ్రై క్లీనింగ్ షాపులు వల్ల చాకలి, నేత మిల్లులు రావడంతో నేత వృత్తి, బ్యూటీపార్లర్లు, హేర్ కటింగ్ సెలూన్ల రాకతో మంగలి, రెడీమేడ్ దుస్తులతో దర్జీలు, జ్యూయెలరీ షాపులతో విశ్వ బ్రాహ్మణుల వృత్తులు దెబ్బతిన్నాయి.

అసెంబ్లీ ఎన్నికలకు ముందు ప్రతి దరఖాస్తుదారునికి సబ్సిడీ రుణాలు ఇస్తామని ప్రకటించారు. మరోవైపు నాలుగేళ్లుగా కొత్త రుణాల కోసం నోటిఫికేషన్లు ఇవ్వడం లేదు. బీసీ కార్పొరేషన్లు ఉత్సవ విగ్రహాలుగా మారాయి. కులాల సమస్యలపై అవగాహన ఉన్న వారు తమకు కావలిసిన పథకాలను డిజైన్ చేయగలరు, కానీ కార్పొరేషన్ల చైర్మన్, డైరెక్టర్ల నియామకం అస్తవ్యస్తంగా తమ చెప్పుచేతల్లో ఉన్న వారికి ఇచ్చారు. సబ్సిడీ రుణాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరినా స్పందించడం లేదు. కులాల కార్పొరేషన్లు ఏర్పాటు చేయడం ద్వారా ఆయా కులాలు ఎదుర్కొంటున్న సమస్యలను కింది స్థాయిలో అర్థం చేసుకుని పరిష్కరించే అవకాశం కలుగుతుంది. మిగతా కులాలకు ఎంబీసీ కార్పొరేషన్ ద్వారా, సంచార జాతుల కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలు మంజూరు చేయడానికి చర్యలు తీసుకుంటే ఈ కులాల్లో సమగ్ర అభివృద్ధికి పునాదులు పడతాయి. యాంత్రీకరణతో కార్పొరేట్ ప్రాబల్యం పెరిగిపోతోంది.

కుల వృత్తులు–చేతి వృత్తుల వారికి చేయూత అందిస్తామనే ప్రకటన కూడా రాష్ట్ర ప్రభుత్వ పెద్దల నుంచి రావడం లేదు. కార్పొరేషన్ల ద్వారా ప్రభుత్వం సబ్సిడీ రుణాలు ఇవ్వకపోగా, బీసీలకు రూ.లక్ష–రూ.2 లక్షల రుణాలు ఇవ్వడానికి బ్యాంకులు కూడా ముందుకు రావడం లేదు. కానీ, బడా కంపెనీలకు, పారిశ్రామిక వేత్తలకు వేల కోట్ల రుణాలు ఇస్తున్నారు. వారు వాటిని కట్టకపోతే మాఫీ చేస్తున్నారు. పేదలకు రుణాలు ఇవ్వడానికి మాత్రం ముందుకు రావడం లేదు. ఆకలి, అజ్ఞానం, అమాయకత్వం, అనారోగ్యం, పేదరికం లేనటువంటి సమాజ నిర్మాణం జరగాలంటే జాతి, వనరులు, సంపద, అధికారం అన్ని వర్గాలకూ సమానంగా దక్కాలి. శ్రమ సంస్కృతి పెరగాలి.

మానవ వనరులు పూర్తి స్థాయిలో వాడుకోవాలి. శ్రమకు తగ్గ ప్రతిఫలం దక్కాలి. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించకపోతే తమ హక్కుల కోసం ఈ కులాలు ఉద్యమం చేయడం తప్పదు. వెనుకబడిన తరగతులకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలి,అలాగే బడ్జెట్ కేటాయింపులు లక్ష కోట్లకు తక్కువ కాకుండా బడుగుల జీవితాలు మార్చాలి. ప్రభుత్వరంగ సంస్థలను నిర్వీర్యం చేసిన, అధిక ద్రవ్యోల్బణం, గరిష్ట స్థాయికి నిరుద్యోగం, ప్రజాస్వామ్యం అణచివేత, విద్వేష రాజకీయాలు, రూపాయి విలువ భారీగా పతనం కుప్పకూలిన ఆర్థిక వ్యవస్థ సమాజంలో విభజన దేశ భద్రతలో వైఫల్యం, ప్రజాస్వామ్యం, సెక్యులరిజం, సహనం, అదఃపాతాళానికి ఆర్థిక ప్రగతి అన్ని రంగాల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యం చెందాయి. దేశ సంపద సృష్టించడంలో, దేశాన్ని నిర్మించడంలో వెనుకబడిన కులాల పాత్ర శ్లాఘించి తగ్గదు. ఇలాంటి వెన్నెముక కులాల సంక్షేమం విస్మరిస్తే దేశ భవిష్యత్తు అధోగతే.

### వ్యవస్థల మీద ప్రజలకు
## నమ్మకంపోతుంది

రెండుమూడు సంవత్సరాలక్రితం సుప్రీంకోర్టు ఆర్థికనేరగాళ్ల మీద ఉన్నకేసులను ఫాస్ట్ ట్రాక్ కోర్టులను పెట్టిఅయినాసరే కేసులను ఒకసంవత్సరంలో త్వరగ తెల్చాలి అని చెప్పింది. ప్రజలు చాలా సంతోషించారు.మరి ఈరోజువరకు ఒక్కటి కూడా తేల్చిన సంఘటన లేదు .ఒక ఆర్థికనేరగాడు బెయిల్ మీద పదిసంవత్స రాలనుండి బయట తిరుగుతున్నాడు.ఐదుసంవత్సరాలనుండి కోర్టు వాయిదాలకు కూడా ఎగ్గొట్టి తిరుగుతున్నాడు.

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తులమీద పిర్యాదులు చేసినవారిపైనా కూడా ఈరోజువరకు చర్యలులేవు.ఇలాంటి వ్యక్తులే న్యాయమూర్తులను సయితం ప్రభావితం చేస్తున్నారు అన్న అనుమానాలుకూడా ఉన్నాయి.వీటిమీద చర్యలుకాని , విచారణాలుకూడా అనుకున్నంత చురుగ్గా పనిచేస్తున్న దాఖలాలు కనపట్టంలేదు.

ఎప్పుడు లేనివిధంగా వెంటనె చెప్పవలసిన హైకోర్టు సుప్రీంకొర్టు తీర్పులుకూడా , రైల్కు ఇండీపీనెట్ లేట్ అన్నట్లుగా , ఎపుడొస్తాయో తెలియదన్నట్లుగా , ఈతీర్పులుకూడా ఎపుడు చెప్తారో తెలియనివిధంగా ఎదురుచూడవలసి వస్తుంది. ఎందుకు ఈవిధముగా జరుగుతుంది ?ఈవిధంగా వ్యవస్థలు ఉంటే వాటిమీద ప్రజలకు నమ్మకం ఎలాకలుగుతుంది ?ప్రపంచములోనే అతిపెద్ద ప్రజాస్వామ్యదేశంగా చెప్పుకునే మనదేశంలొ ఇలా జరిగితె ...ప్రస్వామ్యానికి దిక్కెవరు ?

**నార్నెవెంకటసుబ్బయ్య .**
**9290617819**

## ఉద్యమకారుల గుర్తింపు - గౌరవం ఎలా?

■ బుద్ధి జీవుల భుజస్కందాలపై కఠోర బాధ్యత ■ స్వేచ్ఛ, స్వాతంత్ర్యాల కోసం, స్వీయ గౌరవాల పోరాటం చరిత్ర లిఖితం ■ రెండు పాయలుగా గుర్తించబడ్డ ఉద్యమ ధరిత్రి ■ సాయుధ రైతాంగ పోరు-విముక్తి కోసం పోరాటం ■ కొత్త సర్కారు నూతన సంవత్సరం ■ ప్రజా హక్కులకు భంగం కలవద్దు ■ మాట తప్పితే నగుబాటు తప్పదు




**సిహెచ్. రమణ చారి**
**998986 3039**

( నిన్నటి సంచిక తరువాయి )

ఈ పరిస్థితులపై పౌరహక్కుల సంఘం, తెలంగాణ జనసభ నాయకత్వం నాటి రాష్ట్ర గవర్నర్ శ్రీ రంగరాజన్ ను కలిసి వివరించడం జరిగింది .ఈ సమయంలోనే నయీం ప్రైవేటు సైన్యాన్ని దింపి బెల్లి లలితను పదిహేడు ముక్కలుగా చేసి. దారుణంగా హత్య చేసింది. కరీంనగర్ జిల్లాలో అలుగు బెల్లి రవీందర్ రెడ్డిని కిడ్నాప్ చేసి పెట్రోల్ పోసి దహనం చేశారు. తెలంగాణా సమాజం లో భీతావహ వాతావరణం నెలకొల్పింది. విద్యార్థి నాయకులను, కళాకారులను, రైతాంగ నాయకులను, కార్యకర్తలను తీవ్ర చిత్రహింసలకు గురిచేసింది.కేసులు బనాయిం చిం ది. అలా వెనుక పట్టు పట్టిన ఉద్యమం తెలంగాణ రాష్ట్ర సమితి ఏర్పాటు తో రాజకీయ రూపంలో ముందుకొచ్చింది. ఒక పక్క ఎన్నికల ప్రణాళికతో టి.ఆర్.ఎస్, మరో పక్క ప్రజా సంఘాల వేదికలతో ( యూనివర్సిటీలలో విద్యార్థి సంఘాల జెఎసి,తెలుగాణ విద్యావంతు లు వేదిక, తెలంగాణ ఐక్యకార్యాచరణ కమిటీ,తెలంగాణ ప్రజా ఫ్రంట్, ఉద్యోగ– ఉపాధ్యాయ సంఘాలు, రచయితలు, మేధా వులు, కార్మికులు, కర్షకులు, కవులు, కళాకారులు తదితర సంఘా లు) తెలంగాణ అంతటా ఉద్యమం ఊపందుకుంది. తెలంగాణ రాష్ట్ర డిమాండ్ కు దేశంలోని వివిధ రాజకీయ పార్టీల, మద్దతు కూడగట్టారు.విదేశాలలో సైతం సంఘీభావం నెలకొనేలా ప్రచారం చేశారు. ప్రజా తీర్పు కోరుతూ మధ్యంతర ఎన్నికలు జరిగాయి. సకలజనుల సమ్మె, వంటావార్పు, సహాయనిరాకరణ, సాగరహారం, ధూం–ధాంలు, ఆట–పాటలు, రాస్తారోకో, రైల్ రోకో లాంటి ఎన్నో విధాలైన ఉద్యమ రూపాలు వెల్లువెత్తాయి. తెలంగాణ అగ్ని గుండం లా మారింది. పార్లమెంటు సభ్యుడు/ టి.ఆర్.ఎస్. పార్టీ అధ్యక్షుడు కె.సీ.ఆర్. ఆమరణ దీక్ష చేశారు. ఉద్యమ సెగకు తలొగ్గిన కేంద్రం ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ప్రకటించింది. అంతలోనే ఆంధ్ర ప్రాంత నేతల ఒత్తిడికి తలొగ్గి ప్రకటను వెనక్కితీసుకుంది. ఎటూ పాలుపోక నిరాశచెందిన కాసోజు శ్రీకాంతాచారి వంటి విద్యార్థులు, కానిస్టేబుల్ కిష్టయ్య లాంటి ఉద్యోగులు బలిదానాలు (ఆత్మహత్య) మార్గంగా ఎంచుకొని ప్రాణాలు పోగొట్టుకున్నారు.తెలంగాణలోని రాజకీయ పార్టీలు అన్నీ ఒక్క తాటిపైకి వచ్చాయి. పార్లమెంట్ లో బిల్లు పెట్టి ఆమోదించడం అనివార్యం అయ్యింది. మావోయిస్టులు లేకపోతే ప్రత్యేక రాష్ట్రం సాధ్యమయ్యేది కాదని సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి అన్న మాటలు గుర్తుకు తెచ్చుకోవడం ఈ సందర్భంగా ఎంతైనా అవసరం. తెలంగాణ సాయుధ పోరాటాన్ని పాశవికంగా అణచివేసిన కాంగ్రెస్ పార్టీ ఆ తర్వాత స్వాతంత్ర్య సమ–రయోధులుగా గుర్తించి గౌరవించింది. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం జరిగిన ఉద్యమాన్ని క్రూరంగా అణచివేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలో ఉన్నప్పుడు/ఉన్న సమయంలో కూడా ఎలాంటి గుర్తింపు ఇవ్వలేదు/ ఆదుకోలేదు. తెలుగు దేశం పార్టీ అధికారంలో ఉన్నంత కాలం సీమాంధ్ర పార్టీగానే మిగిలిపోయిం ది. మలిదశ ఉద్యమాన్ని హింసాత్మకంగా,రక్తసిక్తం చేసింది. అధికారంలో ఉన్న రాష్ట్రకాంగ్రెస్ పార్టీ బలిదానాలను పట్టించుకోలేదు సరికదా అనేక ఆంక్షలు విధించింది. ఉద్యమాన్ని అణచివేసేందుకు బలప్రయోగం చేసింది.పోరాట యోధుల ప్రాణాలు బలిగొంది . టి.ఆర్.ఎస్. పార్టీ బలిదానాలను మాత్రమే గుర్తించి కొంత మేర గౌరవించిందనే చెప్పాలి. పాలకులు ఏ పార్టీ వారైనా కూడా సుదీర్ఘ కాలం ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ కాలంలో అలుపెరుగని కృషి చేసిన చాలా మందిని వేధించారు, వారిపై అక్రమ కుట్రకేసులు బనాయిం చారు. ఇటీవల తిరిగి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం, ఉద్యమకారులను గౌరవిస్తాం అనడంతో ఉద్యమంకారుల గుర్తింపు , గౌరవాల సమస్య మళ్లీ తెరపైకి వచ్చింది. కేంద్రంలో అధికారంలో ఉండగా కాంగ్రెస్ పార్టీ తీసుకు వచ్చిన ఉపా చట్టాన్ని ఉపసంహరించు కుంటుందా?ఉద్యమ కారులపై పెట్టిన అక్రమ కేసులను వెనక్కు తీసుకుంటుందా?విప్లవ పార్టీ, ప్రజాసంఘాలపై నిషేదం పెట్టింది కూడా అదే పార్టీ కాబట్టి, నిషేధం ఎత్తివేస్తుందా? ఇలాంటి ఎన్నో ప్రశ్నలు పౌరసమాజం నుండి తలెత్తున్నాయి .నక్సలైట్లు దేశభక్తులని ఎన్టీఆర్ అధికారంలోకి వచ్చారు. నిరంకుశ పాలన పోవాలంటే నక్సలైట్లు రావాలని రేవంత్ రెడ్డి అన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది కదా! ఎలా స్పందిస్తారో చూడాలి.రాష్ట్రంలో అధికార పగ్గాలు చేపట్టిన కాంగ్రెస్ పార్టీ ఎలాంటి నిర్ణయం చేస్తుందో, శ్రీమతి సోనియాగాంధీ, రాహుల్ గాంధీ ఎలా దిశానిర్దేశం చేస్తారనేది వేచిచూడాలి. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం కోసం ప్రచారం చేసి, అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజాస్వామ్యం గెలిచిందని ప్రకటించిన బుద్ధి జీవుల భుజ స్కందాలపై బాధ్యత ఇప్పుడు మరింత పెరిగినట్లైంది. సూచనలు, సలహాలు ఇచ్చి రాష్ట్ర అభివృద్ధిలో, సుపరిపాలన జరిగేలా చేస్తారా? చేయగలరా? పౌర ప్రజాస్వామిక హక్కులకు భంగం కలిగకుండా చూస్తారా? వేచి చూడాలి. లేదంటే మాత్రం ఎన్నో ఆశలతో, ఆకాంక్షలతో అధికారం ఇచ్చిన ప్రజాగ్రహానికి గురికావలసి వస్తుందన్నది చారిత్రక సత్యం! ఆలోచించండి! ప్రధానంగా బుద్ధిజీవులు మరింత బాధ్యతాయుతంగా నడుచుకోవాలి/నడపాలి. ఉద్యమకారులు,ప్రజలు నిరంతర జాగురూకులై ఉండాల్సిన సమయమిది.

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

## రాహుల్ గాంధీ రెండో యాత్ర.. పేరులో స్వల్ప మార్పు

ఢిల్లీ: సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న వేళ మరో మహాయాత్రకు కాంగ్రెస్ సన్నద్ధమైన విషయం తెలిసిందే. భారత్ జోడో యాత్ర తరహాలో కొత్తగా మరో యాత్ర చేపట్టనుంది. దీనికి తొలుత భారత్ న్యాయ్ యాత్ర అని పేరు పెట్టగా.. తాజాగా స్వల్ప మార్పు చేశారు. పార్టీ అగ్ర నేత రాహుల్గాంధీ నేతృత్వం వహించే ఈ యాత్రకు భారత్ జోడో న్యాయ్ యాత్ర అని నామకరణం చేసినట్లు కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ గురువారం వెల్లడించారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే నేతృత్వంలో గురువారం కీలక సమావేశం జరిగింది. పార్టీ ప్రధాన కార్యదర్శులు, రాష్ట్రాల ఇన్చార్జ్లు, పీసీసీ అధ్యక్షులు, సీఎల్పీ నేతలు ఇందులో పాల్గొన్నారు. ఈ భేటీలోనే యాత్ర పేరు మార్పుపై నిర్ణయం తీసుకున్నట్లు జైరాం రమేశ్ వెల్లడించారు. భారత్ జోడో న్యాయ్ యాత్రకు ఇండియా కూటమి నేతలందరినీ ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. జనవరి 14న ప్రారంభమయ్యే ఈ యాత్ర మార్చి 30న ముగుస్తుంది. 66 రోజులపాటు 15 రాష్ట్రాల్లోని 110 జిల్లాల మీదుగా దాదావు 6,713 కిలోమీటర్ల పాటు యాత్ర కొనసాగనుంది. దాదావు 100 లోక్సభ స్థానాల్లో చేపట్టే ఈ యాత్రలో అన్ని వర్గాల వారితో రాహుల్ గాంధీ మాట్లాడతారని జైరాం రమేశ్ వెల్లడించారు. మణిపుర్ రాజధాని ఇంఫాల్లో ప్రారంభమయ్యే ఈ యాత్ర.. అరుణాచల్ ప్రదేశ్, నాగాలాండ్, అస్సాం, మేఘాలయ, పశ్చిమబెంగాల్, బిహార్, ఝార్ఖండ్, ఒడిశా, ఛత్తీస్గఢ్, ఉత్తర్ప్రదేశ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, గుజరాత్, మహారాష్ట్రల్లో సాగనుంది.
అయితే, తొలి దశలో జరిగిన భారత్ జోడో యాత్ర పూర్తిగా పాదయాత్ర కాగా.. న్యాయ్ యాత్ర మాత్రం ఎక్కువగా బస్సుల్లో సాగుతుంది. అక్కడక్కడా పాదయాత్ర ఉంటుందని కాంగ్రెస్ నేతలు తెలిపారు. గతంలో రాహుల్ గాంధీ.. కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు 136 రోజులపాటు 12 రాష్ట్రాల్లో దాదావు 4,500 కిలోమీటర్ల మేర జోడో యాత్ర చేపట్టిన సంగతి తెలిసిందే.

# నిలబడతారా? తడబడతారా?

- ఖర్గే క్యాలిబర్కి లోక్సభ ఎన్నికల పరీక్ష
- నేతలకు హితోపదేశం ఏమిటో?
- మైక్రో మేనేజ్మెంట్పై ఫోకస్..
- ఇండియా కూటమి సంగతేంటి..?
- గెలుపుకోసం ఖర్గే వ్యూహాలేంటి?



వారసత్వ రాజకీయాలు అనే చర్చ వస్తే ముందుగా కాంగ్రెస్ పార్టీనే ప్రస్తావిస్తారంతా. అంతగా ఆ పార్టీ గురించి ఆ అభిప్రాయం అందరిలోనూ నాటుకుపోయింది. బీజేపీ అధికారంలోకి వచ్చిన తరవాత ఈ ప్రచారాన్ని గట్టిగానే చేసింది. ఎన్నికల సమయంలో ప్రతిసారీ ఈ అస్త్రాన్నే ప్రయోగిస్తూ ఉంటుంది. తమ స్వార్థ రాజకీయాల కోసం దేశ భద్రతను పణంగా పెట్టారంటూ తీవ్రంగానే మండి పడుతుంది. ఈ మరకను పోగొట్టుకునేందుకు కాంగ్రెస్ చేసిన ప్రయత్నాల్లో ఒకటి..అధ్యక్ష పదవిని గాంధీ కుటుంబానికి చెందిన వ్యక్తికి కాకుండా వేరే వ్యక్తికి అప్పగించడం. దళిత నేత, పార్టీకి ఎన్నో ఏళ్లుగా సేవలందిస్తున్న మల్లికార్జున్ ఖర్గేని ఎన్నుకుంది. దాదాపు ఏడాదిగా ఆయన ఈ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. వెనకబడిన వర్గానికి చెందిన ఓ కీలక నేతకు పార్టీ పగ్గాలు అప్పగించి తమ పార్టీ సిద్ధాంతం మారిపోయిందనే సంకేతాలిచ్చింది కాంగ్రెస్. ఖర్గే కీలుబొమ్మ మాత్రమే అని బీజేపీ విమర్శలు చేస్తున్నా పట్టించుకోలేదు. రాహుల్ గాంధీ, సోనియా గాంధీని సంప్రదించకుండా ఆయన ఏ నిర్ణయం తీసుకోకపోవచ్చు. కానీ...ఇప్పటి వరకూ హైకమాండ్తో విభేదాలు మాత్రం లేవు. విధేయుడిగా ఉంటూనే సలహాలు సూచనలు ఇస్తున్నారు. ఎన్నికల మేనిఫెస్టో తయారు చేయడం నుంచి ప్రచారం వరకూ ప్రతి విషయంలోనూ జోక్యం చేసుకుంటున్నారు. పార్టీని గాడిలో పెట్టేందుకు ప్రయత్నం చేస్తున్నారు. ఎన్నికల ఫలితాల సంగతి ఎలా ఉన్నా గతంతో పోల్చుకుంటే కొంతలో కొంతైనా కాంగ్రెస్ గ్రాఫ్ పెరిగిందని పార్టీ వర్గాలు చాలా ధీమాగా చెబుతున్నాయి. అయితే...ఈ మధ్య జరిగిన 5 రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు మాత్రం కాంగ్రెస్ని డీలా పడేశాయి. మూడు రాష్ట్రాల్లో బీజేపీయే అధికారంలోకి వచ్చింది.

మిగతా రాష్ట్రాల పరిస్థితి ఎలా ఉన్నా రాజస్థాన్లో అంతర్గత కలహాలు కాంగ్రెస్ని బాగా దెబ్బ తీశాయి. కాంగ్రెస్ అంటే ఇంతే అనే మచ్చ తెచ్చి పెట్టాయి. ఇప్పుడిదే అంశంపై ఫోకస్ పెట్టారు మల్లికార్జున్ ఖర్గే. అందుకు కారణం మరి కొద్ది నెలల్లోనే లోక్సభ ఎన్నికలు జరగనుండడం. జరిగిందేదో జరిగింది..ఇక జరగాల్సింది చూడండి అని పార్టీ నేతలకు హితోపదేశం చేస్తున్నారు ఖర్గే. ఈ ఎన్నికలకు మిగిలింది మూడు నెలలే. అందుకే ఇప్పటి నుంచే కార్యకర్తల్ని సిద్ధం చేసి ప్రచారాన్ని మొదలు పెట్టాలన్న దూకుడుతో ఉన్నారు. అందుకే మీలో మీరు గొడవ పడడం ఆపేసి పార్టీ కోసం పని చేయండి అని సున్నితంగానే మందలించారు ఖర్గే. కానీ ఇది ఎంత వరకూ పాటిస్తారన్నదే మిలియన్ డాలర్ల ప్రశ్న. ఓ రకంగా చెప్పాలంటే రానున్న లోక్సభ ఎన్నికలు కాంగ్రెస్కే కాదు...ఖర్గేకి కూడా లిట్మస్ టెస్ట్ లాంటివే. అధ్యక్ష పదవి వచ్చిన తరవాత తొలిసారి సార్వత్రిక ఎన్నికలను ఎదుర్కోబోతున్నారు. ఇలాంటి సమయంలోనే హైకమాండ్ ఖర్గేపై చాలా అంచనాలే పెట్టుకుంటుంది. ఆ అంచనాలను ఖర్గే అందుకుంటారా లేదా అన్నదే ఇక్కడ కీలకమైన విషయం.
ఇటీవల జరిగిన మీటింగ్లో ఖర్గే చెప్పిన ముఖ్యమైన విషయం ఏంటంటే..మైక్రో మేనేజ్మెంట్. అంటే పోలింగ్ బూత్లలోని ఓటర్లను వ్యక్తిగతంగా కలవడం. ఎక్కడెక్కడ ఏయే వర్గాల వాళ్లు ఎక్కువగా ఉన్నారో తెలుసుకోవడం. దాని ఆధారంగా వ్యూహాలు సిద్ధం చేసుకోవడం. ఇదీ ప్రణాళిక. ఇదే సమయంలో చాలా ముఖ్యమైన విషయం చెప్పారు ఖర్గే. అంతర్గత సమస్యల్ని అనవసరంగా బయట పడేయొద్దు అని. ఎస్సీ , ఎస్టీ, ఓబిసిలు సహా మైనార్టీ ఓట్లపైనే మల్లికార్జున్ ఖర్గే ఎక్కువగా దృష్టి పెట్టారు. కొన్ని చోట్ల వాళ్ల ఓట్లను తొలగించే కుట్ర జరుగుతోందన్నది ఆయన చేస్తున్న వాదన. ఖర్గే ముందున్న అతి పెద్ద సవాళ్లలో మరోటి ఇండియా కూటమిలో చీలికలు రాకుండా చూసుకోవడం. ఇది చాలా పెద్ద టాస్క్. ఎన్డీఏని ఢీకొట్టాలంటే కూటమిగానే కలిసుండాలన్నది కాంగ్రెస్ సిద్ధాంతం. గెలుపోటముల సంగతి పక్కన పెడితే ఈ ఆలోచన సరైందే అయ్యుండొచ్చు. కానీ...కూటమిలో చివరి వరకూ విభేదాలు రాకుండా ఉంటాయా అన్నది అనుమానమే. ఇప్పటికే కాస్త రుసరుసలు మొదలయ్యాయి. సీట్ల షేరింగ్ విషయంలో ఖర్గే ఏం చేయనున్నారన్నదీ ఉత్కంఠ రేవుతున్న అంశం.

ఇక్కడ మరో ఇంట్రెస్టింగ్ విషయం ఏంటంటే...సీట్ల షేరింగ్లో ఇంకా క్లారిటీ రాకముందే ప్రధాని అభ్యర్థిపై చర్చ జరుగుతోంది. పైగా...మల్లికార్జున్ ఖర్గేని ప్రధాని అభ్యర్థిగా ప్రతిపాదించారు మమతా బెనర్జీ, అరవింద్ కేజ్రీవాల్. ఈ ప్రతిపాదనలపై ఖర్గే స్పందించిన తీరు చూస్తుంటే ఆయనకీ ప్రధాని అభ్యర్థిగా నిలబడడం ఆసక్తిగానే ఉన్నట్టు అనిపిస్తోంది. మోదీని ఎదుర్కోవడమే తన తొలి కర్తవ్యం అని..మిగతావి ఎలా జరిగితే అలా జరుగుతాయని అన్నారే తప్ప ఆ ప్రతిపాదనల్ని కొట్టిపారేయలేదు. నిజంగా ఆ పోటీకి అర్హుడే అని పార్టీ వర్గాలు కూడా గట్టిగానే చెబుతున్నాయి. ఏడాది కాలంలోనే పార్టీని తన గ్రిప్లో పెట్టుకోగలిగారు. సోనియా, రాహుల్, ప్రియాంక గాంధీలకు నమ్మిన బంటుగా ఉండడమే కాకుండా...మిగతా ప్రతిపక్షాలతో కమ్యూనికేషన్ని పెంచగలిగారు. వీటికి తోడు కర్ణాటక, తెలంగాణలో విజయం సాధించడం వెనక ఖర్గే పాత్ర తప్పకుండా ఉంది. రెండు చోట్లా మేనిఫెస్టోలు అంత బాగా ప్రజల్లోకి వెళ్లాయంటే అందుకు కారణం ఖర్గే. ఈ రెండు రాష్ట్రాల్లోనూ ఆయన వ్యూహాలు ఫలించాయి. కానీ ఉత్తరాదిలో మాత్రం ఈ స్ట్రాటెజీ వర్కౌట్ కాలేదు. రాజస్థాన్లో సచిన్ పైలట్, అశోక్ గహ్లోట్ మధ్య ఉన్న విభేదాలను ఆయన పూర్తి స్థాయిలో పరిష్కరించలేకపోయారన్న వాదనలూ ఉన్నాయి. అయితే..అంతకు ముందు కాంగ్రెస్ జనరల్ సెక్రటరీలు రణ్దీప్ సింగ్ సుర్జేవాలా, జైరాం రమేశ్ మధ్య ఉన్న వైరంతో పార్టీకి ఎలాంటి హాని కలగకుండా జాగ్రత్త పడడంలో మాత్రం సక్సెస్ అయ్యారు మల్లికార్జున్ ఖర్గే. అంతే కాదు. బీజేపీ ఎక్కడైతే బలహీనంగా ఉందో అక్కడ స్వింగ్ని తమ వైపు తిప్పుకోడంలో ఖర్గే సిద్ధహస్తుడు అన్న పేరుంది.
ఇక రాహుల్ గాంధీ చేపట్టనున్న భారత్ న్యాయ్ యాత్రనీ దగ్గరుండి పరిశీలించనున్నారు. ఇది కాంగ్రెస్ ఫేట్ని తప్పకుండా మారుస్తుందన్న ధీమాతో ఉన్నారాయన. కానీ...ఇండియా కూటమి చివరి వరకూ విడిపోకుండా కలిపి ఉంచే పెద్ద బాధ్యత ఖర్గేపైనే ఉంది. ఏ మాత్రం తేడా వచ్చినా అది పార్టీపైనే కాకుండా ఆయన నాయకత్వంపైనా ఇంపాక్ట్ చూపిస్తుంది. ఇప్పుడు అసలు సిసలు సవాల్...లోక్సభ ఎన్నికల్లో అభ్యర్థులను ఎంచుకోవడం. అలకలు, అసంతృప్తులు లేకుండా జాగ్రత్త పడడం కత్తిమీద సామే. ఈ ఫేజ్ని ఆయన ఎలా దాటుతారా అన్నదే చూడాల్సి ఉంది.

## తెలంగాణలో ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ విడుదల

హైదరాబాద్... తెలంగాణ శాసనమండలిలో ఖాళీ అయిన రెండు స్థానాలను భర్తీ చేయడానికి కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. ఇటీవల జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలతో రెండు స్థానాలు ఖాళీ అవడంతో వాటిని భర్తీ చేసేందుకు షెడ్యూల్ విడుదల చేశారు.
ఖాళీ అయిన రెండు ఎమ్మెల్సీ స్థానాల్లో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీలు ఉన్నారు. వీరిలో కడియం శ్రీహరి, పాడి కౌశిక్ రెడ్డిలు శాసన సభకు ఎన్నిక కావడంతో డిసెంబర్ 9వ తేదీన తమ ఎమ్మెల్సీ పదవులకు రాజీనామా చేశారు. వీరిద్దరికి 2027 నవంబర్ 30వ తేదీ వరకు శాసన మండలి గడువు ఉంది. వీటితో పాటు యూపీలో ఖాళీ అయిన ఒక స్థానానికి కూడా ఉప ఎన్నిక జరుగనుంది.
జనవరి 11వ తేదీన ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానుంది. జనవరి 18వ తేదీ వరకు నామినేషన్లను స్వీకరిస్తారు. 19వ తేదీ వరకు నామినేషన్ల పరిశీలన ఉంటుంది. నామినేషన్ల ఉపసంహారణకు జనవరి 22వ తేదీ వరకు గడువు ప్రకటించారు.
2024 జనవరి 29వ తేదీన ఎన్నికలు నిర్వహిస్తారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్ర నాలుగు గంటల వరకు పోలింగ్ జరుగు తుంది. అదే రోజు సాయంత్రం 5 గంటలకు ఓట్ల లెక్కిస్తారు. ఫిబ్రవరి 1 వ తేదీ లోగా ఎన్నికల ప్రక్రియ పూర్తి చేస్తారు.
ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎవరిని ఎంపిక చేస్తారనే దానిపై ఉత్కంఠ నెలకొని ఉంది. కాంగ్రెస్ పార్టీ తరవున రకరకాల పేర్లు ప్రచారంలో ఉన్నాయి. అయితే అభ్యర్థి ఎంపిక ఇప్పటికే పూర్తైందని రేవంత్ రెడ్డి సన్నిహిత వర్గాలు చెబుతున్నాయి. ఎన్నికల సమయంలో రేవంత్ రెడ్డి వెంట నడిచిన వారిలో మహబూబ్ నగర్ చెందిన వ్యక్తి పేరు ఖరారు కావొచ్చని తెలుస్తోంది. ఈ మేరకు ఇప్పటికే ముఖ్యమంత్రి నుంచి భరోసా లభించినటక్టు ప్రచారం జరుగుతోంది.




గత కొన్నేళ్లగా ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టడం, ప్రభుత్వ వ్యతిరేక ఉద్యమాల్లో కీలకంగా పాల్గొన్న సదరు వ్యక్తిని ఎంపిక చేసే అవకాశం ఉందని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి.

## త్రిశంకు స్వర్గంలో లబ్ధిదారులు

- కాంగ్రెస్ సర్కారు రాకతో మారిన సీన్
- కలెక్టర్లు మంజూరు చేసినా అందని గృహలక్ష్మీ పథకం

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: గృహలక్ష్మీ పథకం కింద మంజూరైన ఇళ్ల పరిస్థితిపై లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు. గత ప్రభుత్వం ఎంపికైన తమ పరిస్థితి ఏమిటని ప్రశ్నిస్తున్నారు. ప్రొసీడింగ్స్ వచ్చిన ఇళ్లకు గృహలక్ష్మీ కింద ఆర్థిక సహాయం అందుతుందా? మళ్లీ ఇందిరమ్మ పథకానికి దరఖాస్తు చేసుకోవాలా? ఈ సందేహాలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం స్పష్టత ఇచ్చింది. గృహలక్ష్మీ పథకం, ఆ పథకం కింద కలెక్టర్లు జారీ చేసిన శాంక్షన్ ఆర్డర్స్ రద్దు చేస్తూ ఆదేశాలిచ్చింది.కేసీఆర్ ప్రభుత్వం ఇల్లు లేని నిరుపేదలకు ఆత్మగౌరవంతో బతకాలని చెబుతూ డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పథకాన్ని తెచ్చారు. అయితే, ఆ పథకం లబ్ధిదారులందరికీ దక్కే పరిస్థితులు లేకపోవడంతో అసెంబ్లీ ఎన్నికల ముంగిట కొత్తగా గృహలక్ష్మీ పథకాన్ని ప్రకటించారు. ఇంటి స్థలం ఉన్నవారు ఈ పథకం కోసం దరఖాస్తు చేసుకుంటే ఇల్లు కట్టుకోవడానికి రూ. 3 లక్షల ఆర్థిక సహాయం చేస్తామని కేసీఆర్ ప్రభుత్వం ప్రకటించింది. గతేడాది జూన్, జులై మాసాల కాలంలో పెద్ద మొత్తంలో దరఖాస్తులు అందాయి. మీ సేవ, ఎమ్మార్వో, ఎంపీడీవో ఆఫీసుల చుట్టూ ఈ దరఖాస్తుల కోసం చక్కర్లు కొట్టారు. ప్రభుత్వం 4 లక్షల ఇళ్లను గృహలక్ష్మీ పథకం కింద అందజేయాలని మంజూరు చేసింది. వంద శాతం సబ్సిడీతో రూ. 3 లక్షలు లబ్ధిదారులకు అందించాలని నిర్ణయించింది. ఇందుకోసం లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ కూడా జరిగింది. జిల్లా కలెక్టర్లు 2,12,095 మంది లబ్ధిదారులకు ఆన్లైన్ పోర్టల్ ద్వారా జిల్లా కలెక్టర్లు




శాంక్షన్ ఆర్డర్లు కూడా జారీ చేశారు.ఇంతలో నవంబర్లో ఎన్నికలు వచ్చాయి. డిసెంబర్లో వెలువడిన ఫలితాల తర్వాత కేసీఆర్ ప్రభుత్వం గద్దె దిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా కొలువుదీరింది. దీంతో ఈ పథకం కొనసాగిస్తారా? లేక రద్దు చేస్తారా? అనే సందిగ్ధం ఏర్పడింది. అంతలోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు అందిస్తుందని ప్రకటించింది. మరి ప్రొసీడింగ్స్ కూడా వచ్చిన గృహలక్ష్మీ ఇళ్ల పరిస్థితి ఏమిటీ? అనే ఆందోళనకర సంశయం వెంటాడింది. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఈ అంశంపై నిర్ణయం తీసుకుంది. కీలక ఆదేశాలు జారీ చేసింది. ఆరు గ్యారంటీల కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం నిరుపేదలకు వారి సొంత స్థలంలో లేదా.. ప్రభుత్వమే ఇచ్చిన స్థలంలో ఇల్లు కట్టుకోవడానికి రూ. 5 లక్షల సహాయాన్ని అందించాలని నిర్ణయం తీసుకుందని పేర్కొంది. ఈ ఇందిరమ్మ ఇళ్ల పథకం కోసం.. గతంలో ప్రకటించిన గృహలక్ష్మీ పథకాన్ని నిలిపేయాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించింది. కలెక్టర్లు జారీ చేసిన మంజూరు పత్రాలనూ రద్దు చేయాలని స్పష్టం చేసింది. కాబట్టి, ఆ పథకం మార్గదర్శకాలు కూడా రద్దవుతాయని వివరించింది. తెలంగాణ స్టేట్ హౌజింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ అవసరమైన తదుపరి చర్యలను తీసుకుంటారని విడుదలైన ఆదేశాలు వెల్లడించాయి.

## అయ్యప్ప భక్తులకు టీఎస్ఆర్టీసీ గుడ్ న్యూస్..

తెలంగాణ బ్యూరోప్రతినిధి: అయ్యప్ప భక్తులకు గుడ్ న్యూస్ చెప్పింది తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ. అయ్యప్ప దర్శనానికి వెళ్లే భక్తుల కోసం ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసింది. ఈ మేరకు ప్రకటన విడుదల చేసింది టీఎస్ఆర్టీసీ. జనవరి 5వ తేదీ నుంచి ఈ సర్వీస్ మొదలవుతుందని తెలిపారు ఆర్టీసీ అధికారులు. ఆర్టీసీ ప్రకటన ప్రకారం.. శబరమల వెళ్లే బస్సు షెడ్యూల్ ఇలా ఉంది.
తొలి రోజు సాయంత్రం 3 గంటలకు ఎంజీబీఎస్ నుంచి బస్సు బయలుదేరుతుంది.
2వ రోజు సాయంత్రం 7.30 గంటలకు కాణిపాకం చేరుకుంటుంది. అక్కడ దర్శనం అనంతరం తిరిగి అదే రాత్రి 10.30 గంటలకు బయలుదేరుతుంది.
3వ రోజు ఉదయం 6.30 గంటలకు గురువాయూర్కు చేరుకుంటుంది. తిరిగి 12.30 గంటలకు బయలుదేరుతుంది.



4వ రోజు రాత్రి 11.20 గంటలకు ఎరుమెలి చేరుకుంటుంది. అక్కడ నుంచి ఉదయం 8.10 గంటలకు బయలుదేరుతుంది.
4వ రోజు ఉదయం 9.20 గంటలకు పంబ చేరుకుంటుంది. అక్కడి నుంచి మధ్యాహ్నం 1.30 గంటలకు బయలుదేరుతుంది.
5వ రోజు ఉదయం 5.20 గంటలకు తిరువనంతపురం చేరుకుంటుంది. తిరిగి 9.20 గంటలకు ప్రారంభమవుతుంది.
5వ రోజు సాయంత్రం 5.30 గంటలకు మధురై చేరుకుంటుంది. తిరిగి 11.20 గంటలకు బయలుదేరుతుంది.
6వ రోజు ఉదయం 7.30 గంటలకు అరుణాచలం చేరుకుంటుంది. అక్కడి నుంచి 3.30 గంటలకు తిరిగి బయలుదేరుతుంది.
6వ రోజు సాయంత్రం 6.10 గంటలకు కంచికి చేరుకుంటుంది. అక్కడి నుంచి మరుసటి రోజు ఉదయం 2.10 గంటలకు బయలుదేరుతుంది.
7వ రోజు ఉదయం 11.10 గంటలకు మహానందికి చేరుకుంటుంది. అక్కడి నుంచి సాయంత్రం 11.30 గంటలకు బయలుదేరుతుంది. అక్కడి నుంచి నేరుగా తిరిగి ఎంజీబీఎస్కు చేరుకుంటుందని ఆర్టీసీ పేర్కొంది.

**ఛార్జీలు ఈ విధంగా..**
హైదరాబాద్ నుంచి శబరమల వెళ్లే ప్రతి ప్రయాణికుడికి ఒక్కరికి రూ. 13,600 చొప్పున ఛార్జీ చెల్లించాల్సి ఉంటుంది. ఈ ప్యాకేజీలో భాగంగా బ్రేక్ఫాస్ట్, లంచ్, డిన్నర్ సౌకర్యం కూడా కల్పించనున్నారు. జనవరి 5వ తేదీన అంటే.. శుక్రవారం నాడు లహరి బస్సు ఎంజీబీఎస్ నుంచి బయలుదేరనుంది.

## నేను అవినీతికి పాల్పడలేదు.. ఈడీ సమన్లపై కేజ్రీవాల్



ఢిల్లీ : ఈడీ సమన్లు పంపడంపై ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ మరోసారి మండిపడ్డారు. తాను ఎలాంటి అవినీ తికి పాల్పడలేదని తెలిపారు. గురువారం ఆయన ఢిల్లీలో మాట్లాడుతూ.. బీజేపీ కక్షరాజకీయాలకు ఈడీని వాడుకుం టోంది. ఆమ్ ఆద్మీ పార్టీ నేతలు లోక్ సభ ఎన్నికల్లో ప్రచారం చేయకుండా ఆపాలని బీజేపీ చూస్తోంది. మద్యం కుంభకోణం కేసులో అవినీతి జరగలేదన్నది నిజం. బీజేపీ నన్ను అరెస్ట్ చేయాలని చూస్తోంది. నా పెద్ద ఆస్తి నిజాయతీ. దాన్ని తగ్గించాలని వారు అనుకుంటున్నారు. కానీ అలా ఎప్పటికీ చేయలేరు. నాకు పంపిన సమన్లు చట్ట విరుద్ధమని లాయర్లు నాకు చెప్పారు. విచారణ పేరుతో నన్ను ఇబ్బందిపెట్టి లోక్ సభ ఎన్నికల్లో ప్రచారం నిర్వహించకుండా చేయాలని బీజేపీ లక్ష్యంగా పెట్టుకుంది అని అన్నారు. లిక్కర్ స్కాంలో కేజ్రీవాల్ ని ఈడీ ఇవాళ అరెస్టు చేస్తుందని ఆప్ నేతలు ఆరోపిస్తున్న క్రమంలో కేజ్రీవాల్ ఈ కామెంట్లు చేశారు. ఇప్పటికే ఈడీ ఇచ్చిన 3 సమన్లను కేజ్రీ దాటవేశారు. ఇదిలావుండగా, లోక్సభ ఎన్నికల దృుఎష్ట్యా కేజ్రీవాల్ శనివారం గుజరాత్లో మూడు రోజుల పర్యటనకు బయలుదేరి వెళ్లనున్నట్లు తెలుస్తోంది.

## ఉచిత విద్యుత్ పథకం కొనసాగుతుంది




తెలంగాణ బ్యూరోప్రతినిధిః గత ప్రభుత్వం కొంద రికి ఇస్తోన్న ఉచిత విద్యుత్ పథకం కొనసాగుతుం దని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం 2021-22 ఆర్థిక సంవత్సరం నుంచి లాండ్రీలు, ధోబీ ఘాట్లు, సెలూన్లకు 250 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేస్తుందని గుర్తు చేశారు. వీటికి ఉచిత విద్యుత్ కొనసాగుతుందని... ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. విద్యుత్ అధికారులు లాండ్రీలు, ధోబీ ఘాట్లు, సెలూన్లకు విద్యుత్ను కట్ చేయరని స్పష్టం చేశారు. రజక, నాయీ బ్రాహ్మణుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు.

## విరాళాల్లో బీజేపీ ఫస్ట్, బీఆర్ఎస్ సెకండ్..

ఢిల్లీ: కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీకి 2022-23 సంవత్సరానికిగానూ అత్యధిక విరాళాలు సమకూరాయి. రెండో స్థానంలో తెలంగాణకు చెందిన ప్రధాన ప్రతిపక్ష పార్టీ బీఆర్ఎస్ ఉంది. అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ నివేదిక ప్రకారం.. బీజేపీకి 2022-23లో అత్యధికంగా విరాళాలు వచ్చాయి. ఆ పార్టీకి రూ.259 కోట్ల సమకూరాయి. తరువాత తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ కు దాదావు 24.56 శాతం విరాళాలు వచ్చాయి. అంటే అక్షరాలా రూ.90 కోట్లు.
రెండు పార్టీలకే అత్యధికంగా విరాళాలు వచ్చినట్లు ఏడీఆర్ స్పష్టం చేసింది. ఆంధ్రప్రదేశ్ లో అధికారంలో ఉన్న వైసీపీ, ఢిల్లీకి చెందిన ఆప్, కాంగ్రెస్ పార్టీలు అన్ని కలిపి రూ.17.40 కోట్లు అందుకున్నాయి. వైసీపీ రూ.16 కోట్లు, ఆప్ రూ.90 లక్షలు, కాంగ్రెస్ రూ.50 లక్షలను విరాళంగా పొందింది. ఎలక్టోరల్ ట్రస్టుల నుంచి రాజకీయ పార్టీలకు అందిన విరాళాల్లో 70 శాతానికిపైగా బీజేపీకే చేరాయి. మొత్తంగా రూ.363 కోట్లకుపైగా విరాళాల రూపంలో అందినట్లు తెలుస్తోంది. 40 కార్పొరేట్, బిజినెస్ సంస్థలు విరాళాలు ఇచ్చిన లిస్టులో ఉన్నాయి.

## కేసీఆర్ను జగన్ కలవడంపై నారాయణ ఘాటు వ్యాఖ్యలు

తెలంగాణ బ్యూరోప్రతినిధి: మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ను ఏపీ సీఎం జగన్ కలవడంపై సీపీఐ నేత నారాయణ హాట్ కామెంట్స్ చేశారు. ఓట్ల కోసమే మాజీ సీఎం కేసీఆర్ను జగన్ కలిశారని



విమర్శలు గుప్పించారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. ఇంట్లో కుంపటి వ్యాఖ్యలు చేసి.. జగన్ తన ఓటమిని ఒప్పుకు న్నారన్నారు. తన్ ఇంట్లో తానే జగన్ గొడవ సృష్టించుకుని ఇతరులను నిందిస్తున్నారన్నారు. చెల్లిని, బాబాయ్ను దూరం చేసుకున్నారని.. అధికారానికి కూడా దూరమవుతారని వ్యాఖ్యలు చేశారు. జగన్లో మెదటసారి ఓటమి భయం కన్పిస్తుందని.. అందుకే చంద్ర బాబుపై ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. ఎన్నికల్లో సాయం కోసమే జగన్.. కేసీఆర్ దగ్గరకి వచ్చారన్నారు. కేసీఆర్ను అసెంబ్లీ ఎన్నికల్లో గెలిపించాలని ప్రయత్నించి జగన్ విఫ లమయ్యారన్నారు. పోలింగ్ రోజు నాగార్జునసాగర్లో లేని గొడవ సృఎష్టించి జగన్ విఫల మయ్యారని అన్నారు. పొత్తు పేరుతో చంద్రబాబును బీజేపీ నష్టపరచాలని చూస్తోందని అన్నారు. తమను ప్రశ్నించిన వారిని కేంద్రం 17ఏ పేరుతో బెదిరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు, జగన్ను కూడా 17ఏతో బీజేపీ భయపెట్టిస్తోందని నారాయణ వ్యాఖ్యలు చేశా.

## అద్దె బస్సు ఓనర్లతో చర్చలు సఫలం

తెలంగాణ బ్యూరోప్రతినిధి: బస్ భవన్లో అద్దె బస్సు ఓనర్లతో సమావేశం ముగిసింది. అద్దె బస్సు ఓనర్ల తో చర్చలు సఫలమయ్యాయి. టీఎస్ఆర్టీసీ ఎండీ సజ్జనార్ మాట్లాడుతూ.. ఆర్టీసీ అద్దె బస్సు ఓనర్లు కొన్ని సమస్యలను తమ దృష్టికి తీసుకొచ్చారన్నారు. ఒక వారం రోజుల్లో వారి సమస్యల పరిష్కారిస్తామన్నారు. సమస్యల పరిష్కారం కోసం ఒక కమిటి వేస్తామన్నారు. రేపటి నుంచి యథావిధిగా అద్దె బస్సులు నడుస్తాయని సజ్జనార్ అన్నారు. రేపటి నుంచి ఎలాంటి సమ్మె ఉండబోదన్నారు. సంక్రాంతికి కూడా ఫ్రీ బస్ సర్వీస్ ఉంటుందన్నారు. సంక్రాంతికి స్పెషల్ బస్సులను కూడా తిప్పుతాం. సమస్యల పరిష్కారం కోసం ఎండీ సజ్జనార్ను కలిశాం. 5 సమస్యలను సజ్జ నార్కి విన్నవించాం. ఎండీ సానుకూలంగా స్పందిం చారు. ఈ నెల 10 వ తేదీలోపల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. దీంతో రేపటి నుంచి తలపెట్టిన సమ్మెను విరమించుకుంటున్నాము అని ఆర్టీసీ అద్దె బస్సు యాజమాన్యం తెలిపింది.

## రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్తో కలిసి పని చేస్తాం : కూనంనేని

తెలంగాణ బ్యూరోప్రతినిధిః రానున్న లోక్ సభ ఎన్నికల్లో సీపీఐకి ఒక సీటును కేటాయించాలని తాము కాంగ్రెస్ పార్టీని కోరుతున్నామని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు తెలిపారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... కార్మిక సంఘాలలో తాము బలంగా ఉన్నామని తెలిపారు. కానీ ఆ బలానికి అనుకూలంగా ఓటు మాత్రం రావడం లేదని వాపోయారు. పార్టీని మరింతగా పెంచుకోవాలన్నారు. రానున్న లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీతో కలిసి పని చేస్తామని... ఆ పార్టీ కూడా ఇచ్చిపుచ్చుకునే ధోరణితో ఉండాలని సూచించారు. ఇచ్చిపుచ్చుకునే ధోరణిలో భాగంగా తమకు ఒక సీటును కేటాయించాలని కోరారు. తాము నల్గొండ, భువనగిరి, పెద్దపల్లి, ఖమ్మం, వరంగల్ పార్లమెంట్ స్థానాలలో ఒకదానిని అడుగుతున్నామన్నారు. ఈ నియోజకవర్గాలలో తమకు మంచి బలం ఉందన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలపై కూనంనేని స్పందిస్తూ... ప్రభుత్వానికి కొంత సమయం ఇవ్వాల్సి ఉందన్నారు. వివిధ అంశాలపై ఆరు నెలల గడువు ఇచ్చి తాము ప్రభుత్వాన్ని నిలదీస్తామని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ తాము ఎంతో చేసినట్లుగా చెబుతోందని... కానీ పేపర్ వర్క్ తప్ప ప్రాక్టికల్గా ఏమీ కనిపించడం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి కనీసం నెల రోజులు కూడా కాలేదని.. కానీ బీఆర్ఎస్ తొందరపడి ఒక కోయిల ముందే కూసింది అన్న చందంగా మాట్లాడుతోందన్నారు. అధికార మార్పిడిని బీఆర్ఎస్ జీర్ణించుకోవడం లేదన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడాన్ని అంగీకరించలేకపోతోందని విమర్శించారు.

## ఏ బాధ్యత అప్పగించినా శక్తివంచన లేకుండా పనిచేస్తా : షర్మిల



విజయవాడ, సూర్య ప్రధాన ప్రతినిధి : వైతెపాను కాంగ్రెస్లో విలీనం చేయడం సంతోషంగా ఉందని వైఎస్ షర్మిల అన్నారు. ఇవాళ్టి నుంచి కాంగ్రెస్లో వైతెపా ఒక భాగమని చెప్పారు. కాంగ్రెస్లో చేరిన అనంతరం ఆమె మాట్లాడారు. వైఎస్సార్ తన జీవితమంతా కాంగ్రెస్ పార్టీ కోసమే పనిచేశారు. మా నాన్న అడుగుజాడల్లోనే నడుస్తున్నా. దేశంలో అతిపెద్ద లౌకిక పార్టీ కాంగ్రెస్. కేసీఆర్ వ్యతిరేక ఓటు చీలకూడదనే తెలంగాణ ఎన్నికల్లో వైతెపా పోటీ చేయలేదు. రాహుల్గాంధీని ప్రధానిగా చూడటం మా నాన్న కల. అది నెరవేర్చడానికి మనస్ఫూర్తిగా పనిచేస్తాను. పార్టీ ఏ బాధ్యత ఇచ్చినా శక్తివంచన లేకుండా కృాఎషిచేస్తా అని షర్మిల అన్నారు. కాంగ్రెస్లో షర్మిల చేరిన నేపథ్యంలో ఆమెకు పార్టీ ఏ బాధ్యతలు అప్పగిస్తుందనేది ఆసక్తికరంగా మారింది. ఏఐసీసీలో పదవి ఇస్తారా? ఏపీ కాంగ్రెస్ బాధ్యతలు అప్పగిస్తారా? జోరుగా ఊహాగానాలు కొనసాగుతున్నాయి.

**జగన్ ఏం మాట్లాడారో తనకు తెలియదు : వైఎస్ షర్మిల**

కుటుంబాల మధ్య చిచ్చు పెట్టేందుకు, కుటుంబాలను చీల్చి రాజకీయాలు చేసేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారంటూ సీఎం జగన్ చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ నాయకురాలు వైఎస్ షర్మిల స్పందించారు. కాసేపటి క్రితం రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గేల సమక్షంలో ఆమె కాంగ్రెస్ లో చేరారు. వైఎస్సార్టీపీని కాంగ్రెస్ లో విలీనం చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతుండగా జగన్ వ్యాఖ్యలపై స్పందించాలని మీడియా ప్రతినిధులు కోరారు. దీనిపై ఆమె స్పందిస్తూ కుటుంబంలో చిచ్చు గురించి జగన్ ఏం మాట్లాడారో తనకు తెలియదని చెప్పారు. కాంగ్రెస్ పార్టీలో చేరడం సంతోషంగా ఉందని అన్నారు. పార్టీ హైకమాండ్ తనకు ఇంకా బాధ్యతలను అప్పజెప్పలేదని, ఆంధ్ర అయినా, అండమాన్ అయినా ఎక్కడ బాధ్యతలను అప్పగించినా పార్టీ విజయం కోసం పని చేస్తానని చెప్పారు.

# ఎన్నికలను అత్యంత పారదర్శకంగా నిర్వహించాలి

- వచ్చేసాధారణ ఎన్నికలు పటిష్ఠ నిర్వహణపై ఇప్పటి నుండే కార్యాచారణ సిద్ధం చేయండి
- మూడు నాలుగేళ్ళ సర్వీసు పూర్తి చేసుకున్న అధికారుల బదిలీ
- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్.జవహర్ రెడ్డి



వెలగపూడి, సూర్య ప్రధాన ప్రతినిధి : రానున్నసాధారణ ఎన్నికలను పటిష్టంగా సక్రమంగా నిర్వహించేందుకు వీలుగా సంబంధిత శాఖలు ఇప్పటి నుండే తగిన కార్యాచరణను సిద్ధం చేసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్.జవహర్ రెడ్డి ఆదేశించారు.రానున్నఎన్నికల సన్నద్ధతపై గురువారం వెలగపూడి రాష్ట్ర సచివాలయంలో ఆయన అధికారులతో సమీక్షించారు.ఈ సమావేశంలో ముఖ్యంగా రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు సహా ఎన్నికల విధులతో నేరుగా సంబంధం ఉన్నవివిధ అధికారుల ఖాళీల భర్తీతో పాటు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయం, జిల్లా ఎన్నికల అధికారుల కార్యాలయాల్లో అవసరమైన సిబ్బంది కేటాయింపు అంశాలపై సిఈఓ ముఖేష్ కుమార్ మీనాతో సిఎస్ జవహర్ రెడ్డి చర్చించారు.ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలను పంపాలని స్పష్టం చేశారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎన్నికల విధుల నిర్వహణతో సంబంధం ఉండి ఒకే ప్రాంతంలో మూడు నాలుగేళ్ళ సర్వీసు పూర్తి చేసుకున్న అధికారుల తప్పనిసరి బదిలీ, కొత్తవారికి పోస్టింగులు వంటి వాటిపై కూడా వెంటనే తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జవహర్ రెడ్డి పేర్కొన్నారు. పోలింగ్ కేంద్రాల వారీగా ఉండాల్సిన కనీస సౌకర్యాలకు సంబంధించిన అంశాలపై ఆయన సిఇఓ ఇతర అధికారులతో సమీక్షించారు. రానున్నఎన్నికల్లో డబ్బు, మద్యం వంటివి అక్రమ రవాణా నియంత్రణకు సంబంధిత శాఖల అధికారులు, సిబ్బందితో కూడిన అంతర్ రాష్ట్ర సరిహద్దుల్లో పటిష్టమైన ఇంటిగ్రేటెడ్ చెక్కు పోస్టులను ఏర్పాటు చేయాల్సి ఉందని అందుకు సంబంధించి తీసుకోవాల్సిన చర్యలపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్.జవహర్ రెడ్డి సమీక్షించారు. సరిహద్దు నిఘా అంశాలకు సంబంధించి ముఖ్యంగా ఎపి,ఒడిస్సా రాష్ట్ర అధికారులతో త్వరలో ఒక సమన్వయ సమావేశం నిర్వహించాలని, దీనిపై ఒడిస్సా సిఎస్ తో తాను మాట్లాడతానని చెప్పారు. రానున్నసాధారణ ఎన్నికల నిర్వహణపై ముఖ్యంగా పోలీస్, రెవెన్యూ, ఎక్సైజ్, వాణిజ్య పన్నులు, రవాణా, ఆర్ అండ్బి, పంచాయతీ రాజ్ ,విద్యా, మున్సిపల్ తదితర శాఖలు ఇప్పటి నుండే తగిన కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని సిఎస్ జవహర్ రెడ్డి ఆదేశించారు. ఎన్నికలను అత్యంత పారదర్శకంగా సజావుగా సకాలంలో నిర్వహించాల్సిన ప్రక్రియని కావున ప్రతి ఒక్కరూ అత్యంత బాధ్యతా యుతంగా పనిచేయాల్సి ఉంటుందని ఆదిశగా సంబంధిత శాఖలన్నీతగిన సన్నాహక కసరత్తును మొదలు పెట్టాలని సిఎస్ జవహర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేశ్ కుమార్ మీనా మాట్లాడుతూ ఎన్నికల సన్నాహక ఏర్పాట్లపై సమీక్షకు కేంద్ర ఎన్నికల సంఘం రెండు రోజుల పర్యటన నిమిత్తం ఈనెల 9వ తేదీన రాష్ట్రానికి రానుందని తెలిపారు. 10న విజయవాడలో సిఎస్,డిజిపి,సిఇఓ సహా ఎక్సైజ్, వాణిజ్య పన్నులు, ఆర్ అండ్ బి , అటవీ, విద్యా తదితర శాఖల ఉన్నతాధికారులతో సమీక్ష చేయనున్నారని వివరించారు. రాష్ట్రంలో 46వేల 165 పోలింగ్ కేంద్రాలున్నాయని వాటిలో ఉండాల్సిన కనీస సౌకర్యాలు గురించి తీసుకోవాల్సిన అంశాలపై సిఎస్ దృఎష్టికి తీసుకువచ్చి వీటిపై జిల్లా ఎన్నికల అధికారులైన జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేయాల్సి ఉందని సిఎస్ కు చెప్పారు. వివిధ పోలింగ్ కేంద్రాల్లో విభిన్నప్రతిభావంతులకు ఏర్పాటు చేయాల్సిన సౌకర్యాలపై కూడా జిల్లా ఎన్నికల అధికారులకు ఆదేశాలు ఇవ్వాల్సి ఉందన్నారు.రాష్ట్ర ఎన్నికల కార్యాలయం, జిల్లా ఎన్నికల అధికారుల కార్యాలయాల్లో ఎన్నికల విధుల నిర్వహణకు అవసరమైన సిబ్బందిని డివ్యుటేషన్ పై నియమించాల్సి ఉందని సిఇఓ చెప్పగా వెంటనే తగిన ప్రతిపాదనలు పంపాలని సిఎస్ జవహర్ రెడ్డి సూచించారు.ఎన్నికల నిర్వహణకు సంబంధించి వివిధ లాజిస్టిక్ ఏర్పాట్లు, మెన్ అండ్ మెటీరియల్, కోవిడ్ ప్రోటోకాల్ నిబంధనలు అమలు తదితర అంశాలపై సమావేశంలో చర్చించారు. రాష్ట్ర ఎన్ఫోర్సుమెంట్ డైరెక్టర్ యం.రవి ప్రకాశ్ మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రంలో అంతర్ రాష్ట్ర సరిహద్దుల్లో 29 ఇంటిగ్రేటెడ్ చెక్కు పోస్టులున్నాయని వాటిని పటిష్టంగా నిర్వహించడం ద్వారా డబ్బు, మద్యం, గంజాయి ఇతర మత్తు పదార్థాల అక్రమ రవాణా నివారణకు చర్యలు తీసుకోవడం జరుగుతోందని తెలిపారు. వీటితో పాటు రాష్ట్రంలో 76 పోలీస్ చెక్కు పోస్టులు,14 అటవీ చెక్కు పోస్టులున్నాయని వీటన్నిటి ద్వారా నిఘాను మరింత ముమ్మరం చేయడం జరుగుతుందని చెప్పారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్.ఎస్ రావత్, చీఫ్ కమీషనర్ ఆఫ్ స్టేట్ టాక్స్ గిరిజా శంకర్, అదనపు పిసిసిఎఫ్ విజిలెన్స్ గోపీనాథ్, స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో డైరెక్టర్ యం.రవి ప్రకాశ్, రవాణా శాఖ కమీషనర్ మణీశ్ కుమార్ ఎస్ఎల్బిసి కన్వీనర్ తదితర అధికారులు పాల్గొన్నారు. ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు బి.రాజశేఖర్, రజత్ భార్గవ, ముఖ్య కార్యదర్శి శ్యామలరావు, కమీషనర్ స్కూల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కె.భాస్కర్, సిడిఎంఏ కోటేశ్వరరావు తదితరులు వర్చువల్ గా పాల్గొన్నారు.

### ఉద్యోగుల సమస్యల పట్ల
## ప్రభుత్వం సానుకూలం

- రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి
- సజ్జల రామకృష్ణారెడ్డిని కలిసిన ఆంధ్ర ప్రదేశ్ రెవెన్యూ టైపిస్ట్ కం కంప్యూటర్ ఆపరేటర్ల సంఘం నేతలు

గుంటూరు, సూర్య ప్రధాన ప్రతినిధి : ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఎప్పుడూ సానుకూలంగా ఉంటుందని రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య సలహాదారు సజ్జల రామకృాఎష్ణారెడ్డి అన్నారు. ఆంధ్ర ప్రదేశ్ రెవెన్యూ టైపిస్ట్ కం కంప్యూటర్ ఆపరేటర్లు సంఘం నేతలు గురువారం ఆయనను కలిశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ టైపిస్ట్ కమ్ కంప్యూటర్ ఆపరేటర్లు సంఘం- 2024 క్యాలెండర్ ను ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృాఎష్ణారెడ్డి ఆవిష్కరించారు. ఈ మేరకు గురువారం తాడేపల్లి క్యాంపు కార్యాలయులో ముఖ్య సలహాదారు సజ్జల రామకృాఎష్ణారెడ్డిని ఆంధ్ర ప్రదేశ్ రెవెన్యూ టైపిస్ట్ కమ్ కంప్యూటర్ ఆపరేటర్లు సంఘం రాష్ట్ర అధ్యక్షులు జ్యోతుల సూరిబాబు, తదితర నేతలు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ రెవెన్యూ జేఏసీ చైర్మన్ విఎస్ దివాకర్, ప్రధాన కార్యదర్శి సురేంద్ర, కోశాధికారి బి.లక్ష్మీదేవి, ఉపాధ్యక్షులు వెంకటేష్, కార్యనిర్వాహక కార్యదర్శి ఎ. రాజేశ్వరి, ఇ.సి మెంబర్ జి.శ్రీనివాసుల రెడ్డి ఇతర రాష్ట్ర నాయకులు, జిల్లాల నాయకులు, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## వైఎస్ షర్మిల చేరికతో కాంగ్రెస్కు బలం

**ఏపీ పీసీసీ చీఫ్ గిడుగు రుద్రరాజు**



విజయవాడ, సూర్య ప్రధాన ప్రతినిధి : వైఎస్ షర్మిల కాంగ్రెస్ పార్టీలో చేరడంపై ఏపీపీసీసీ చీఫ్ గిడుగు రుద్రరాజు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీలోని ఏఐసీసీ కార్యాలయంలో గురువారం ఏపీ కాంగ్రెస్ నేతలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో ప్రధానంగా 2024 లోక్సభ ఎన్నికలు, భారత్ న్యాయ యాత్రపై ఈ సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా రుదర్రాజు మాట్లాడుతూ షర్మిల చేరిక కాంగ్రెస్ పార్టీకి బలం ఇస్తుంది. షర్మిల చేరికను కాంగ్రెస్ నేతలు అందరూ స్వాగతించారని గిడుగు రుద్రరాజు పేర్కొన్నారు. షర్మిల అందుకే కాంగ్రెస్లో చేరారు : షర్మిలకు ఎలాంటి బాధ్యతలు ఇస్తారనేది అధిష్ఠాన నిర్ణయం. పార్టీని బలోపేతం చేసేందుకు వివిధ పార్టీల్లోని నేతలు, కార్యకర్తలు, మాజీ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు. సంస్థ గతంగా పార్టీని బలోపేతం చేసినందుకు త్వరలో ఇన్చార్జితో రాష్ట్రంలో రివ్యూ సమావేశం ఏర్పాటు చేస్తాం. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేసేం దుకు షర్మిల కాంగ్రెస్ పార్టీలో చేరారు. షర్మిలతో సహా అందరం కలిసి కాంగ్రెస్ పార్టీ కోసం టీంగా పని చేస్తాం. హై కమాండ్ ఏ నిర్ణయం తీసుకున్నా దానికి కట్టుబడి ఉంటాను. పార్టీ కోసం పదవిని వదులుకునేందుకు సిద్ధంగా ఉన్నాను. ఏపీలో జగన్మోహన్రెడ్డిని కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ఓడించ డమే మా లక్ష్యం. గాంధీ కుటుంబం త్యాగం ముందు నా త్యాగం లెక్క కాదు. నిబద్ధతగల కార్యకర్తగా పార్టీ కోసం పని చేశానని గిడుగు రుద్రరాజు పేర్కొన్నారు.

# భారత్ ఘన విజయం

## కెప్టెన్గా చరిత్ర సృష్టించిన రోహిత్!




టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ అరుదైన ఘనతను అందుకున్నాడు. కేప్టౌన్ వేదికగా టెస్ట్ మ్యాచ్ గెలిచిన తొలి ఆసియా కెప్టెన్గా.. భారత సారథిగా చరిత్రకెక్కాడు. సౌతాఫ్రికాతో కేప్టౌన్ వేదికగా జరిగిన రెండో టెస్టో టీమిండియా 7 వికెట్ల తేడాతో గెలుపొందింది. ఈ ఫలితంతో రోహిత్ శర్మ.. కెప్టెన్గా పలు రికార్డులను తన ఖాతాలో వేసుకున్నాడు.కేప్ వేదికగా భారత్కు ఇదే తొలి టెస్ట్ విజయం. గతంలో భారత్ ఇక్కడ విజయం సాధించలేదు. భారత జట్టే కాదు మరే ఆసియా టీమ్ కూడా కేప్టౌన్ గడ్డపై టెస్ట్ విజయాన్ని అందుకోలేదు. దాంతో కెప్టెన్గా రోహిత్ శర్మ చరిత్రకెక్కాడు.అంతేకాకుండా సౌతాఫ్రికా గడ్డపై టెస్ట్ సిరీస్ సమం చేసిన రెండో భారత కెప్టెన్గా కూడా రోహిత్ శర్మ రికార్డు సాధించాడు. మహేంద్ర సింగ్ ధోనీ తర్వాత సఫారీ గడ్డపై టెస్ట్ సిరీస్ సమం చేసిన భారత కెప్టెన్గా రోహిత్ శర్మ నిలిచాడు.సఫారీ గడ్డపై 2006లో తొలి విజయాన్ని అందుకున్న టీమిండియా.. ఇప్పటి వరకు ఐదు మ్యాచ్లు మాత్రమే గెలుపొందింది. కేప్టౌన్లో టెస్ట్ గెలిచిన తొలి ఆసియా టీమ్గా కూడా టీమిండియా చరిత్రకెక్కింది.

సౌతాఫ్రికా గడ్డపై టీమిండియా విజయాలు:
2006లో జోహన్నెస్బర్గ్ వేదికగా 123 పరుగులతో గెలువు
2010లో డర్బన్ వేదికగా 87 పరుగులతో విజయం
2018లో జోహన్నెస్బర్గ్ వేదికగా 63 పరుగులతో గెలువు
2021లో సెంచూరియన్ వేదికగా 113 పరుగులతో విజయం
2024లో కేప్టౌన్ వేదికగా 7 వికెట్లతో గెలువు.

ఒకటిన్నర రోజు ముగిసిన ఈ మ్యాచ్లో టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్ చేసిన సౌతాఫ్రికా 23.2 ఓవర్లలో 55 పరుగులకు కుప్పకూలింది. మహమ్మద్ సిరాజ్(6/15) ఆరు వికెట్లతో సఫారీ టీమ్ పతనాన్ని శాసించగా... జస్ప్రీత్ బుమ్రా(2/25), ముఖేష్ కుమార్(2/0) రెండేసి వికెట్లతో రాణించారు. అనంతరం టీమిండియా తొలి ఇన్నింగ్స్లో 153 పరుగులకు కుప్పకూలింది. ఓ దశలో 153/4 స్కోర్తో పటిష్టంగా కనిపించిన టీమిండియా.. అనంతరం 11 బంతుల వ్యవధిలో ఒక్క పరుగు కూడా జోడించకుండా చివరి 6 వికెట్లు కోల్పోయింది.భారత బ్యాటర్లలో విరాట్ కోహ్లీ(59 బంతుల్లో 6 ఫోర్లు, సిక్స్తో 46), శుభ్మన్ గిల్(55 బంతుల్లో 5 ఫోర్లతో 36), రోహిత్ శర్మ(50 బంతుల్లో 7 ఫోర్లతో 39)మాత్రమే రాణించారు. సఫారీ బౌలర్లలో కగిసో రబడా(3/38), లుంగి ఎంగిడి(3/30), నండ్రే బర్గర్(3/42) మూడేసి వికెట్లతో భారత్ పతనాన్ని శాసించారు. సౌతాఫ్రికా రెండో ఇన్నింగ్స్లో 36.5 ఓవర్లలో 176 పరుగులకు కుప్పకూలింది. జస్ప్రీత్ బుమ్రా(6/61) ఆరు వికెట్లతో సౌతాఫ్రికా పతనాన్ని శాసించాడు. ఎయిడెన్ మార్క్రమ్(103 బంతుల్లో 17 ఫోర్లు, 2 సిక్సర్లతో 106) సెంచరీతో చెలరేగగా.. మిగతా బ్యాటర్లు దారుణంగా విఫలమయ్యారు. భారత బౌలర్లలో బుమ్రాకు తోడుగా ముఖేష్ కుమార్ రెండు వికెట్లు తీయగా.. మహమ్మద్ సిరాజ్, ప్రసిధ్ కృాఎష్ణ తలో వికెట్ తీసారు. 79 పరుగుల లక్ష్యంతో రెండో ఇన్నింగ్స్ బరిలోకి దిగిన టీమిండియా 12 ఓవర్లలో 3 వికెట్లకు 80 పరుగులు చేసి గెలుపొందింది. సౌతాఫ్రికాతో జరిగిన రెండో టెస్టో టీమిండియా ఘన విజయం సాధించింది. 79 పరుగుల స్వల్ప లక్ష్యంతో బరిలోకి దిగిన టీమిండియా 12 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి 80 పరుగులు చేసి సునాయస విజయాన్ని అందుకుంది. ఒకటిన్నర రోజులోనే ముగిసిన ఈ మ్యాచ్ సరికొత్త రికార్డును నమోదు చేసింది. టెస్ట్ క్రికెట్ చరిత్రలోనే అతి తక్కువ ఓవర్లలో ఫలితం తేలిన మ్యాచ్గా భారత్ వర్సెస్ సౌతాఫ్రికా రెండో టెస్ట్ నిలిచింది. 107 ఓవర్లలోనే ఈ మ్యాచ్ ఫలితం తేలింది. అతి తక్కువ బంతులు బౌలింగ్ చేసిన టెస్ట్ మ్యాచ్గా కూడా చరిత్రకెక్కింది. ఈ క్రమంలో 92 ఏళ్ల రికార్డును ఈ మ్యాచ్ బ్రేక్ చేసింది.1932లో మెల్బోర్న్ వేదికగా ఆస్ట్రేలియా వర్సెస్ సౌతాఫ్రికా మ్యాచ్ 656(109.3 ఓవర్లు) బంతుల్లోనే ముగిసింది. ఇప్పటి వరకు ఇదే రికార్డుగా ఉండగా.. తాజా భారత్ వర్సెస్ సౌతాఫ్రికా టెస్ట్ మ్యాచ్ అధిగమించింది.ఈ మ్యాచ్ ఫలితం 107 ఓవర్ల( 642 బంతులు)లోనే తేలింది.

అతి తక్కువ బంతుల్లో ఫలితం తేలిన మ్యాచ్లు
642- సౌతాఫ్రికా వర్సెస్ ఇండియా, కేప్టౌన్, 2024
656- ఆస్ట్రేలియా వర్సెస్ సౌతాఫ్రికా, మెల్బోర్న్, 1932
672- వెస్టిండీస్ వర్సెస్ ఇంగ్లండ్, బ్రిడ్జ్టౌన్, 1935
788- ఇంగ్లండ్ వర్సెస్ ఆస్ట్రేలియా, మాంచెస్టర్, 1888
792- ఇంగ్లండ్ వర్సెస్ ఆస్ట్రేలియా, లార్డ్స్, 1888

### సిరాజ్ సంచలనానికి..
## నయా భారత్కు అతడే కారణం



కేప్టౌన్లో వికెట్ల మోత మోగింది. భారత్-దక్షిణాఫ్రికా మధ్య జరుగుతున్న రెండో టెస్టులో తొలి రోజు ఆటలో ఏకంగా 23 వికెట్లు పడ్డాయి. టెస్టులో తొలి రోజు 23 వికెట్లు పడటం 122 ఏళ్లలో ఇదే తొలిసారి. తొలుత బ్యాటింగ్ చేసిన దక్షిణాఫ్రికా సిరాజ్ (6/15) ధాటికి తొలి ఇన్నింగ్స్లో 55 పరుగులకే కుప్పకూలింది. అనంతరం బ్యాటింగ్కు వచ్చిన భారత్ మొదటి ఇన్నింగ్స్లో 153 పరుగులకు ఆలౌటైంది. 153/4తో మెరుగైన స్థితిలోనే ఉన్న టీమిండియా అనూహ్యంగా 153 పరుగులకే ఆలౌటైంది. టాప్ స్కోరర్గా విరాట్ కోహ్లి (46) నిలిచాడు.ఆ తర్వాత రెండో ఇన్నింగ్స్ ఆరంభించిన సౌతాఫ్రికా తొలి రోజు ఆట ముగిసేసరికి 62 పరుగులకు మూడు వికెట్లు కోల్పోయింది. భారత్ కంటే 36 పరుగుల వెనుకంజలో సౌతాఫ్రికా ఉంది. క్రీజులో మార్క్రమ్ (36), బెడింగ్హమ్ (7) ఉన్నారు. ముకేశ్ కుమార్ రెండు వికెట్లు, బుమ్రా ఒక వికెట్ తీశారు.అయితే భారత్ బౌలర్ల సంచలన ప్రదర్శనను దిగ్గజ క్రికెటర్ సునీల్ గవాస్కర్ కొనియాడాడు. టీమిండియా పేసర్లు ఈ స్థాయిలో సత్తాచాటడానికి కారణం కపిల్ దేవ్ అని పేర్కొన్నాడు. "కపిల్ దేవ్కు థ్యాంక్స్ చెప్పాలి. భారత్లో స్పిన్ బౌలర్లే ఉండాలనే ఆలోచనను కపిల్ మార్చాడు. సౌతాఫ్రికా, ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ దేశాల్లో కొత్త బంతితో చెలరేగే బౌలర్లకు అతడు మార్గనిర్దేశకంగా నిలిచాడు. ఫాస్ట్ బౌలర్లను ప్రోత్సహించాడు""అంతేగాక గత 10-12 ఏళ్లలో ఎంతో మంది భారత్ పేసర్లు వెలుగులోకి వచ్చారు. దానికి కారణమైన ఐపీఎల్కు కూడా థ్యాంక్స్ చెప్పాలి. క్రికెట్ ప్రపంచం అసూయ పడేలా మన దగ్గర ఫాస్ట్ బౌలర్ల బెంచ్ సామర్థ్యం ఉంది. లెఫ్ట్, రైట్ హ్యాండర్లో ఎంతో మంది నాణ్యమైన బౌలర్లు ఉన్నారు. బుమ్రా అందుబాటులో లేనప్పుడు బెంచ్ సామర్థ్యంతోనే అద్భుతాలు సృాఎష్టించాం. ఈ విజయాలన్నీ కపిల్ దేవ్కు అంకితం చేయాలి. అలాగే కపిల్ బర్త్డే అయిన జనవరి 6వ తేదీ రోజు భారత్ రెండో టెస్టులో విజయాన్ని సాధిస్తుందని భావిస్తున్నా" అని సునీల్ గవాస్కర్ అన్నాడు.

## టీవీ ఆన్ చేసే లోపే ఆలౌటా? ఇది నిజమేనా?



కేప్ టౌన్లో జరుగుతున్న భారత్-దక్షిణాఫ్రికా రెండో టెస్టు ఆసక్తికరంగా సాగుతుంది. ఒకే రోజు ఆటలో ఇరు జట్లు చెరోసారి ఆలౌట్ అయ్యాయి. అంతేగాక సౌతాఫ్రికా రెండో ఇన్నింగ్స్ ప్రారంభించి 62 పరుగులకు మూడు వికెట్లు కూడా కోల్పోయింది. తొలి రోజు ఆట ముగిసేసరికి భారత్ కంటే 36 పరుగుల వెనుకంజలో సౌతాఫ్రికా ఉంది.టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ ఎంచుకున్న దక్షిణాఫ్రికా తొలి ఇన్నింగ్స్లో 55 పరుగులకే కుప్పకూలింది. సిరాజ్ ధాటికి 23.2 ఓవర్లలోనే ఆలౌటైంది. సిరాజ్ ఆరు వికెట్లతో విజృంభించగా, బుమ్రా, ముకేశ్ కుమార్ చెరో రెండు వికెట్లు పడగొట్టారు. టాప్ స్కోరర్గా వెరీన్ (15) నిలిచాడు. అనంతరం బ్యాటింగ్కు వచ్చిన భారత్ మొదటి ఇన్నింగ్స్లో 153 పరుగులకు ఆలౌటైంది. 153/4తో మెరుగైన స్థితిలోనే ఉన్న టీమిండియా అనూహ్యంగా 153 పరుగులకే ఆలౌటైంది. టాప్ స్కోరర్గా విరాట్ కోహ్లి (46) నిలిచాడు.టెస్టులో తొలి రోజు 23 వికెట్లు పడటం 122 ఏళ్లలో ఇదే తొలిసారి. 1902లో ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్ మధ్య జరిగిన మ్యాచ్లో తొలి రోజు ఏకంగా 25 వికెట్లు పడ్డాయి. ఆ తర్వాత ఇదే అత్యుత్తమం. అయితే 153/4తో ఉన్న భారత్.. అదే స్కోరుకు ఆలౌటై చెత్త రికార్డు నమోదు చేసింది. టెస్టు స్కోరులో ఒక్క పరుగు కూడా జత చేయకుండా ఆరు వికెట్లు కోల్పోయిన తొలి జట్టుగా నిలిచింది.ఈ నేపథ్యంలో దిగ్గజ క్రికెటర్ సచిన్ టెండూల్కర్ భారత్-దక్షిణాఫ్రికా తొలి రోజు ఆట గురించి స్పందిచాడు. మొదటి రోజు 23 వికెట్లు పడటం తనని షాకింగ్కు గురిచేసిందని పేర్కొన్నాడు. "తొలి రోజు ఆటలో 23 వికెట్ల పడటంతో 2024 ఏడాది మొదలైంది. ఇది అవాస్తవం అనిపిస్తుంది. మొదటి ఇన్నింగ్స్లో దక్షిణాఫ్రికా ఆలౌట్ అయినప్పుడు విమానం ఎక్కాను. ఇంటికి వచ్చి టీవీ ఆన్ చేసేలోపు సౌతాఫ్రికా రెండో ఇన్నింగ్స్ ఆరంభించి మూడు వికెట్లు కూడా కోల్పోయింది. అసలు నేనేం మిస్ అయ్యాను?" అని సచిన్ ట్వీట్ చేశాడు.కాగా, ఆట ముగిసేసరికి 62/3తో ఉన్న సౌతాఫ్రికా ఇంకా 36 పరుగుల వెనుకంజలో ఉంది. క్రీజులో మార్క్రమ్ (36), బెడింగ్హమ్ (7) ఉన్నారు. ముకేశ్ కుమార్ రెండు వికెట్లు, బుమ్రా ఒక వికెట్ తీశారు.

# హను-మాన్ అత్యద్భుతంగా వుంటుంది



క్రియేటివ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్ నుంచి వస్తున్న ఫస్ట్ ఇండియన్ ఒరిజినల్ సూపర్ హీరో మూవీ 'హను-మాన్'. ప్రైమ్షో ఎంటర్టైన్మెంట్పై కె నిరంజన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా, శ్రీమతి చైతన్య సమర్పిస్తున్నారు. హను-మాన్ సంక్రాంతి కానుకగా జనవరి 12 ప్రపంచవ్యాప్తంగా చాలా గ్రాండ్ గా విడుదలౌతుంది. ఈ నేపథ్యంలో చిత్ర నిర్మాత కె నిరంజన్ రెడ్డి విలేకరుల సమావేశంలో హనుమాన్ విశేషాలని పంచుకున్నారు. నిర్మాతగా మొదటి సినిమా అయినా ఈ అనుభవం చాలా ఆనందంగా వుంది. తొలి సినిమానే ఇంత గ్రాండ్ స్కేల్ లో చేయడం, సంక్రాంతి రావడం సంతోషంగా వుంది. హను మాన్.. సోషియో ఫాంటసీ ఎలిమెంట్స్ తో కూడిన సూపర్ హీరో జానర్ మూవీ. ఆంజనేయ స్వామి చిరంజీవి. ఆయన ఇప్పటికీ హిమాలయాల్లో తపస్సు చేస్తూ వున్నారని మనం నమ్ముతాం. హనుమాన్ మన రియల్, యూనివర్సల్ సూపర్ హీరో. ఆంజనేయ స్వామిని ఎలా చూద్దామని అనుకుంటారో ఈ సినిమా చూసి బయటికి వచ్చినవుడు అది ఫుల్ ఫిల్ అవుతుంది. సినిమా చూసిన ప్రేక్షకులంతా చాలా ఆనందంగా ఫీలౌతారు. ముందు అనుకున్న బడ్జెట్ కంటే ఐదారు రెట్లు పెరిగింది. దర్శకుడు ప్రశాంత్ వర్మ విజన్. ఈ కథ చెప్పినప్పుడే గ్లోబల్ ఆడియన్స్ ని ఆకట్టుకునేలా వుంది. మార్వల్ డీసిలా మన ఇండియన్ సినిమాకి ఒక ఫ్రాంచైజ్ లేదు. అలా మనకీ ఒక ఫ్రాంచైజ్ వుండాలని హను మాన్ చేశాం. ఇంతింతై వటుడింతై అన్నట్టుగా ఇది పెద్దది అవుతుందనే నమ్మకంతో చేశాం. మా నమ్మకాన్ని నిజం చేస్తూ బిజినెస్ కూడా అద్భుతంగా జరిగింది. తెలుగు రాష్ట్రాలలో కేవలం థియేట్రికల్ గా 20కోట్లు జరిగింది. మాకున్న స్టార్ కాస్ట్ కి ఇది హ్యూజ్ నెంబర్. ఓవర్సీస్, కర్ణాటక, నార్త్ ఇండియాతో పాటు నాన్ థియేట్రికల్ లో చాలా మంచి బిజినెస్ జరిగింది. కంటెంట్ పై మాకు వున్న నమ్మకం నిజమైయింది. హను మాన్ ప్రాజెక్ట్ వరకూ విజయంపై మాకు పూర్తి నమ్మకం వుంది. ప్రతి సినిమాలా మొదటి రోజులు కోసం మేము చూడటం లేదు. చాలా లాంగ్ రన్ వుండే చిత్రమిది. కంటెంట్ బావుంటే లాంగ్ రన్ వుంటుంది. బేబీ, బలగం సినిమాలు దీనిని నిరూపించాయి. మా సినిమా కూడా అలా లాంగ్ రన్ వుండే చిత్రం.

# నా సామిరంగ మంగగా మిర్నా మీనన్



కింగ్ నాగార్జున అక్కినేని హోల్సమ్ ఎంటర్టైనర్ నా సామిరంగ. ప్రముఖ కొరియోగ్రాఫర్ విజయ్ బిన్ని దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం అందరినీ ఆకట్టుకునే ప్రమోషనల్ కంటెన్ తో ఆసక్తిని రేకెత్తిస్తోంది. పోస్టర్లు, ఫస్ట్ టీజర్, పాటలకు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. మేకర్స్ నా సామిరంగ నుంచి మంగ పాత్రలో మిర్నా మీనన్ ను పరిచయం చేశారు. ఫస్ట్ లుక్ పోస్టర్ లో మిర్నా మీనన్ సంప్రదాయం ఉట్టిపడే చీరకట్టులో చాలా అందంగా కనిపించారు. మంచి ప్రేమకథ, స్నేహం, భావోద్వేగాలు, మాస్, యాక్షన్ ఎలిమెంట్స్ కూడిన నా సామిరంగ సంక్రాంతికి పర్ఫెక్ట్ మూవీ. ప్రోమోస్ అన్నీ ప్రామిసింగ్ గా వున్నాయి. ఈ చిత్రంలో నాగార్జున సరసన ఆశికా రంగనాథ్ కథానాయికగా నటిస్తోంది. శ్రీనివాసా సిల్వర్ స్క్రీన్పై శ్రీనివాస చిట్టూరి హై బడ్జెట్తో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఆస్కార్ విజేత ఎంఎం కీరవాణి సంగీతం అందిస్తున్న ఈ ఈ చిత్రాన్ని పవన్ కుమార్ సమర్పిస్తున్నారు. శివేంద్ర దాశరథి సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. బ్లాక్ బస్టర్ రైటర్ ప్రసన్న కుమార్ బెజవాడ ఈ చిత్రానికి కథ, మాటలు అందించారు.

# సత్యభామ షెడ్యూల్ పూర్తి



స్టార్ హీరోయిన్ కాజల్ అగర్వాల్ లీడ్ రోల్లో నటిస్తున్న సినిమా సత్యభామ. ఈ చిత్రంలో కాజల్ పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్ క్యారెక్టర్ లో నటిస్తోంది. సత్యభామ చిత్రాన్ని అవురమ్ ఆర్ట్స్ పతాకంపై బాబీ తిక్క, శ్రీనివాసరావు తక్కలపల్లి నిర్మిస్తున్నారు. మేజర్ చిత్ర దర్శకుడు శశికిరణ్ తిక్క సమర్పకులుగా వ్యవహరిస్తూ స్క్రీన్ ప్లే అందించారు. సుమన్ చిక్కాల దర్శకత్వం వహిస్తున్నారు. గత నవంబర్, డిసెంబర్ లో శరవేగంగా షూటింగ్ జరుపుకుందీ సినిమా. సత్యభామ సినిమాకు సంబంధించిన భారీ షెడ్యూల్ ను కంప్లీట్ చేశారు. 35 రోజుల పాటు సాగిన ఈ షెడ్యూల్ తో సినిమా చిత్రీకరణ 90శాతం పూర్తయ్యింది. ఈ షెడ్యూల్లో హ్యూజ్ యాక్షన్ సీన్స్ చేసింది కాజల్ అగర్వాల్. ఫైట్ మాస్టర్ సుబ్బు ఆధ్వర్యంలో ఈ యాక్షన్ సీక్వెన్స్లను తెరకెక్కించారు. కాజల్ గతంలో ఎప్పుడూ కనిపించని యాక్షన్ మోడ్ లో సత్యభామలో కనిపించబోతోంది. కాజల్ ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా ఎంతో శ్రమించి ఈ యాక్షన్ సీక్వెన్సులు కంప్లీట్ చేసింది. సినిమాలో ఈ పోరాట ఘట్టాలు ప్రత్యేక ఆకర్షణ అవుతాయని టీమ్ నమ్ముతోంది. సత్యభామ బ్యాలెన్స్ షూటింగ్ కంప్లీట్ చేసి త్వరలోనే రిలీజ్ డేట్ ను అనౌన్స్ చేయబోతున్నారు.

# పింకీ చిత్రీకరణ పూర్తి



వి ఆర్ పి క్రియేషన్స్ పతాకంపై పి.పద్మావతి సమర్పణలో కిరణ్, మౌర్యాణి జంటగా సుమన్ , శుభలేఖ సుధాకర్, రవి అట్లూరి ప్రధాన పాత్రల్లో నటిస్తోన్న చిత్రం పింకీ. సీరవు రవి కుమార్ దర్శకత్వంలో పసువులేటి వెంకట రమణ నిర్మిస్తోన్న ఈ చిత్రం అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకుని ఫిబ్రవరి మొదటి వారంలో గ్రాండ్గా విడుదలకు సిద్ధమవుతోంది. ఈ సంద ర్భంగా ఫిలించాంబర్లో ప్రెస్ మీట్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రసన్న కుమార్, తుమ్మలపల్లి రామ సత్యనారాయణ, సాయి వెంకట్తో పాటు చిత్ర యూనిట్ పాల్గొన్నారు. నిర్మాత తుమ్మలపల్లి రామ సత్యనారాయణ మాట్లాడుతూ..'జనం, జరిగిన కథ చిత్రాలు చేసిన దర్శక నిర్మాత పసువులేటి వెంకట రమణ. ఆయన దర్శకుడు అయ్యుండి మరో దర్శకుడికి అవకాశం ఇవ్వడం గొప్ప విషయం. తన నిర్మాణంలో వస్తోన్న ఈ పింకీ చిత్రం ఘన విజయం సాధించాలని కోరుకుంటున్నా' అన్నారు. మరో అతిథి సాయి వెంకట్ మాట్లాడుతూ..'ఈ మధ్యే వెంకట రమణ జనం అనే సినిమాతో విజయం సాధించారు. ఆయన దర్శకుడు అయినా కూడా మరో దర్శకుణ్ని ఎంకరేజ్ చేస్తూ పింకీ సినిమా చేయడం అభినందించదగ్గ విషయం. సుమన్ గారు విభిన్నమైన పాత్రలో నటిస్తున్నట్లు పోస్టర్ చూస్తే తెలుస్తుంది.

# ప్రేమకథ ప్రీ రిలీజ్



కిషోర్ కేఎస్ డి, దియా సితెపల్లి హీరో హీరోయిన్లుగా నటించిన సినిమా ప్రేమకథ. ఈ చిత్రాన్ని టాంగా ప్రొడక్షన్స్ ఎల్ ఎల్ పీ, సినీ వ్యాలీ మూవీస్ సంయుక్తంగా నిర్మించాయి. విజయ్ మట్టపల్లి, సుశీల్ వాజపిల్లి, శింగనమల కల్యాణ్ నిర్మాతలు. ఉపేందర్ గౌడ్ ఎర్ర సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. శివశక్తి రెడ్ డీ దర్శకత్వం వహించారు. రేవు ప్రేమకథ సినిమా గ్రాండ్ గా థియేటర్స్ లో రిలీజ్ కు రెడీ అవుతోంది. ఇవాళ ప్రీ రిలీజ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నటుడు రాజ్ తిరందాసు మాట్లాడుతూ ప్రేమకథ సినిమాలో నేను శంకర్ అనే క్యారెక్టర్ లో నటించాను. హీరోకు ఫ్రెండ్ గా కనిపిస్తా. ప్రతి సందర్భంలో అతని వెంటే ఉంటాను. మంచి క్యారెక్టర్ ఇచ్చిన డైరెక్టర్ శివ గారికి థ్యాంక్స్. ప్రేమకథ థియేటర్స్ లో చూడండి. అన్నారు. దర్శకుడు శివశక్తి రెడ్ డీ మాట్లాడుతూ ప్రేమకథ రియాల్టీకి దగ్గరగా ఉండే సినిమా. మీరంతా ఈ కథకు కనెక్ట్ అవుతారని ఆశిస్తున్నా. టీమ్ సపోర్ట్తో మంచి సినిమా చేయగలిగాను. రేపు థియేటర్స్ లోకి వస్తోంది. మీరంతా ఆదరిస్తారని కోరుకుంటున్నా అన్నారు. నిర్మాత విజయ్ మాట్లాడుతూ - సినిమా తీయడం కన్నా దాన్ని కరెక్ట్గా రిలీజ్ చేయడం పెద్ద టాస్క్గా మారింది. ప్రేమకథ రిలీజ్లో మధుర శ్రీధర్ గారు, బేబి ప్రొడ్యూసర్ ధీరజ్ గారు, శింగనమల కల్యాణ్ గారు వీళ్లంతా హెల్ప్ చేశారు. వీళ్ల హెల్ప్ లేకుంటే సినిమా రిలీజ్ అయ్యేది కాదు. ఆర్టిస్టులు, టెక్నీషియన్స్ అంతా కష్టపడి మంచి సినిమా చేశారు. ప్రేమ కథకు సక్సెస్ అందిస్తారని కోరుకుంటున్నా అన్నారు. నిర్మాత సుశీల్ మాట్లాడుతూ - నాకు తెలుగు చిత్ర పరిశ్రమ కొత్త. మలయాళంలో మూవీస్ చేశాను. ప్రేమకథ ఒక మంచి కాన్సెప్ట్ ఓరియెంటెడ్ మూవీ. ఒక కొత్త లవ్ స్టోరీని ఈ సినిమాలో చూపిస్తున్నాం. మీ అందరికీ నచ్చుతుందని నమ్ముతున్నాం అన్నారు.


# మురళీమోహన్ చేతుల మీదుగా రేవు టీజర్



ఆధిపత్యం కోసం ఆశ వుట్టిన ప్రతిచోటా చిన్నదో పెద్దదో ఒక యుద్ధమైతే జరగాల్సిందే ... అలాంటి యుద్ధాలు నిత్య కృత్యంగా జరిగే జాలర్ల జీవిత నేపథ్యంలో రూపొందిన యాక్షన్ కల్ట్ ఫిలిం రేవు. సముద్రంలోని మత్స్య సంపద మీద ఆధిపత్యం కోసం జరిగే పోరాటాన్ని చాలా వాస్తవికంగా తెరకెక్కించిన యువ దర్శకుడు హరినాథ్ పులిచర్లను మనస్ఫూర్తిగా అభినందించారు ప్రముఖ నటులు, నిర్మాత మురళీమోహన్. ఏ. ఆర్. ఫిలిం టీమ్ మరియు విజయ టాకీస్ సంయుక్త నిర్మాణంలో రూపొందిన 'రేవు' చిత్రం పోస్టర్ అండ్ టీజర్లను ఆవిష్కరించారు మురళీమోహన్. ఈ సందర్భంగా రేవు యూనిట్ను అభినందిస్తూ.. 'చేపల వేటయే జీవనోపాధి అయిన జాలర్ల జీవిత నేపథ్యంలో రూపొందిన చిత్రం రేవు. ఈ చిత్రాన్ని చాలా రియలిస్టిక్ అప్రోచ్ తో తీశాడు యువ దర్శకుడు హరినాథ్. ఇందులో యాక్షన్, సెంటిమెంట్, మేకింగ్ స్టైల్, లొకేషన్స్ వంటి అన్ని అంశాలు చాలా బాగున్నాయి. కొత్త వాళ్ళందరూ కలిసి ఎంతో తపనతో తీసిన చిత్రమిది. ఇలాంటి చిన్న సినిమాలను ప్రోత్సహించవలసిన అవసరం ఎంతైనా ఉంది. అందుకే వీళ్లకు అండదండగా నిలిచిన సీనియర్ జర్నలిస్టు ప్రభు అడిగిన వెంటనే రేవు పోస్టర్ అండ్ టీజర్ రిలీజ్ చేయడానికి నేను అంగీకరించాను. చిత్ర దర్శకుడు హరినాథ్ వులి మాట్లాడుతూ.. 'మత్స్యకారుల జీవితంలోని ఆటుపోట్లను కథాంశంగా తీసుకుని చేసిన కల్ట్ ఫిలిం రేవు. ఎంతో కష్టపడి తీసిన మా చిత్రంలోని కంటెంట్ వెయిట్ను గమనించి మా ప్రయత్నాన్ని అభినందించి, ఆశీర్వదించి పోస్టర్, టీజర్లను రిలీజ్ చేసిన పెద్దలు మురళీమోహన్ కి, మాకు అన్ని విధాల సపోర్ట్ గా నిలిచిన సీనియర్ జర్నలిస్ట్ ప్రభు గారికి కృాఎతజ్ఞతలు అన్నారు.

# 2023 2 ఫ్లాప్లు చూసిన హీరోలు

సాధారణంగా ఒక హీరో సినిమా చేయడానికి తక్కువలో తక్కువగా ఆరేడు నెలలు సమయం అయినా తీసుకుంటాడు. అదే స్టార్ హీరోలు అయితే కనీసం ఏడాది టైం పడుతుంది. అంత కష్టపడినా ఫలితాలు ప్రతిసారీ మంచిగానే వస్తాయని చెప్పలేం. అలా 2023వ సంవత్సరంలో స్టార్, యంగ్ హీరోలు ఎన్నో చిత్రాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చారు. కొందరైతే రెండు అంతకంటే ఎక్కువ సినిమాలు కూడా చేశారు. అలాంటి వారిలో ఈ సంవత్సరంలో రెండు కంటే ఎక్కువ ఫ్లావులు చవి చూసిన హీరోల గురించి ఈ స్టోరీలో చూద్దాం పదండి!



ఫలితాలతో ఏమాత్రం సంబంధం లేకుండా సినిమాలు చేసుకుంటూ వెళ్లే హీరోలు టాలీవుడ్లో చాలా మందే ఉన్నారు. అందులో సూపర్ స్టార్ కృష్ణ అల్లుడు, టాలెంటెడ్ హీరో సుధీర్ బాబు ఒకరు. ఈ ఏడాది అతడు 'హంట్', 'మామా మశ్చీంద్రా' అనే రెండు సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. కానీ, ఈ రెండు చిత్రాలూ జీరో షేర్తో బిగ్గెస్ట్ డిజాస్టర్లుగా మిగిలిపోయాయి.

2023లో రెండు సినిమాలతో వచ్చిన మరో హీరో నాగశౌర్య. ఈ ఏడాది ఆరంభంలో ఈ హ్యాండ్సమ్ హీరో 'ఫలానా అబ్బాయి.. ఫలానా అమ్మాయి' అనే చిత్రంతో వచ్చాడు. కానీ, ఇది ప్రేక్ష´కుల మెప్పును పొందలేకపోయింది. ఆ తర్వాత నాగశౌర్య 'రంగబలి' అనే కామెడీ







ఎంటర్టైనర్ చేశాడు. దీనికి మంచి టాక్ వచ్చినా బాక్సాఫీస్ ముందు మంచి ప్రదర్శన చేయలేక ఫ్లాప్ అయింది.

ఈ సంవత్సరంలో కిరణ్ అబ్బవరం ఏకంగా మూడు సినిమాలు చేశాడు. అందులో ముందుగా 'వినరో భాగ్యము విష్ణు కథ' అనే చిత్రంతో వచ్చాడు. ఇది డీసెంట్ టాక్తో హిట్ స్టేటస్ను సొంతం చేసుకుంది. కానీ, ఆ తర్వాత వచ్చిన 'మీటర్' మాత్రం జీరో షేర్ మూవీగా మిగిలింది. అనంతరం చేసిన 'రూల్స్ రంజన్' చిత్రం కూడా డిజాస్టర్గా మిగిలి కిరణ్కు షాక్ ఇచ్చింది.

2023వ సంవత్సరంలో ఎక్కువ సినిమాలు చేసిన హీరో సంతోష్ శోభన్. ఇతగాడు ఈ ఏడాదిలో ముందుగా 'కల్యాణం కమనీయం' అనే సినిమాతో వచ్చాడు. ఆ తర్వాత 'శ్రీదేవి శోభన్ బాబు', 'అన్నీ మంచి శకునములే', 'ప్రేమ్ కుమార్' వంటి చిత్రాలు చేశాడు. కానీ, ఇవి కూడా డిజాస్టర్లు అయ్యాయి. ఫలితంగా ఈ ఏడాది ఏకంగా నాలుగు ఫ్లావులతో చెత్త రికార్డు సాధించాడు.

ఈ ఏడాదిలో ఎక్కువ హీరోలతో వచ్చిన స్టార్ హీరోల్లో మాస్ మహారాజా రవితేజ ఒకడు. చిరంజీవితో కలిసి 'వాల్తేరు వీరయ్య'ను చేసిన అతడు విజయాన్ని సొంతం చేసుకున్నాడు. కానీ, ఆ తర్వాత 'రావణాసుర' అంటూ వచ్చాడు. ఇది మాత్రం పరాజయం పాలైంది. ఆ తర్వాత 'టైగర్ నాగేశ్వరరావు' మూవీని కూడా చేశాడు. ఇది కూడా హిట్ స్టేటస్ను చేరుకోలేకపోయింది.




వీళ్లు మాత్రమే కాదు.. 2023లో ఇంకా చాలా మంది హీరోలు కూడా రెండు లేదా అంతకంటే ఎక్కువ చిత్రాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చారు. అందులో నందమూరి బాలకృష్ణ రెండు విజయాలను అందుకున్నారు. మిగిలిన హీరోల్లో ఒక హిట్, ఒక ఫ్లాప్ అలా చూశారు. మొత్తానికి పైన చెప్పుకున్న హీరోలకు మాత్రం 2023 చేదు అనుభవాన్నే మిగిల్చిందని చెప్పుకోవాలి.

## ప్రభుత్వ జూనియర్ కళాశాల వీడియో సాంగ్


ప్రణవ్, షజ్ఞ శ్రీ హీరో హీరోయిన్లుగా శ్రీనాథ్ వులకురం దర్శకత్వంలో కొవ్వూరి అరుణ గారి సమర్పణ లో భువన్ రెడ్డి కొవ్వూరి నిర్మాతగా వస్తున్న సినిమా ప్రభుత్వ జూనియర్ కళాశాల. గతంలో ఈ సినిమా నుంచి ఫస్ట్ గ్లింప్స్, టీజర్ అండ్ సాంగ్ విడుదలై మంచి సక్సెస్ అందుకున్నాం. ఇప్పుడు ఈ సినిమాకి సంబంధించిన రెండో సాంగ్ చల్ల గాలి అంటూ సాగే



రొమాంటిక్ పాటని వీడియో సాంగ్ రిలీజ్ చేశారు. ఇప్పటివరకు లిరికల్ సాంగ్స్ రిలీజ్ అవ్వడమే కానీ ఫస్ట్ టైం మూవీకి సంబంధించిన వీడియో సాంగ్ మూవీ రిలీజ్ కి ముందే రిలీజ్ చేయడం చాలా కొత్తగా ప్లాన్ చేశారు టీం. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీనియర్ జర్నలిస్ట్ ప్రభు గారు విచ్చేశారు.

సీనియర్ జర్నలిస్ట్ ప్రభు గారు మాట్లాడుతూ : 2000' బ్యాక్ డ్రాప్ నేటివిటికి తగినట్టుగా సినిమాను తీసుకొచ్చారు. విజువల్స్ చాలా బాగున్నాయి. మంచి సినిమా, మంచి కంటెంట్ కి మీడియా సపోర్ట్ మా సపోర్ట్ ఎప్పుడూ ఉంటుంది అన్నారు.

# ఫిబ్రవరి 2న గేమ్ ఆన్



గీతానంద్, నేహా సోలంకి జంటగా నటించిన చిత్రం గేమ్ ఆన్. కస్తూరి క్రియేషన్స్ అండ్ గోల్డెన్ వింగ్ ప్రొడక్షన్స్ బ్యానర్పై దయానంద్ దర్శకత్వంలో రవి కస్తూరి ఈ సినిమాను నిర్మించారు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్రం ఫిబ్రవరి 2న గ్రాండ్గా విడుదలకు సిద్ధమవుతోంది. ఈ సందర్భంగా నిర్మాత రవి కస్తూరి మాట్లాడుతూ... 'గేమ్ ఆన్ చిత్రం ఇటీవలే సెన్సార్ కార్యక్రమాలు పూర్తయ్యాయి. ఇప్పటికే విడుదల చేసిన రెండు పాటలకు, టీజర్ కు మంచి రెస్పాన్స్ వచ్చింది. త్వరలో మిగతా పాటలు, ట్రైలర్ రిలీజ్ చేసి సినిమాను ఫిబ్రవరి 2న గ్రాండ్ గా విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నాం. రథం చిత్రంతో హీరోగా మంచి పేరు తెచ్చుకున్న గీతానంద్ ఈ చిత్రంతో హీరోగా నెక్స్ట లెవల్కు వెళ్తాడన్న నమ్మకం ఉంది. అలాగే నేహా సోలంకి తన అందంతో పాటు అభినయంతో ఆకట్టు కుంటుంది. దర్శకుడు దయానంద్ కథ చెప్పిన దానికన్నా కూడా చిత్రాన్ని అద్భుతంగా తెరకెక్కిం చాడు. సినిమా అవుట్పుట్ బాగా వచ్చింది. ఈ చిత్రం కోసంమంచి స్టార్కాస్ట్ తీసుకున్నాం. కీలక పాత్ర పోషించిన మధుబాల గతంలో ఉన్నడూ చేయని పాత్ర ఇందులో చేశారు. న్యూఏజ్ కథతో రూపొందిన ఈ చిత్రం అం దరికీ కనెక్ట్ అవుతుంది. కార్తికేయ 2తో ప్రత్యేక గుర్తింవు తెచ్చుకున్న ఆదిత్య మీనన్ ఈ సినిమాలో కూడా ఓ ఇంటెన్స్ క్యారెక్టర్లో నటించాడు. ప్రజంట్ విభిన్నమైన కథలతో వచ్చే చిత్రాలను ప్రేక్షకులు ఆదరిస్తున్నారు. ఆ కోవలో వస్తోన్న మా చిత్రాన్ని కూడా ఆదరిస్తారన్న నమ్మకంతో ఉన్నాం" అన్నారు. దర్శకుడు దయానంద్ మాట్లాడుతూ ఈ చిత్రంలో పాత్రలన్నీ గ్రే షేడ్లో ఉంటాయి. ప్రతి పాత్రకు ప్రాధాన్యం ఉంటుంది. తన జీవితాన్ని చాలించాలనుకునే ఓ వ్యక్తి ,రియల్ టైమ్ సైకలాజికల్ గేమ్లోకి ఎలా ప్రవేశించాడు? గేమ్లోని టాస్క్లు ఎలా స్వీకరించాడు? అసలు ఆ గేమ్ ఎంచుకోబడడానికి కారణం ఏమిటి? ఈ గేమ్ ఎవరు ఆడిస్తున్నారు? అనే అంశాలతో గేమ్ ఆన్ సినిమా తెరకెక్కింది.


PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044